RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :218 శనివారం , నవంబర్ 29, 2025, పేజీలు -20 వెల :5/-

## కెసిఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

•ఉనికి కోసం దీక్షాదివస్ పేరుతో డ్రామాలు

•సోనియా దయవల్లనే తెలంగాణ సాకారం

•ఎస్సీ,ఎస్టీ, బిసి విద్యార్థుల త్యాగాలు మరువలేనివి

•బిసి రిజర్వేషన్ల అంశం ముగియలేదు

•మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన దీక్ష కారణంగానే తెలంగాణ రాలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా తీసుకున్న నిర్ణయం వల్లనే తెలంగాణ సాకారమయ్యిందన్నారు. అంతేగానీ కెసిఆర్ దొంగ దీక్షలతో కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదన్నారు. దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది రోజులు ఫ్లూయిడ్స్ తీసుకున్నారని.. దీక్ష పేరుతో కేసీఆర్ నాటకం చేశారని ఆరోపించారు. కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో డాక్టర్స్ ఇచ్చిన రిపోర్టులను కేటీఆర్‌కు పంపుతామని పీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణకు వచ్చింది ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలని తెలిపారు.కేసీఆర్ దీక్ష విరమిస్తే విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారని అప్పటి సంగతులను గుర్తుచేశారు. విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు.కిరోసిన్ పోసుకున్న -మిగతా2లో

## కేసీఆర్ దీక్షపై సోయి లేకుండా మాట్లాడుతున్నారు

ప్రత్యేక రాష్ట్రం రాకుంటే.. కాంగ్రెస్ పార్టీ ఎక్కడిది?..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మీద అవాకులు చవాకులు పేలినంత మాత్రాన ఆయన చరిత్ర మారదని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ స్పష్టం చేశారు. 2009 నవంబర్ 29వ తేదీన నాటి టీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేపట్టిన దీక్ష ఒక చరిత్ర అని ఆయన అభివర్ణించారు.ఈ దీక్షపై పలువురు సోయి లేకుండా మాట్లాడుతున్నారని -మిగతా2లో





## జిల్లాల పర్యటనకు సిద్ధమైన సీఎం రేవంత్..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జిల్లాల పర్యటనకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసింది. మొత్తం ఆరు రోజుల పాటు సీఎం జిల్లాల టూర్ కొనసాగనుంది. ఆరు రోజులు ఆరు జిల్లాల్లో సీఎం రేవంత్ పర్యటించనున్నారు. వచ్చే నెల డిసెంబర్ 9తో కాంగ్రెస్ అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తి అవుతుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన హామీలు, -2లో



## బలపడుతున్న 'దిత్వా తుఫాను'

వేగంగా కదులుతున్న దిత్వా తుఫాన్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రస్తుతం శ్రీలంక తీరప్రాంతం, దాన్ని ఆనుకని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన 'దిత్వా తుఫాను' వేగంగా కదులుతోంది. ఈ వారాంతంలో ఉత్తర తమిళనాడువైపుకి కదులుతోందని, దీంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం (ఆర్ఎంసి) అంచనా వేసింది. రామనాథపురం, తంజావూరు సహా ఐదు దక్షిణ తీరప్రాంత, డెల్టా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ -2లో

## ఆర్థిక సమస్యలతో మనస్పర్థలు

భార్య బలవన్మరణంతో ఒంటరైన చిన్నారి

**తెలంగాణపత్రికప్రతినిధి:** ఆర్థిక ఇబ్బందులు దంపతుల మధ్య మనస్పర్థలకు దారితీయడంతో మాటామాటా పెరగడంతో క్షణికావేశానికి లోనైన భార్య ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది .దీంతో వీరిద్దరి మూడున్నరేళ్ల బిడ్డ తల్లిలేని వాడయ్యాడు గొలుగొండ మండలం కొంగశింగికి చెందిన విశ్రాంత నేవీ ఉద్యోగి అరిట ప్రసాద్ (36) పదవీ విరమణ తరవాత వచ్చిన డబ్బు దాదాపు రూ. 20 లక్షలతో షేర్లు కొనుగోలు చేసి పూర్తిగా -మిగతా2లో

## పంచాయితీ ఎన్నికలకు లైన్ క్లియర్




-ఈ దశలో స్టే విధించలేమని స్పష్టీకరణ

-తామే ఎన్నికలు నిర్వహించాలని..

స్టే ఎలా విదిస్తాం

-పిటిషనర్‌ను ప్రశ్నించిన ధర్మాసనం

**తెలంగాణపత్రికప్రతినిధి:** పంచాయతీ ఎన్నికల నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ దశలో ఎన్నికలపై స్టే విధించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. సబ్ క్యాటగిరీ రిజర్వేషన్ లేనందుకు మీరు ఎన్నికలు రద్దు చేయాలని-2లో

## సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం

జనవరి 1న ఆయుధాలు వదిలి వస్తాం

ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర- మధ్యప్రదేశ్-ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖను విడుదల చేశారు. జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనమైందని పేర్కొన్నారు. 2లో

## కామారెడ్డిలో కవిత రైల్వే రోకో

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు డిమాండ్

అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించిన పోలీసులు

కాళేశ్వరంతోనిజామాబాద్‌కు ఒరిగిందేమీ లేదని వ్యాఖ్య

నిజాం సాగర్ పూడికతీత పనులు వెంటనే చేపట్టాలి

జుక్కల్ ప్రాంతంలో జిన్నింగ్ మిల్ ఏర్పాటు చేయాలి

కామారెడ్డి పర్యటనలో జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కామారెడ్డిలో తెలంగాణ జాగృతి కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈక్రమంలో నిరసన చేస్తున్న జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అడ్డుకున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం రైల్‌రోకో నిర్వహించారు. కవిత పట్టాలపై బైఠాయించి ఆందోళన చేశారు.కార్యకర్తలను పోలీసులు అడ్డుకునే క్రమంలో తోపులాట జరిగి ఆమె -మిగతా2లో

## అధికారాలను హరించేదిగా కేంద్ర విత్తన బిల్లు



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను హరించే విధంగా కేంద్ర విత్తన బిల్లు ఉందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. కేందప్రభుత్వం తీసుకువచ్చిన విత్తన ముసాయిదా బిల్లుపై మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు.. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీలో సెంట్రల్ డ్రాఫ్ట్ సీడ్స్ -2లో

## ఉడుపితో అనుబంధం విడదీయరానిది

లక్ష కంఠ భగవద్గీత పఠనంలో మోడీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఉడుపి రావడం తనకు చాలా ప్రత్యేకమైంది అని ప్రధాని మోడీ అన్నారు. కర్ణాటకలోని ఉడుపిలో మోడీ పర్యటించారు. అంతకముందు భారీ ర్యాలీ నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపుల నుంచి ప్రజలు పూల వర్షం కురిపించారు. అనంతరం ఉడుపిలోని ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠానికి వచ్చారు. ఈ సందర్భంగా లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొన్నారు. జగద్గురు శ్రీ శ్రీ సుగుణెళింద్ర తీర్థ స్వామీజీ విశ్వగీత పర్యాయ.. ప్రధాని మోడీని సత్కరించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఉడుపి జనసంఘ్, భారతీయ జనతా పార్టీకి సుపరిపాలన నమూనాకు కర్మభూమిగా పేర్కొన్నారు. -మిగతా2లో






## థాయిలాండ్‌లో వరదలు..

145 మంది మృతి

**తెలంగాణపత్రికప్రతినిధి:** భారీ వర్షాలకు థాయిలాండ్‌లో వరదలు పోటెత్తాయి. వరదాల ధాటికి 145 మంది ప్రాణాలు కోల్పోయారు. వేల మంది నిరాశ్రయులయ్యారు. దీంతో విపత్తు నిర్వహణ బృందాలు సహాయక చర్యలు ప్రారంభించాయి.-2లో



## దుబాయ్ తేజస్ ఘటన దురదృష్టకరం

యధావిధిగా భవిష్యత్ ప్రణాళికలు

హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఛైర్మన్ వెల్లడి





**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దుబాయ్ ఎయిర్ షో చివరి రోజున భారత యుద్ధ విమానం తేజస్ కూలిపోవడాన్ని దురదృష్టకర సంఘటనగా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డీకే సునీల్ అభివర్ణించారు. ఈ సంఘటన తేజస్ కార్యక్రమం భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపదని ఆయన స్పష్టం చేశారు. -2లో

## బలపడుతున్న 'దిత్వా తుఫాను'

-మొదటిపేజీ **తరువాయి:** తుఫాను మరింత తీవ్రమయ్యే అవకాశం ఉన్నందున ఆర్ఎంసి శుక్రవారం డెల్టా, దాని పరిసర జిల్లాలైన అరియలూర్, కడలూర్‌లకు ఆరెంజ్ అలర్ట్, ఎల్లో అలర్ట్ హెచ్చరికలను జారీ చేసింది. దిత్వా తుఫాను తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్‌కు దగ్గరగా కదులుతుందని , నవంబర్ 29,30 మరియు డిసెంబర్ 1 తేదీల్లో రాయలసీమ, దక్షిణ కోస్తాంధ్రప్రదేశ్‌లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) అంచనా వేసింది.తమిళనాడు విపత్తు ప్రతిస్పందన దళం (టిడిఆర్ఎఫ్) చెందిన 30మంది సిబ్బంది శుక్రవారం తంజావూరుకు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. మరో 30మంది టిఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది తిరువారూర్ చేరుకున్నారని అన్నారు. మత్స్యకారులను వేటకు వెళ్లవద్దని తంజావూరు కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు కూడా ఒడ్డుకు తిరిగి వచ్చారని తెలిపారు.

## జిల్లాల పర్యటనకు సిద్ధమైన సీఎం రేవంత్..షెడ్యూల్ ఇదే..

-మొదటిపేజీ **తరువాయి:** రాష్ట్ర అభివృద్ధి గురించి ప్రజలకు వివరించనున్నారు.

సీఎం రేవంత్ పర్యటన షెడ్యూల్ ఇదే..

డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ డిసెంబర్ 2న ఖమ్మం జిల్లా కొత్తగూడెం డిసెంబర్ 3న కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ డిసెంబర్ 4న ఆదిలాబాద్ డిసెంబర్ 5న నర్సంపేట డిసెంబర్ 6న నల్గొండ జిల్లా దేవరకొండ

## ఆర్థిక సమస్యలతో మనస్పర్థలు

-మొదటిపేజీ **తరువాయి:** పదిహేనేళ్లకు పైగా నేవీలో ఉద్యోగం చేసిన దాచుకున్న డబ్బు షేర్లలో కోల్పోవడంతోపాటు చేసిన అప్పులు తీర్చలేక ఊళ్లో అల్లరిపాలయ్యాడు. పదవీ విరమణ తరవాత అందిన సొమ్ముతో ఆనందంగా జీవిద్దామన్న తన మాట భర్త పెడచెవిన పెట్టడంతో భార్య భర్తని నిలదీసింది. ఇప్పటికే ఇల్లు గుల్లయిందని, భవిష్యత్తు అగమ్యగోచరమైందని.. ఎంత చెప్పినా మారేలా లేదని మనస్తాపానికి గురై భార్య లక్ష్మీపార్వతి (26) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో కుటుంబంలో విషాదం అలముకుంది. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం

-మొదటిపేజీ **తరువాయి:** మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. 2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామన్నారు. ఆయుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు. తమకు సహకరించే రాష్ట్రంలో లొంగిపోవడానికి సిద్ధమని పేర్కొన్నారు. అందరూ లొంగిపోయే వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలని కోరారు. జనజీవన స్రవంతిలో కలిసేందుకు తమకు కొంత సమయం కావాలని గతవారం మావోయిస్టులు లేఖ రాసిన సంగతి తెలిసిందే.

## అధికారాలను హరించేదిగా కేంద్ర విత్తన బిల్లు

-మొదటిపేజీ **తరువాయి:** శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీలో సెంట్రల్ డ్రాఫ్ట్ సీడ్స్ బిల్లు-2025 రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. విత్తన ముసాయిదా బిల్లుపై సర్టిఫికేషన్ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలను నియంత్రించాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేకపోతే ఎలా సాధ్యమని ప్రశ్నించారు. విత్తన ముసాయిదా బిల్లుపై అభ్యంతరాలు, సవరణలు రాష్ట్ర ప్రభుత్వం తరపున పంపాలని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. జిల్లాల వారీగా రైతు సమావేశాలు నిర్వహించి సంబంధిత అధికారులు అభిప్రాయ సేకరణ చేయాలని ఆదేశించారు. పంట నష్ట పరిహారం విషయంలో విత్తన ముసాయిదా బిల్లులో స్పష్టత లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన కేంద్ర ముసాయిదా విత్తన బిల్లుపై అభ్యంతరాలు, సవరణలు గట్టిగానే తెలుపుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు.

## ఉడుపితో అనుబంధం విడదీయరానిది

-మొదటిపేజీ **తరువాయి:** 1968లో ఉడుపి ప్రజలు జనసంఘ్ నుంచి వీఎస్.ఆచార్యను మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నుకున్నారని గుర్తుచేశారు. ఉడుపిలో కొత్త పాలనకు ప్రజలు పునాది వేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, సన్యాసులు, పండితులు, వివిధ రంగాలకు చెందిన పౌరులతో భగవత్ గీతను ఏకగ్రీవంగా పారాయణం చేయించారు. ఇక ఈ కార్యక్రమానికి హాజరైన పిల్లలు దగ్గర నుంచి చిత్రాలను సేకరించాలని భద్రతా సిబ్బందిని, పోలీసు సిబ్బందిని మోడీ కోరారు.

## థాయిలాండ్‌లో వరదలు..

-మొదటిపేజీ **తరువాయి:** భారీ వర్షాలకు థాయిలాండ్‌లో వరదలు పోటెత్తాయి. వరదాల ధాటికి 145 మంది ప్రాణాలు కోల్పోయారు. వేల మంది నిరాశ్రయులయ్యారు. దీంతో విపత్తు నిర్వహణ బృందాలు సహాయక చర్యలు ప్రారంభించాయి. కేవలం సాంగ్లా ప్రావిన్సులోనే 110 మరణించారని అక్కడి అధికారులు తెలిపారు. అధిక సంఖ్యలో భవనాలు నీటమునిగాయని.. వరదల దాటికి రోడ్లు కొట్టకుపోయాయని, తీవ్ర స్థాయిలో ఆస్తి నష్టం సంభవించిందని తెలుస్తోంది. వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ ఇప్పటికీ చాలా ప్రాంతాలు జలమయంలోనే ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. భారీ స్థాయిలో కురిసిన వర్షాలకు ప్రజల దైనందిన జీవితం దెబ్బతింది. ప్రస్తుతం నీటిమట్టం తగ్గడంతో విపత్తు నిర్వహణ బృందాలు సహాయక చర్యలను కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు.

# కెసిఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

-మొదటిపేజీ **తరువాయి:** కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. ఫ్లూయిడ్స్ తీసుకుని ఐరోమ్ షర్మిల 16 ఏండ్లు దీక్ష చేశారన్నారు. ఉనికి కోల్పోయిన బీఆర్ఎస్ కోట్లాది రూపాయలతో దీక్షా దివాస్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణ కోసం దీక్ష చేసినట్లు కేసీఆర్ నాటకం ఆడారని.. ఇప్పుడు దీక్షా దివాస్ పేరుతో మళ్ళీ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీక్షా దివాస్‌ను పక్కన పెట్టి సోనియా గాంధీకి పాలాభిషేకాలు చేయాలని హితవుపలికారు. తెలంగాణలో కేసీఆర్, ఆయన పార్టీకి నూకలు చెల్లిపోయాయని భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమని కేసీఆర్‌కు అర్థమైందని.. అందుకే ఆయన బయటకు రావడం లేదంటూ కామెంట్స్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కోర్టుకు వెళ్తామన్నారు. ఇంద్రా సహానీ, కృష్ణమూర్తి కేసులను ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశం ముగిసిపోలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపు కోసం బీజేపీ అడ్డు పడుతోందని ఆరోపించారు. ఈ విషయంపై బీసీ నాయకులు.. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఇండ్లకు వెళ్ళి ప్రశ్నించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడాలని ఎంపీలకు విన్నవించినట్లు తెలిపారు. హిడ్మా, గణపతి ప్రజాసేవ కోసం త్యాగం చేశాని పీసీసీ చీఫ్ అన్నారు. లొంగిపోదామని వచ్చే మావోయిస్టులకు అవకాశం ఇవ్వాలన్నారు. లొంగిపోదాం అనుకునే మావోయిస్టులు తెలంగాణకు రావచ్చని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు మతం పేరుతో విషం నింపుతున్నారని మండిపడ్డారు. మతాల పేరుతో చిచ్చు పెట్టినన్ని రోజులు ఇండియా ముందుకు పోదని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.

## కేసీఆర్ దీక్షపై సోయి లేకుండా మాట్లాడుతున్నారు

-మొదటిపేజీ **తరువాయి:** కొత్త బిచ్చగాళ్లు పొద్దు ఎరగరు అన్నట్లుగా కొంత మంది వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ప్రత్యేక రాష్ట్రం రాకుంటే.. కాంగ్రెస్ పార్టీ ఎక్కడిది?.. తెలంగాణ ప్రభుత్వం ఎక్కడి దంటూ ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలను తలసాని శ్రీనివాసయాదవ్ సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బతుకమ్మ పేరుతో ఆనాడు తమ ప్రభుత్వం చీరలు పంచితే.. ప్రస్తుతం ఇందిరమ్మ చీరలంటూ పేరు మార్చారని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. ఈ చీరలు పంపిణీకి కేసీఆర్ తన పేరు పెట్టుకోలేదని గుర్తు చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ దీక్షా దివాస్‌ను ఘనంగా నిర్వహిస్తామని మాజీ మంత్రి తలసారి స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్ర తెలియని వాళ్ళు మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు మాట్లాడుతున్న వాళ్ళు.. తెలంగాణ ఏర్పాటు చేసే సమయంలో ఎక్కడున్నారంటూ? ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించకుంటే.. ఇప్పుడు మాట్లాడుతున్న వాళ్ళకి పదవి ఎక్కడిదని కాంగ్రెస్ పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన బల్ల గుద్ది ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చారని నిండు అసెంబ్లీలోనే కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ వాళ్ళ లాగా మూరు?ల్లా తాము మాట్లాడమని తలసాని శ్రీనివాసయాదవ్ స్పష్టం చేశారు.

# పంచాయితీ ఎన్నికలకు లైన్ క్లీయర్

-మొదటిపేజీ **తరువాయి:** పంచాయతీ ఎన్నికల నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ దశలో ఎన్నికలపై స్టే విధించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. సబ్ క్యాటగిరీ రిజర్వేషన్ లేనందుకు మీరు ఎన్నికలు రద్దు చేయాలని కోరుకుంటున్నారా..? అని పిటీషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ జీవో- 46పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. 42 శాతం రిజర్వేషన్ జీవో విచారణ సమయంలో పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని తామే చెప్పినట్లు హైకోర్టు గుర్తు చేసింది. గతంలో 2009లో ఇదే తరహా పరిస్థితి వచ్చినప్పుడు జీహెచ్ఎంసీ ఎలక్షన్‌ను రద్దు చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలపగా.. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చాక కోర్టుల జోక్యం ఉండకూడదని ఈసీ అడ్వొకేట్ చెప్పుకొచ్చారు. అయితే, ఈ దశలో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని మరోసారి స్పష్టం చేసింది. తామే ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించి, తామే స్టే ఎలా ఇస్తాం. అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో డెడికేటెడ్ కమిషన్ రిపోర్టును బహిర్గతం చేసి కాపీ ఇవ్వాలని పిటిషనర్ న్యాయవాది కోరారు. అందుకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. సబ్ కేటగిరి రిజర్వేషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆరు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం హుకుం జారీ చేసింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరంపై వ్యక్తం చేస్తూ గురువారం వెనుకబడిన కులసంఘాలు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాయి. అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని పిటిషనర్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఈక్రమంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎన్నికల ప్రక్రియ మొదలైనందున ఈ దశలో స్టే విధించలేమని తేల్చి చెప్పింది. నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాల్ చేస్తున్నారని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది.

# కామారెడ్డిలో కవిత రైల్వే రోకో

-మొదటిపేజీ **తరువాయి:** కామారెడ్డిలో తెలంగాణ జాగృతి కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈక్రమంలో నిరసన చేస్తున్న జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అడ్డుకున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం రైల్‌రోకో నిర్వహించారు. కవిత పట్టాలపై బైఠాయించి ఆందోళన చేశారు. కార్యకర్తలను పోలీసులు అడ్డుకునే క్రమంలో తోపులాట జరిగి ఆమె చేతికి స్వల్ప గాయమైంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత శు క్రవారంకామారెడ్డిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డిలో కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రైలు రోకో నిర్వహించారు. ఆమెతో పాటు తెలంగాణ జాగృతి నాయకులు రైలు పట్టాలపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కవితను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కవిత డిమాండ్ చేశారు. అనంతరం వారు ట్రాక్‌పై కూర్చొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మరోవైపు అప్రమత్తమైన కామారెడ్డి పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందితో కలిసి జాగృతి నేతలను అక్కడ నుంచి తప్పించే ప్రయత్నం చేస్తుండటంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో కవితను అరెస్ట్ చేశారు. ఈ పెనుగులాటలో కవిత చేతికి స్వల్ప గాయమైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం 17 శాతం రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలకు వెళ్లడం దారుణమన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీలు అడ్డుకుంటూ కుట్రలు చేస్తున్నాయని కవిత ఆరోపించారు. ఇకపోతే కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత షాకింగ్ కామెంట్స్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు ఒరిగిందేమీ లేదని విమర్శలు చేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూడికతీతను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. నిజాంసాగర్ టూరిజం, కౌలాస్ కోట ఓ స్పాట్‌గా ఏర్పాటు చేయాలని సూచించారు. మొంథా తుఫానుతో జిల్లాలో పత్తి రైతులు నష్టపోయారని చెప్పుకొచ్చారు. జుక్కల్ ప్రాంతంలో జిన్నింగ్ మిల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జిన్నింగ్ మిల్ కోసం జాగృతి పోరాటం చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల అనుమతి పేరుతో డబ్బులు తీసుకోవద్దని సూచించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజకవర్గంలో ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. సర్పంచ్ ఎన్నికల్లో యువత ముందుకు వచ్చి ఆయా సమస్యలపై పార్టీలను ప్రశ్నించాలని సూచించారు. రోడ్ల కోసం ఆందోళన చేస్తుంటే జుక్కల్ ఎమ్మెల్యే యువకుల మీద కేసులు పెట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. యువతపై నమోదైన కేసులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 317 జీవోతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ సర్కార్ వెంటనే ఉద్యోగులను తిరిగి స్వస్థలాలకు పంపించాలని సూచించారు. గొర్రెల కోసం డీడీలు కట్టి చాలా మంది అప్పుల పాలయ్యారని పేర్కొన్నారు. అర్హులకు వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని కోరారు. ఆటోవాళ్లకు వేల్ఫెర్ బోర్డు ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

## దుబాయ్ తేజస్ ఘటన దురదృష్టకరం

-మొదటిపేజీ **తరువాయి:** తాజాగా నిర్వహించిన జాతీయ భద్రతా సదస్సులో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డీకే సునీల్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తేజస్ యుద్ధ విమానంలో ఎటువంటి లోపాలు లేవని ఆయన వెల్లడించారు.జాతీయ భద్రతా సదస్సులో ఆయన మాట్లాడుతూ.. తేజస్‌లో ఎటువంటి సమస్యలు లేవు. ఈ వేదిక నుంచి, ఇది అద్భుతమైన యుద్ధ విమానం అని నేను ప్రకటిస్తున్నాను. ఇది పూర్తిగా సురక్షితమైనది. ఇది ప్రపంచంలోనే అత్యుత్తమ భద్రతా రికార్డును కలిగి ఉందని ఆయన వెల్లడించారు. దుబాయ్‌లో తేజస్ విమానం కూలిపోవడం దురదృష్టకరమని, ఈ ప్రమాదం తేజస్ భవిష్యత్తుపై ఎటువంటి ప్రభావం చూపదని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. తేజస్ యుద్ధ విమానం విదేశీ గడ్డపై కూలిపోవడం ఇదే తొలిసారి. అయితే ఈ÷ టైర్ జెట్ ఇప్పటి వరకు రెండుసార్లు మాత్రమే కూలిపోయింది.ఒక దేశం ముందుకు సాగుతూ.. దాని సొంత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించినప్పుడు, అది అనేక దశలను దాటవలసి ఉంటుందని ఆయన అన్నారు. నేడు మేము ఈ 4.5-తరం విమానాన్ని కొత్త సామర్థ్యాలతో అభివృద్ధి చేసామని, ఇది భారీ విజయం అని వెల్లడించారు. ప్రస్తుతం మా దగ్గర 180 తేజస్ విమానాలు ఉన్నాయి, భవిష్యత్తులో ఈ సంఖ్య పెరుగుతుంది. ఈ విమానానికి ప్రపంచ వ్యాప్తంగా రక్షణ రంగంలో పెద్ద ఎగుమతి మార్కెట్ కూడా ఉంటుందని ఆయన అన్నారు. భవిష్యత్తు ఆర్డర్ల గురించి ఆయన మాట్లాడుతూ.. అన్‌మ్యాన్డ్ కంబాట్ ఏరియల్ వెహికల్ త్వరలో పూర్తవుతుందని అన్నారు. ఇవి 2026 నాటికి సిద్ధంగా ఉంటాయని, 2027 నాటికి ఆకాశంలో ఎగురుతాయని వెల్లడించారు.

## ప్రేమించిన యువతికి మరో యువకుడితో వివాహం

### ఆత్మహత్య చేసుకున్న ప్రేమికుడు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ప్రేమించి మోసపోయానని గ్రహించిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డారు. నిజామాబాద్ జిల్లా దొంచందకు చెందిన శ్రీకాంత్‌రెడ్డి.. ఏరుగట్లకు చెందిన ఓ యువతితో ఆరేళ్లుగా ప్రేమలో పడ్డారు. ఇరువురు ఎంతో అన్యోన్యంగా ఉంటూ వస్తున్నారు. ఈ క్రమంలోనే శ్రీకాంత్‌రెడ్డి తాను ప్రేమించిన యువతిని పెళ్లి చేసుకునేందుకు లండన్ నుంచి నిజామాబాద్ వచ్చారు. అయితే.. సదరు యువతి తల్లిదండ్రులు ఆమెకు మరో యువకుడితో పెళ్లి జరిపించారు. దీంతో మనస్తాపానికి గురైన శ్రీకాంత్‌రెడ్డి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు వెంటనే గుర్తించి ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శ్రీకాంత్‌రెడ్డి మృతిచెందారు. ఈ ఘటనతో శ్రీకాంత్ కుటుంబం.. నిజామాబాద్ పట్టణంలో మృతదేహంతో ఆందోళనకు దిగింది. ఇంతలో పోలీసులు వీరి ఆందోళనను అడ్డుకున్నారు. దీంతో శ్రీకాంత్‌రెడ్డి కుటుంబ సభ్యులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. శ్రీకాంత్‌రెడ్డి మృతిపై నిజామాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని అతడి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

# పూలే చిత్రపటానికి, విగ్రహానికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే, KUDA చైర్మన్

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 28





మహాత్మా జ్యోతి భా పూలే గారి వర్ధంతి పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మరియు ములుగు రోడ్డు లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి,KUDA చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పూలే చూపిన సమానత్వం, న్యాయం, విద్యా హక్కుల మార్గం నేటికీ సమకాలీనమేనని చెప్పారు. సమాజం ముందుకు వెళ్లాలంటే విద్యే ఏకైక సాధనమని పూలే ఇచ్చిన సందేశాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. పూలే సిద్ధాంతాలు అందరికీ ప్రేరణగా ఉండాలని, ఆ విలువలను ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల ద్వారా బలపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి EV శ్రీనివాస్ రావు, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ లో చేరిన కాంగ్రెస్ తాజా మాజీ సర్పంచులు

కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 28



వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్ మండలం లో అతి పెద్ద గ్రామలైనా తండ్రియాల్ మరియు గంభీర్ పూర్ నుండి బీజేపీ పార్టీ లోకి తండ్రియాల్ తాజా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకుడు గడీల గంగా ప్రసాద్ మరియు గంభీర్ పూర్ మాజీ సర్పంచ్ గుంటుక మనోహర్ నేడు వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ గారి ఆధ్వర్యంలో పార్టీ లో చేరడం జరిగింది. బీజేపీ తోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు గ్రహించి బీజేపీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని డాక్టర్ వికాస్ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర రావు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడలు కొడిపెల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు బద్రి సత్యం, ఆనంద్ రెడ్డి, జెలందర్, శ్రీను, తిరుపతి, గంగా మల్లయ్య, రాజేష్, లింగమూర్తి, సాయిరెడ్డి బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల్లో ఐక్యతను పెంపొందించేందుకు గ్యార్మీ ఉత్సవాలు దోహదం : తూము

కూకట్‌పల్లి నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)



ప్రజల మధ్య స్నేహభావాన్ని ఐక్యతను మరింత పెంపొందించేందుకు గ్యార్మీ వేడుకలు దోహదపడతాయని మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ అన్నారు. కబీర్ నగర్ బస్టాప్ వద్ద ముస్లింలు నిర్వహించిన గ్యార్మీ వేడుకల్లో తూము శ్రావణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ, గ్యార్మీ ఉత్సవాలు ప్రజల్లో చైతన్యం తెచ్చి ఐక్యతను పెంచేందుకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఏటా ముస్లింలు కలసికట్టుగా గ్యార్మీ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక ముస్లింలు పాల్గొన్నారు.

## మీడియా సెంటర్ ను ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ పి. ప్రావీణ్య







సంగారెడ్డినవంబర్28(తెలంగాణపత్రిక)న్యూస్ ప్రతినిధి

గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టరేట్ లోని డి పి ఆర్ ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ పి. ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని ఆమె సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎం సి ఎం సి కమిటీ సభ్యులు, డి పి ఆర్ ఓ, విజయలక్ష్మి, అడిషనల్ పి ఆర్ ఓ ఏడుకొండలు, మీడియా ప్రతినిధులు, డి పి ఆర్ ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావ్ బా పూలే జీవితం అందరికీ ఆదర్శం..ప్రణవ్

- విద్య సమాన హక్కు అని నినదించిన వ్యక్తి.
- ఆయన ఆశయాలు అందరికి స్పూర్తిదాయకం.
- హుజురాబాద్ లోనీ ఒక సర్కిల్ కు పూలే పేరు.
- 1కోటి.50లక్షలతో హుజురాబాద్ పట్టణంలోని 4 జంక్షన్ ల అభివృద్ధికి కృషి.

హుజురాబాద్ నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)



సమాజంలో అణగారినవర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహోన్నతమైన వ్యక్తి మహాత్మా జ్యోతిరావుబా పూలే అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం 136వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సివిల్ హాస్పిటల్ ముందు గల ప్రధాన చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమని,ఆది అందరి హక్కు అని,అక్షరాస్యత అందరికి అందాలని కొట్లాడారని,ఆయన స్పూర్తితో హుజురాబాద్ నియోజకవర్గంలోనీ ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు.ఇటీవల విడుదల అయిన 15కోట్ల అభివృద్ధి నిధుల్లో భాగంగా హుజురాబాద్ పట్టణంలో కోటి ముప్పై లక్షలతో 4 ప్రధాన చౌరస్తాలను అభివృద్ధి చేస్తున్నామని దాంట్లో ఒకదానికి జ్యోతి బా పూలే పేరు పెడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పూలే అభిమానులు,పలు సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ దిక్సూచి,సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు: టి,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు పూలే-మోతె రాజిరెడ్డి

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 28, తెలంగాణ పత్రిక



సామాజిక న్యాయం,మహిళా విద్య, సమాన హక్కుల కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకుంటూ సిరిసిల్ల పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వారికి ఘన నివాళులు అర్పించిన టి,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు & టిడిపి వేములవాడ నియోజకవర్గ అడాహాక్ కమిటీ సభ్యులు మోతె రాజిరెడ్డి.ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన భాందవుడు,సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్యస్పూర్తిగా నిలిచిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే గారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మిద్దె ప్రకాష్ పాల్గొన్నారు...

## అండర్-14 జాతీయ స్థాయి ఫుట్ బాల్ క్రీడకు ఎంపికైన కల్వకుర్తి విద్యార్థి పి.రీక్షిత్ కుమార్...

కల్వకుర్తి



వచ్చే నెల డిసెంబర్ 1 నుండి డిసెంబర్ 6 వరకు మధ్యప్రదేశ్‌లో జరగబోయే నేషనల్స్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్‌కు కల్వకుర్తి విస్డం స్కూల్ కు చెందిన 8వ తరగతి చదువుతున్న విద్యార్థి పి రిక్షిత్ కుమార్ ఎంపికయ్యారు. గురువారం రోజున పి రిక్షిత్ కుమార్ ను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నుండి జాతీయ స్థాయిలో ఎంపిక కావడం జిల్లాకు గర్వించదగ్గ విషయమని రక్షిత్ కుమార్ ప్రపంచ స్థాయిలో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో డివైఎస్ఓ సీతారాం, కోచ్ వెంకట్ రాములు, ఫుట్ బాల్ క్రీడాకారిణి పి.అక్షర తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు అపరాధ రుసుముతో చివరి అవకాశం.

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 28




తెలంగాణ ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు అపరాధ రుసుముతో చివరి అవకాశం ఇచ్చారు. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 7 వరకు అభ్యర్థులు ప్రవేశాలు పొందవచ్చని డైరెక్టర్ పీవీ శ్రీహరి అన్నారు. ఆసక్తిగల వారు అధికారిక వెబ్సైట్ లేదా మీ సేవా/టీజీ ఆన్లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసి, పత్రాలను సంబంధిత అధ్యయన కేంద్రాలకు సమర్పించాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ విద్యార్థులు కూడా ఈ అవకాశం వినియోగించుకోవచ్చు.

## కాంగ్రెస్ పాలనలో సనాతన ధర్మంపై పెరిగిపోయిన దాడులు

-బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్





కూకట్‌పల్లి నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్రంలో హిందూ వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ సర్కార్ వెంటనే విడనాడాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. అయ్యప్పస్వామి మాల వేసుకుని విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి మెమో ఇవ్వడాన్ని నిరసిస్తూ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్ నేతృత్వంలో రాష్ట్ర డిజిపి కార్యాలయాన్ని ముట్టడించిన అనంతరం కుమార్ యాదవ్ మాట్లాడుతూ, హిందూ ధర్మం, సంస్కృతి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న మొండివైఖరి నశించాలన్నారు. డిజిపి చొరవ తీసుకొని పోలీస్ సిబ్బందికి ఇచ్చిన మెమో వెనక్కి తీసుకుని సజావుగా ఉద్యోగం చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, దేవాలయాలు, హిందువులు, సనాతన ధర్మం, హైందవ సంస్కృతిపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. హిందూ వ్యతిరేక విధానాలను మానుకోకుంటే కాంగ్రెస్ సర్కారుకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోచమ్మఆలయ నిర్మాణానికి భూమి పూజ పాల్గొన్న వి డీసీ.కార్యదర్శి బీర్యూర్ శంకర్ దంపతులు

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. నవంబర్.28



నిజాంబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని బృడు గల్లీలో వెలిసిన పోచమ్మ పురాతన పోచమ్మ ఆలయ పున నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు మహాలక్ష్మి ఆలయ ట్రస్టు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన ఆలయానికి వి డి సి కార్యదర్శి బి ర్యుర్ శంకర్ కోశాధికారి గమరంపేట శ్రీనివాస్.వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పోచమ్మ భూమి పూజ కార్యక్రమంలో అందరూ పాల్గొన్నారు

# స్వాతి పిహెచ్‌డీ పట్టా

-కాకతీయ విశ్వవిద్యాలయం బహుకరణ

ఆత్మకూర్: నవంబర్ 28, (తెలంగాణ పత్రిక):



ఆత్మకూర్ మండలంలోని కటాక్షపూర్ గ్రామానికి చెందిన స్వాతి పీ హెచ్ డి పట్టా పొందారు. కాకతీయ యూనివర్సిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెచ్ఆర్ఎం విభాగానికి చెందిన పరిశోధకురాలు ఎస్. స్వాతి "స్టేటస్ ఆఫ్ ఉమెన్స్ సానిటరీ వర్కర్స్ ఇన్ మున్సిపల్ కార్పొరేషన్న %-% ఏ స్టడీ ఆఫ్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్" అనే విశయంపై పరిశోధన పూర్తి చేసి పిహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఈ పరిశోధన ప్రొఫెసర్ గోపు సుధాకర్ మార్గదర్శకత్వంలో పూర్తి కాగా, పట్టా లభించిన సందర్భంగా విభాగాధిపతి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యులు, ఇతర ప్రొఫెసర్లు, విద్యార్థులు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, అదనపు కంట్రోలర్, సూపర్వైజర్ తదితరులు స్వాతిని అభినందించారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ మహిళా శానిటరీ కార్మికుల ఆర్థిక, సామాజిక సాధికారత మీద తన పరిశోధన సమాజానికి ఉపయోగపడుతుందని, వారి జీవన ప్రమాణాలు మెరుగుప డటానికి తోడ్పడే విధంగా ఈ అధ్యయనం దోహదం చేస్తుందని తెలిపారు. దీంతో కటాక్షపురు గ్రామం తో ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం : తూము శ్రావణ్ కుమార్

కూకట్‌పల్లి నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)



బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా బి.సి వికాస సమితి ఆధ్వర్యంలో మూసాపేట్ లోని జనతా నగర్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెనకబడిన తరగతుల సంక్షేమానికి పూలే చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.నర్సింగ్ రావు, అయిలయ్య యాదవ్, ప్రకాశ్, తుకారాం, చెరుకు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

ఘన నివాళులర్పించిన బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు

నేరేడుచర్ల: నవంబర్ 28 తెలంగాణ పత్రిక



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో జరిగిన జ్యోతిరావు పూలే 136వ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. సమాజంలో సగభాగమైన మహిళలకు విద్య అందించకపోతే దేశాభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని భావించిన పూలే తన భార్య అయిన సావిత్రిబాయి పూలేకు ముందుగా విద్యను అందించి భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులుగా తీర్చిదిద్ది అట్లడుగు వర్గాల్లోని ఆడపిల్లలకు చదువు చెప్పేందుకు ముందుకు వచ్చిన మహనీయుడని అలాంటి మహనీయుని పట్ల ఆనాటి చాందసవాదులు అత్యంత దుర్మార్గంగా నడి వీధిలో అవమానపరిచినా దేనికి వెరవకుండా తన జీవితాన్ని విద్యాభివృద్ధికి కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి నిలిచిన ధీరుడు అని ఆయన కొనియాడారు. పూలే సామాజిక తత్వవేత్త అని, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి అని నిత్యం స్ఫూర్తి ప్రదాత అని సమాజంలో కులపరమైన వివక్షతకు అన్యాయాన్ని రూపుమాపడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన ధీరుడు అని సామాజిక అసమానతల మీద అలుపెరిగిన పోరాటం చేసి అణ గారిన వర్గాల విద్యాభివృద్ధికై కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని ఆయన గుర్తు చేశారు. ముందుగా ఆయన చిత్రపటానికి నేరడుచర్ల మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు బీసీ జేఏసీ కన్వీనర్ బొడ్డుపల్లి సుందరయ్య పూలమాల వేయగా, కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు గుర్రం మార్కండేయ పిల్లలమర్రి పుల్లారావు బుడిగే చంద్రయ్య కాపర్తి శ్రీనివాస్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ చిట్టిపోలు శ్రీను ఎర్రమాద చంద్రమౌళి కొండ బాలకృష్ణ శ్రీనివాసచారి నామ రవి సట్టు వీరయ్య చింతకుంట్ల సైదులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 28(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ నియోజకవర్గం లోని మొగుడంపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికురాలు రత్నమ్మ కుమారుడు అంజి మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు వారి నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే గారితో పాటుగా మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్ నాయకులు అంజన్న,రాములు గోపాల్ వెంకట్ బాల్ రాజు నర్సింలు కృపాకర్ తదితరులు ఉన్నారు

## బాధితులకు లక్ష రూపాయలు అందజేత

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 28, తెలంగాణ పత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం ఈ సంవత్సరం జూన్ నెలలో నాగుల తిరుపతి ,తండ్రి రంగయ్య ,వయసు 41 సంవత్సరాలు, కులం గౌడ్, గ్రామం ఎల్లారెడ్డిపేట అను అతను ప్యాసింజర్ ఆటోను గొల్లపల్లి నుండి ఎల్లారెడ్డిపేటకు వస్తున్న క్రమంలో ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులోని నాగుల తిరుపతి నడుపుతున్న ఆటో ప్రమాదవశాత్తు అదుపు తప్పి రోడ్డు పక్కన పడిపోగా తలకు బలమైన గాయాలై చనిపోగా, ఎల్లారెడ్డి పేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినది. గత సంవత్సరం ఎస్పీ మండలంలోని అందరూ ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి 200/- రూపాయల ఇన్సూరెన్స్ చేయించగా, ఈ రోజున నాగుల తిరుపతి కుటుంబ సభ్యులకు 1,00,000/-రూపాయల చెక్కును ఎల్లారెడ్డిపేట సీఐ బి.శ్రీనివాస్ గౌడ్ ,ఎస్సై కే.రాహుల్ రెడ్డి అందజేసినారు. బాధిత కుటుంబ సభ్యులు పోలీస్ డిపార్ట్మెంట్ కి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట సిఐ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ,ఇన్సూరెన్స్ ఉండాలని తెలిపినారు.

## మహిళల విద్య కోసం , అంటరానితనం నిర్మూలనకు పూలే చేసిన కృషి మరువలేనిది

-భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్

వాంకిడి, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):-

మహాత్మా జ్యోతిబా పూలే 135వ వర్ధంతి సందర్భంగా వాంకిడి మండల కేంద్రంలోని జ్యోతి బాపూలే చౌక్ మరియు జేత్వాన్ బుద్ధ విహార్ లో కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖ బహుజన నాయకులు మహాత్మ జ్యోతి పూలే ను సుప్రసిద్ధ సామాజిక వేత్త, కులవ్యతిరేక సంఘ సంస్కర్త, ఆలోచనాపరుడు మరియు రచయితగా కొనియాడారు. అంటరానితనం నిర్మూలనకు పూలే చేసిన కృషిని వారు స్మరించుకున్నారు. అణగారిన వర్గాలు, ముఖ్యంగా మహిళల విద్య కోసం ఆయన



ఆరాటాన్ని ప్రసంసించారు. సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో పూణెలో తొలి బాలికల పాఠశాల స్థాపన చారిత్రక ఘటనగా పేర్కొన్నారు. సమాన హక్కుల సాధన కోసం స్థాపించిన సత్యశోధక్ సమాజ్ పాత్రను నేతలు గుర్తుచేశారు. కార్యక్రమంలో మాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్నులే నారాయణ,



భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, మాలి సంఘం జిల్లా అధ్యక్షులు సెండే వాసు, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ మహిళలు, యువ నాయకులు మాలి సంక్షేమ సంఘం సభ్యులు ఉన్నారు.

## నిద్ర మత్తులో రోడ్డు మరియు భవన అధికారులు

-పట్టించుకోని ప్రజా ప్రతినిధులు
-ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 28(తెలంగాణ పత్రిక )

జహీరాబాద్ పట్టణంలోని ప్రధాని కూడలి అయిన ప్రస్తాపూర్ చౌరస్తా మరియు అంతర్జాతీయ పారిశ్రామిక అభివృద్ధి సంస్థలకు వెళ్లే రోడ్డు అనునిత్యం రద్దీగా ఉంటుంది. భారీ వర్షాల కారణంగా ఈ రోడ్డు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడింది. ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం స్కూలుకు





వెళ్లే పిల్లలకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజు చిన్న



చిన్న ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఇప్పుడైనా ప్రజాప్రతినిధులు మరియు అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేసి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజల యొక్క విన్నపం.

## ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా అయ్యప్ప మహా పడిపూజ

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 28 తెలంగాణ పత్రిక

స్వామియే శరణమయ్యప్ప... హరి హరియో శరణం అంటూ శరణుఘోషతో పటాన్చెరులోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ శుక్రవారం భక్తజనసంద్రంతో మార్మోగింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ అద్భుతంగా, ఆధ్యాత్మిక వైభవంతో సాగింది. కన్వెన్షన్ సెంటర్‌ను దేవతా మూర్తుల ఉత్సవ విగ్రహాలు, రంగురంగుల పూల అలంకరణలతో కన్నుల పండుగగా తీర్చిదిద్దారు. శబరిమలై నుండి ప్రత్యేకంగా వచ్చిన పూజారులు తెల్లవారుజాము 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పూజా కార్యక్రమాలు నిర్విరామంగా నిర్వహించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ



సుబ్రమణ్యస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి చిత్రపటాలకు పూజలు చేయగా, అనంతరం శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం చేశారు. పదునెట్టంబడిపై దీపాలు వెలిగించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అయ్యప్ప స్వాముల పెటతుల్లి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సుమారు 10 వేల మంది భక్తులు పాల్గొని



తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, గూడెం కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, శాఖల అధికారులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## వీ-హబ్ సందర్శించిన గీతం విద్యార్థులు

-ఆవిష్కరణ-ఆధారిత పర్యావరణ వ్యవస్థ ప్రత్యక్ష పరిశీలన

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 28 తెలంగాణ పత్రిక

గీతం డీమ్డ్ యూనివర్సిటీ, హైదరాబాద్ విద్యార్థులు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళా స్టార్టప్‌ల కోసం ఏర్పాటైన దేశంలోనే తొలి ఇంక్యుబేటర్ వీ-హబ్ ను సందర్శించారు. పారిశ్రామిక పర్యటనలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని గీతం వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్ (VDC), మహిళా సాధికారత విభాగం సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. ఈ నెల 24న ఈ-క్లబ్, మహిళా నాయకుల ఫోరమ్ సహకారంతో నిర్వహించిన బూట్‌క్యాంప్‌కు కొనసాగింపుగా ఈ పర్యటనను చేపట్టారు. వీ-హబ్ లోని ఆవిష్కరణ-ఆధారిత స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను విద్యార్థులకు ప్రత్యక్షంగా పరిచయం చేయడం ఈ సందర్శన ప్రధాన లక్ష్యం. మహిళల నేతృత్వంలోని స్టార్టప్‌లకు అందిస్తున్న మార్గదర్శకత, ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి, నిధుల లభ్యతపై అక్కడి ప్రతినిధులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్టార్టప్ ఆలోచనలు ఎలా స్కేలబుల్ వ్యాపారాలుగా రూపుదిద్దుకుంటాయో



కూడా విద్యార్థులు తెలుసుకున్నారు. ముఖాముఖి చర్చల్లో పరిశీలన, ఊహ, సహానుభూతి నుంచి ఆవిష్కరణలు ఎలా బయల్పడతాయో విద్యార్థులు ప్రత్యక్షంగా గ్రహించారు. వీ-హబ్ లోని ఆలోచనా పద్ధతులు వేగవంతమైన విశ్లేషణ, సమస్యల గుర్తింపు, వినియోగదారుడిని కేంద్రంగా ఉంచిన పరిష్కారాల రూపకల్పనను ప్రోత్సహించాయి. బృందాలుగా పనిచేస్తూ త్వరిత నమూనాలను అభివృద్ధి చేసిన విద్యార్థులు వాస్తవ ప్రపంచ సవాళ్ల ద్వారా సృజనాత్మకత ఎలా పెరుగుతుందో అనుభవించారు. భాగంగా నిర్వహించిన పిచింగ్ సెషన్ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. వృత్తిపరంగా ఆలోచనలను ఎలా సమర్థంగా ప్రదర్శించాలి అనే



అంశంపై వారికి స్పష్టమైన అవగాహన కలిగింది. ఈ విద్యార్థి బృందానికి వీడీసీ డిప్యూటీ డైరెక్టర్ ఫక్రుద్దీన్ షేక్, వెంచర్ కోచ్‌లు పార్థసారథి, వినీత్ కుమార్ మార్గనిర్దేశం చేశారు. వీ-హబ్ ఇంక్యుబేషన్ విధానాలు, స్టార్టప్ అభివృద్ధిలో అందుబాటులో ఉన్న వనరుల గురించి వారు వివరించారు. మహిళా సాధికారత సెల్ ప్రతినిధులు డా. ఎ. ఫణి శీతల్, డా. దుర్గేష్ నందిని కూడా విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు. సంపూర్ణంగా ఈ పారిశ్రామిక పర్యటన విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన, సమృద్ధిగల అభ్యాస అనుభవాన్ని అందించింది. ఆవిష్కరణ, జట్టు పని, నాయకత్వం, సృజనాత్మక సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించింది.

## సంగారెడ్డి 29న సంగారెడ్డిలో దివ్యాంగుల క్రీడా పోటీలు

సంగారెడ్డి నవంబర్ 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా 29వ తేదీన శనివారం ఉదయం 10 కు సింగరేణి అంబేద్కర్ మైదానంలో దివ్యాంగుల కోసం క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు లలిత కుమారి శుక్రవారం తెలిపారు. దివ్యాంగుల అందరూ శనివారం ఉదయం 10 గంటలకు అంబేద్కర్ స్టేడియం చేరుకొని ఆటల పోటీలు పాల్గొని కోరారు. 7386538046 నెంబర్లో రిజిస్ట్రేషన్ చేయించుకుని ఈ యొక్క కార్యక్రమానికి హాజరుకావాలని ఆమె తెలిపారు దివ్యాంగుల అందరూ వారి యొక్క అభివృద్ధి గాని వాళ్లకు ఉన్నటువంటి మేధస్సు గాని క్రీడల్లో ఏవిధంగా పనిచేస్తారని విధంగా క్రీడా పోటీలు నిర్వహించడం జరిగినది అందుకు అనుగుణంగా అందరూ దివ్యాంగులు 29 నాడు 10 గంటలకు హాజరై ఆటల పోటీల్లో పాల్గొని మెజార్టీ చూపించాలని ఆమె తెలిపారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు

-బహుజనుల రాజ్యాధికారానికి పూలే సిద్ధాంతమే మార్గం: బీఎస్పీ నాయకులు కురిమెల్ల శంకర్

భద్రాద్రి కొత్తగూడెం క్రైం నవంబర్ 28 ( తెలంగాణ పత్రిక)



నియోజకవర్గంలోని స్థానిక బీసీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమాన్ని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ కురిమెల్ల శంకర్ మాట్లాడుతూ 18వ శతాబ్దంలోనే అణగారిన వర్గాల విద్య, సామాజిక న్యాయం కోసం పోరాడి భారత చరిత్రకు కొత్త దారితీశిన మహోన్నతుడే మహాత్మ జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం పూలే కలలుగన్న సమానత్వ సమాజమే నిజమైన బహుజన రాజ్యమని, ఆ సిద్ధాంతాల మీదనే మాన్యూవర్ కాన్షిరాం స్థాపించిన బహుజన్ సమాజ్ పార్టీ పునాదులు నిలిచాయని తెలిపారు. శంకర్ మాట్లాడుతూ“పూలే చూపిన మార్గం, ఆయన విప్లవాత్మక ఆలోచనలు ఈ దేశంలో అణగారిన వర్గాల సాధికారతకు బలమైన ఆయుధాలు. పూలే



కలలుగన్న బహుజన రాజ్యం నిజం కావాలంటే బహుజన సమాజ్ పార్టీ బలోపేతం కావాలి” అని అద్దేవా పెట్టారు. కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ కోడుమూరు సత్యనారాయణ, వైస్ చైర్మన్ కౌడగాని శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు అంకినీడి ప్రసాద్, మాదా శ్రీరాములు, మిట్టపల్లి సాంబయ్య, బిక్షపతి, మహేష్, చారి తదితరులు పాల్గొన్నారు. అందరూ కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి

**-సమసమాజ స్థాపనకోసం నిరంతరం కృషి చేసిన మహానీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే**

**మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 28:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ రెడ్డి కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ స్త్రీలు విద్యావంతులు కావాలని భావించిన పూలే, ఇతరులకు ఆదర్శంగా ముందు తన భార్య సావిత్రిని చదివించాడు. సావిత్రిబాయిని 1846 -1847లో అహ్మదాబాద్‌లో టీచర్ ట్రైనింగ్‌కు పంపించాడు. చదువుకునే హక్కులో అందరికీ సమానత్వం కల్పించాలని నాటి హంటర్ కమీషన్ కు వినతిపత్రం సమర్పించిన మహాత్మా పూలే. తన భార్య సావిత్రిబాయితో కలిసి 1848లో తొమ్మిది మందితో దేశంలోనే తొలి బాలికల పాఠశాలను ప్రారంభించారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటమే భారతదేశానికి ముఖ్యమని మహత్తర సందేశం ఇచ్చిన మహాత్మ జ్యోతిరావు పూలే తన గురువు అని భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ ప్రకటించారని తెలిపారు. సమసమాజ స్థాపన కోసం నిరంతరం తపిస్తూ అనారోగ్యంతో పూలే 1890 నవంబర్ 28న మరణించాడు. కుల వివక్షను ఎదిరించి బహుజనుల బతుకుల్లో వెలుగు రేఖలు ప్రసరింపజేసిన



క్రాంతిజ్యోతి వెట్టి బతుకుల్లో తొలిపొద్దు మహాత్మ జ్యోతిరావు పూలే"కు జోహార్లు అర్పించారు. పూలే కు ఘనంగా నివాళులు అర్పిద్దాం వారి ఆశయాలు సాధించేందుకు కృషి చేద్దాం అని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, భీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి ఇలియాస్ ఖాన్, ఎండి. మగ్దూం పాషా, ఎండి మాజీద్, ఎండి షోయబ్, పూనాటి లక్ష్మీనారాయణ, పెండ్యాల పద్మ, గుడిసె దుర్గాప్రసాద్, పశ్య శ్రీనివాస్ రెడ్డి, మన్నెం శ్రీనివాసరెడ్డి, సందేశి ఆంజనేయరాజు, పెరుమాళ్ళ ధనమ్మ, ఎర్రమళ్ళ దినేష్, ఎండి ఇమ్రాన్ ,జీడీర్ జానీ, హబీబ్, పద్మశెట్టి కోటేశ్వరరావు, బల్లెం అయోధ్య, సాదినేని శ్రీనివాసరావు, వింజం శ్రీధర్, అంజయ్య, నర్రా ముకేశ్ చౌదరి, రెడ్డబోతు సంతోష్ రెడ్డి, బొడ్డు నందకిషోర్, ఎలుగుబెల్లి నాగరాజు, తీరందాసు విష్ణు, ఐలేని రామకృష్ణ, నరేష్, మస్తాన్, దోనేటి సైదులు, కనకయ్య, ఈశ్వర చారి, గంగుల బిక్షం యాదవ్, దైద వెంకటేష్, తేలుకుంట్ల శేఖర్, డివిపి సుబ్బారావు, ఆసిం, రమావత్ చంటి నాయక్, నేరేళ్ళ శివ, వడ్డేపల్లి శ్రీను ,నాంపల్లి ఏసు, గయాస్, ఫయాజ్ కోలా నాగరాజు , దైద నగేష్, బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు వార్డు ఇన్చార్జిలు పట్టణ నాయకులు కార్యకర్తలు మహిళలు సోషల్ మీడియా వారియర్స్‌లి తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం నాల్గవ మహాసభలకు భారీగా తరలిన కేజీ కేఎస్ నాయకులు

**-జెండా ఊపి ప్రారంభించిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్**

దేవరుప్పుల, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):

సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరగనున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాల్గవ మహా సభలకు శుక్రవారం మండలంలోని పెద్దమడూరు గ్రామం నుంచి కేజీ కేఎస్ ప్రతినిధులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గౌడ సంఘం రాష్ట్ర నాయకులు, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ దేవరుప్పుల మండల కేంద్రంలో ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. మద్యం షాపులలో రిజర్వేషన్ పెంచితే ప్రభుత్వానికి లాభం తప్ప నష్టం ఉండదన్నారు. కల్లుగీత సొసైటీలకు ఇచ్చినట్లయితే ఆర్థికంగా గీత కార్మికులకు ఉపయోగం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పునరాలోచించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ప్రమాదానికి గురైన గీతా కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్



గ్రేషియా నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని, రక్షణ కవచాలను తక్షణమే అందించాలని, 50 ఏండ్లు నిండిన వృత్తి దారులందరికి పెన్షన్, కార్మికులకు ద్విచక్ర వాహనాలను ప్రభుత్వం ఉచితంగా అందించాలన్నారు. జీవో 560 ప్రకారం ప్రతి గ్రామంలో తాటి, ఈత చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. జిల్లా కేంద్రంలో తాటి, ఈత ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రూ.4 వేల పింఛన్ తో పాటు ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షల వరకు పెంచాలన్నారు. అనంతరం మహా సభలకు కార్మికులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కార్యక్రమంలో పెద్దమడుర్ గ్రామ గౌడస్తులు, కేజీ కేఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కంఠమహేశ్వర స్వామి దేవాలయం కూల్చడం బాధాకరం

**- సర్దార్ సర్వాయి పాపన్న సంఘం ధర్నా**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 28 తెలంగాణ పత్రిక

ఘట్కేసర్ మండలం, ప్రతాప్ సింగారం గ్రామంలో నిన్న తెలంగాణ పత్రికకంఠమహేశ్వర స్వామి దేవాలయం ఎమ్మార్వో ఆదేశాల మేరకు కూల్చివేయడం జరిగింది దీనికి నిరసనగా ప్రతాప్ సింగారం గ్రామ గౌడ సంఘం నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు బజరంగ్ దళ్ నాయకులు, హిందు వాహిని నాయకులు, బిజెపి నాయకులు అందరూ పెద్ద ఎత్తున ప్రధాన రహదారి పైన బైఠాయించి, నిరసన తెలిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి పోలీస్ వారు పెద్ద ఎత్తున చేరుకొని ఆందోళనకారు లను సర్ది చెప్పి ఆ దేవాలయం ప్రాంతంలో తిరిగి దేవాలయం కట్టుకోమని చెప్పడం వారికి ఎమ్మార్వో నుండి





ఆదేశాల అందాయని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ మేడ్చల్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి గజ్జెల సత్యరాజ్ గౌడ్ ఘట్కేసర్ మండల్ బిజెపి అధ్యక్షులు బస్వ రాజు గౌడ్ పవన్ రెడ్డి సునీల్ నాయక్ శివానంద్, శ్రీనివాస్ గౌడ్ కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,నితీష్ బాబు గీత కార్మికులు, సర్దార్ సర్వాయి పాపన్న సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు: జిల్లా ఎస్పి





**-అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను తప్పక పాటించాలి.**

వేములవాడ రూరల్, నవంబర్,28, తెలంగాణ పత్రిక.

సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.మొదటి విడతలో బాగంగా ఎన్నికలు నిర్వహించే గ్రామ పంచాయతీలు,వార్డులకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరిగిందని,నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లును చేయడం జరిగిందని అన్నారు. వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని వట్టెముల , నుకలమర్రి గ్రామలలో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను రూరల్ సి.ఐ,ఎస్.ఐ లతో కలసి పరిశీలించారు.నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిది నిభందన ఉంటుందని, నామినేషన్ సెంటర్ వద్ద బిఎన్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు.సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నామినేషన్ల దాఖల సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు.

# నాచుపల్లి గ్రామం ప్రజల సేవకుడు ఆకునూరి తిరుపతి వీధుల్లో వీధి దీపాల ఏర్పాటు



కొడిమ్యాల నవంబర్ 28.తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని సమాజ సేవకుడు ఆకునూరి తిరుపతి ప్రజల సౌకర్యార్థం పురవీధుల్లో వీధి దీపాలు పనిచేయడం లేదని తానే స్వయంగా కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేశారు. మొత్తం రూ.60 వేల విలువగల 50 విద్యుత్ దీపాలను స్వయంగా ఖర్చు చేసి ఏర్పాటు చేయడం గ్రామంలో అభినందనీయంగా మారింది.ఈ సందర్భంగా ఆకునూరి తిరుపతి మాట్లాడుతూ, గతంలోనూ అనాధలు, ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయం చేసినట్లు, పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. "సేవా కార్యక్రమాలు నా వంతు బాధ్యతగా భావిస్తాను. ఇక ముందూ ఇలాగే సేవలు కొనసాగిస్తాను" అని హామీ ఇచ్చారు.సిరిసిల్ల సురేష్ పద్మశాలి అధ్యక్షులు మాట్లాడుతూ, "ఆకునూరి తిరుపతి గ్రామ ప్రజల కోసం ఎప్పుడూ ముందుంటారు. లేని వారిని ఆదుకుంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇలాంటి మంచి పనులు కొనసాగించాలి" అని అభినందించారు.మేకల మధు మాట్లాడుతూ, "తిరుపతి లాంటి యువకులు గ్రామ అభివృద్ధి కోసం ముందుకు రావాలి. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని యువతలో స్ఫూర్తిని కలిగిస్తాయి" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో సమాజ సేవకుడు ఆకునూరి తిరుపతి, సిరిసిల్ల సురేష్, మేకల మధు, స్నేహితులు పాల్గొన్నారుద

# క్రీడల్లో విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి ని పెంపొందిస్తాయి

**-ప్రధానోపాధ్యాయులు నటరాజ్**





వాంకిడి, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ వాంకిడి కలాన్ పాఠశాలలో పి.ఎం.శ్రీ పథకంలో భాగంగా రెండు రోజులపాటు నిర్వహించే క్రీడా పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నటరాజ్, ఉపాధ్యాయులతో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పోటీలు రెండు రోజులపాటు శుక్రవారం శనివారం కొన సాగుతాయని తెలిపారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఈ పోటీలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. బాలుర విభాగంలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు, బాలికల విభాగంలో ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విభాగాల వారీగా విజేతలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నామని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్ ల వద్ద అప్రమత్తంగా ఉంటూ క్షుణ్ణంగా వాహనాలు తనిఖీ చేయాలి

**-ఫజుల్ నగర్ చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**



వేములవాడ రూరల్, నవంబర్,28, తెలంగాణ పత్రిక.

గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫజుల్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఈరోజు ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు,వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ వెంకట్రాజం,చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
GENERAL NEWS

## అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డుకు

# పుల్ల ప్రతాప్ ఎంపిక

**చిట్యాల, నవంబర్ 28( తెలంగాణ పత్రిక ):**



మండల కేంద్రానికి చెందిన పుల్ల ప్రతాప్ అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డ్ కు ఎంపికైనట్లు కాకతీయ దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జితేందర్ మను ఒక ప్రకటనలో తెలిపారు. గత 15 సంవత్సరాలుగా పుల్ల ప్రతాప్ అంబేద్కర్ ఆశయాల కొరకు కృషి చేస్తూ , కళారంగాల్లో గాయకుడిగా రచయితగా సమాజంలో జరుగుతున్న అనేక విషయాలపై ప్రత్యేక కృషి చేస్తు విశిష్ట సేవలు అందిస్తున్న పుల్ల ప్రతాప్ సేవలను గుర్తించి కాకతీయ దళిత సాహిత్య అకాడమీ ఢిల్లీ వారు ఎంపిక చేయడం జరిగిందనీ అన్నారు. ఢిల్లీలో పంచశీల ఆశ్రమంలో జరగబోయే 41 వ జాతీయ అంతర్జాతీయ సదస్సులో డిసెంబర్ 12న జాతీయ అంతర్జాతీయ ప్రముఖులచే ఈ అవార్డును అందిస్తున్నట్లు డాక్టర్ జితేందర్ మను తెలిపారు. పుల్ల ప్రతాప్ మాట్లాడుతూ నేను చేస్తున్న నా సేవలను గుర్తించి అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డుకు ఎంపిక చేసినందుకు కాకతీయ దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర ఆధ్యక్షులు డాక్టర్ జితేందర్ మనుకి కృతజ్ఞతలు తెలుపారు. అలాగే నాకు సహకరించిన అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు దొడ్డి కిష్టయ్య, దబ్బెట రమేష్ జిల్లా అధ్యక్షులు పుల్ల ప్రేమ్ సాగర్ మండల అధ్యక్షులు అధ్యక్షులు జన్నె యుగేందర్ మాజీ అధ్యక్షులు బొడ్డు ప్రభాకర్ సరిగొమ్ముల రాజేందర్ ,గుర్రపు తిరుపతి కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.

## అన్నారం గ్రామ పంచాయితి లో నామినేషన్ ప్రక్రియ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ,నవంబర్ 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లాలో సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని రామారెడ్డి మండలం అన్నారం గ్రామపంచాయతీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు చేపట్టిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 3 విడతలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారిని మాత్రమే అనుమతించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ లో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉమా లత మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ం

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఇసుక దుర్వినియోగం సహించము - ఎమ్మార్వో

**-వెల్దుర్తి తాసిల్దార్ శ్రీనివాస్ చారి హెచ్చరించారు**

**వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,28 (తెలంగాణ పత్రిక):**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో భాగంగా ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్, మెదక్ గారి ఉత్తర్వుల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాబడిన లబ్దిదారులకు ఇసుకను వారికి కేటాయించిన ప్రదేశముల నుండి మాత్రమే వినియోగించాలని ఎమ్మార్వో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఉదయం 8:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల మధ్యలో మాత్రమే ఇసుక వినియోగం జరగాలని, ఇట్టి రవాణా ఎడ్ల బండి/ట్రాక్టర్ ద్వారా సోమవారం నుండి శుక్రవారం వరకు మాత్రమే జరగాలని, అంతకు ముందుగానీ తరువాతగానీ ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు జరపరాదని సూచించారు. ఇసుక వినియోగానికి ముందు ఎమ్మార్వో అనుమతి పొందడం తప్పనిసరి అని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తప్పవు అని ఎమ్మార్వో హెచ్చరించారు.అనుమతి లేని ఇసుక వాహనాలను సీజ్ చేసిన పిదప ఇక నుండి ఏడి మైన్స్ మరియు జువాలజీ మెదక్ కి తదుపరి చర్యల నిమిత్తం పంపబడునని అయన తెలిపారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళి తెలిపిన బహుజన సేన నాయకులు

**-ప్రభుత్వం పూలే దంపతుల విగ్రహాలను వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేయాలి.... జింక శ్రీధర్**

**వేములవాడ, నవంబర్,28, తెలంగాణ పత్రిక.**



వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ కార్యాలయం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి తెలిపారు. ఈ సందర్భంగా బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశం లోనే మొదటి సంఘ సంస్కర్తగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, స్త్రీలకు చదువును అందించడం కోసం పూలే తన భార్యనే మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారని, సమాజంలో ఉన్న అసమానతలపై అలుపెరగని పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి పూలే అని కొనియాడారు. సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి శూద్ర వర్గాలకు చదువులు అందించిన మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, వేములవాడ పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల స్ఫూర్తి అందించడం కోసం వారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన వేములవాడ మండల అధ్యక్షుడు నేదూరి శ్రీకాంత్, మల్లారం హరీష్, నేదురి రాజు, కట్కూరి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ,నవంబర్ 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



శుక్రవారం కామారెడ్డి జిల్లారామారెడ్డి మండలం మొండి వీరన్న తాండా లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. రైతుల నుండి కొనుగోలు జరుగుతున్న వరి నమూనాలను స్వయంగా తనిఖీ చేసి మాయిశ్చర్ శాతం (తేమ స్థాయి) ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి మాయిశ్చర్ శాతం ప్రభుత్వ సాధారణ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, తూకం, నాణ్యత పరీక్షల్లో పూర్తి పారదర్శకత పాటించాలని,రైతులకు ఇబ్బందులు రాకుండా అధికారులు మరింత సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో బరువులు, తూకం యంత్రాలు, మాయిశ్చర్ మీటర్లు సరిగా పనిచేస్తున్నాయా అని పరిశీలించారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ సురేందర్, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీకాంత్ , ఎమ్మార్వోఉమ లత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి

**ఓదెల నవంబర్ 28 ( తెలంగాణ పత్రిక )**

ఓదెల మండల కేంద్రంలోని పోత్కపల్లి పోలీసు స్టేషన్‌ను జిల్లా డీ సీ పీ బి రామ్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారుఅనంతరం పలు రికార్డులు, రిసెప్షన్ , లాకప్, మెన్‌బ్యారక్, టెక్నికల్‌రూం, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచనలు చేశారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఎస్ ఐ దీకొండ రమేష్ కి పలు సూచనలు చేశారు. ఎల్లవేళలా ఫిర్యాదులు స్వీకరించడం, బాధితుల ఫిర్యాదుపై సత్వరం స్పందించి సేవలు అందించాలని చెప్పారు. కాలనీలో సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసులలో సిజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను



తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు., స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, సమస్యత్మక గ్రామాల, సరిహద్దు ప్రాంత వివరాలు, రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత ఎస్ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు



సంబంధించి అక్రమ రవాణా, సరఫరా, నిల్వ, సేవించే వారిపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని డిసిపి అధికారులకు సూచించారు. అనంతరం డిసిపి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ సుల్తానాబాద్ సీఐ జి సుబ్బారెడ్డి ఎస్ఐ దీకొండ రమేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఇమంపేట గ్రామంలో వైభవంగా శ్రీ అన్నపూర్ణ సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణ శంకుస్థాపన

**(తెలంగాణ పత్రిక నవంబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

ఇమంపేట గ్రామంలో ఎన్నో ఏళ్లుగా గ్రామస్థుల ఆకాంక్షగా ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. శాస్త్రోక్త పద్ధతుల్లో జరిగిన ఈ శంకుస్థాపన కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పాల్గొన్నారు. కొత్త దేవాలయం నిర్మాణం గ్రామ అభివృద్ధిలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు భావించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీటీసీ కిరణ్ , మాజీ సర్పంచ్ ఉపేందర్, బోయిల్ల రాంబాబు హాజరై శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు కలిసి దేవాలయ నిర్మాణం కోసం



కట్టుబడి పనిచేస్తామని భక్తిశ్రద్ధలతో ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ "రామలింగేశ్వర స్వామి మరియు అన్నపూర్ణ అమ్మవారి ఆశీర్వాదంతో ఇమంపేట గ్రామం మరింత అభివృద్ధి చెందాలి. దేవాలయం నిర్మాణం పూర్తయితే గ్రామానికి ఆధ్యాత్మిక వాతావరణం మరింత చేకూరుతుంది" అని అన్నారు.కార్యక్రమం మొత్తం భక్తి సంగీతంతో, మంగళ వాద్యాలతో సందడిగా సాగింది. గ్రామ ప్రజలందరి సహకారంతో దేవాలయ



నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లు కూడా వేగంగా జరుగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ శంకుస్థాపన మహోత్సవం ఇమంపేట గ్రామ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది

## మల్యాల అల్ఫోర్స్ ఎన్ ఎస్ వి. ఇ-టెక్నో స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం

**కొడిమ్యాల నవంబర్ 28.తెలంగాణ పత్రిక.**

జగిత్యాల జిల్లా మల్యాల ఎక్స్‌రోడ్లోని అల్ఫోర్స్ ఎన్ ఎస్ వి.ఇ-టెక్నో పాఠశాల పరిసరాల్లో ఫుడ్ ఫెస్టివల్‌ను పాఠశాల నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, చక్కటి ఆహారం విద్యార్థుల్లో జ్ఞాపకశక్తిని పెంపొందించి, విజయపథంలో నడిపించే ధైర్యాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. పాఠశాల పాఠ్య ప్రణాళికలో భాగంగా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అనివార్యంగా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. మంచి ఆహారం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు అర్థమయ్యేలా చేయాల్సిన



అవసరముందని అన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సందేశం పంపిన డా. నరేందర్ రెడ్డి, అవగాహన లేకపోవడం వల్ల నేటి పిల్లలు జంక్‌ఫుడ్‌కు ఎక్కువగా అలవాటు పడుతున్నారని, దాంతో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థులు ప్రతిరోజూ పండ్లు, పండ్లరసాలు తీసుకోవడం ద్వారా నిరోధకశక్తి పెంపొందుతుందని, ఆరోగ్యంగా ఉండగలరని



సూచించారు.వేడుకలలో భాగంగా పాఠశాల ప్రాంగణం పండ్ల సంబంధిత నమూనాలతో అందంగా అలంకరించి విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించారు. విద్యార్థులు ప్రదర్శించిన.వంటి నాటికలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటో కార్మిక నాయకుల ఆధ్వర్యంలో కేటీఆర్ చిత్రపటానికి పాలభిషేకం

వేములవాడ, నవంబర్,28, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ తెలంగాణ తల్లి వద్ద ఆటో యూనియన్ నాయకులు సయ్యద్ ఉమర్ ఆధ్వర్యంలో కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.రాజన్న సిరిసిల్ల వ్యాప్తంగా ఉన్నటువంటి 5000 ఆటో డ్రైవర్ల కు ఉచిత ప్రమాద బీమా 5లక్షల భీమా కు తన సొంత డబ్బులతో చేయిస్తున్నందుకు వేములవాడ పట్టణంలోని ఆటో కార్మిక నాయకులు మరియు డ్రైవర్లు హర్షం వ్యక్తం చేస్తూ కెటిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్,సిరిగిరి చందు జోగినీ శంకరులు వారికి మద్దతుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు వల్ల ఇప్పటివరకు 200 మంది ఆటో డ్రైవర్లు ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను అధికారంలోకి రావడానికి వాడుకుందని ఎలక్షన్ మేనిఫెస్టోలో ప్రతినెలా 1000 రూపాయలు చొప్పున ఆటో డ్రైవర్లకు జీతభత్యం ఇస్తామని చెప్పి మాట తప్పిందని విమర్శించారు.ఒక్కొక్క ఆటో డ్రైవర్ కి 24 వేల రూపాయలు రేవంత్ సర్కార్ బాకీ ఉందని విమర్శించారు.రెక్క ఆడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఆటో డ్రైవర్లు ఉన్నారని వాపోయారు పిల్లల చదువులకు రోజు పూట గడవడానికి ఇబ్బంది ఉందని ఫ్రీ బస్సు వల్ల రోజు రోజుకి అన్యాయానికి



గురవుతున్నామని ఉపాధి కోల్పోతున్నామని తమ బాధను ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోని ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు గతంలో ఆటో డ్రైవర్లకు రోడ్ టాక్స్ బిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిందని కొనియాడారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి అటో డైవర్లకు కూడా పార్టీ లకు అతీతంగా ఉచిత ప్రమాద బీమా నమోదు చేయిస్తామని తెలిపారు మా కుటుంబాలకు భరోసానిచ్చినటువంటి బీఆర్ఎస్ పార్టీకి,మాజీ మంత్రి కేటీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజద్ పాషా,మహ్మద్ రఫీ,ఎండి వకీల్,మేడిపల్లి రాజు,బోజ్జ సుకుమార్, జావీద్,మిఠాయి శంకరయ్య,బోడిగే దుర్గయ్య,పెంట రాజేష్, అలీ షేక్, అబ్జల్ పాషా రుద్రారం లింగయ్య,సుంకపాక దేవరాజు,నవీన్ సుంకపాక శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన

-మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్

-నూతన జిల్లా అధ్యక్షుడిగా తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,28 (తెలంగాణ పత్రిక):







నేడు టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులుగా తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా అభివృద్ధి, పార్టీ బలోపేతం, స్థానిక ఎన్నికల వ్యూహం, పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించినారు. పార్టీ క్రమశిక్షణకు అత్యధిక ప్రాధాన్యం,గ్రామ/వార్డు స్థాయి నాయకత్వ బలోపేతం,కార్యకర్తల ఐక్యత%–%వ్యవస్థీకరణ,యువతను పార్టీలో మరింత చేర్చుకునే వ్యూహాలు, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా తీసుకోవాల్సిన చర్యలు వంటి కీలక అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను అధిష్టానం గుర్తించి ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లాలోని 21 మండలాల్లో నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో, కలిసి మెలిసి పని చేయాలని, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలమైన స్థాయిలో నిలవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సమర్థకులు సత్తా చాటి, భారీ మెజారిటీతో విజయాలు సాధించాలి అని పిలుపునిచ్చారు.

# లోకమాత చల్లని చూపు ప్రజలపై ఉండాలి

-పోచమ్మ తల్లి ని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మన్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 28

ముల్లోకాలను ఏలే తల్లీ చల్లని చూపు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని,ఆ తల్లీ దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ ఆకాంక్షించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురానిపేటలో గల లోకమాత పోచమ్మ ఆలయంను మంత్రి లక్ష్మణ్ కుమార్ సందర్శించి అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు.ఈ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలకగా,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం అందజేశారు.ఆలయం సందర్శనకు వచ్చిన మంత్రి తో పాటు, ఇతర అతిథులను ఆలయ కమిటీ శాలువాలతో సత్కరించారు పూజల అనంతరం మంత్రి మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే తల్లీ లోకమాత పోచమ్మ,ఆ తల్లిని దర్శించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. గతంలో తాను డిసిసి అధ్యక్షునిగా ఎన్నిక అయ్యాక ఒకసారి,ధర్మపురి లక్ష్మి నర్సింహా స్వామి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఒకసారి,విప్ హొదాతో పాటు ప్రస్తుతం మంత్రి హోదాలో సైతం అమ్మవారి దర్శనం చేసుకున్నట్లు లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు, కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం పై అమ్మవారి చల్లని చూపు ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రిగా తనకు ఆశీర్వాదం అందించి, ప్రభుత్వం అమలు చెయ్యాల్సిన హామీల అమలుకు శక్తిని ఇవ్వాలని కోరారు. ఏ హొదాలో ఉన్న తనకు వీలైనప్పుడల్లా అమ్మవారిని దర్శించుకుంటానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో డిసిసి అధ్యక్షులు గాజేంగి నందయ్య,టిపిసిసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండ శంకర్,మున్సిపల్ మాజీ



చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రాజేష్, మాజీ కౌన్సిలర్ లు గాజుల లత మునిందర్, గుగ్గిళ్ల హరీష్, ప్రముఖ సామజిక సేవకులు గోపాల చారి, ఆర్టీఏ సభ్యులు కమటాల శ్రీనివాస్ ఆలయ కమిటీ బాధ్యులు గాజుల రాజేందర్,కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# విజయవంతంగా కంటి ఆపరేషన్ చేయించుకుని ములుగు చేరుకున్న ములుగు జిల్లా ప్రజలు

ఏటూరునాగారం(ములుగు) నవంబర్28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

భూక్య జంపన్న గారి ఆధ్వర్యంలో నిర్వహించిన 23వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం బుధవారం రోజున నిర్వహించగా ఆపరేషన్ నిమిత్తం శంకరా కంటి హాస్పిటల్ కు పంపించగా కంటి సమస్యతో బాధపడుతున్న వారిని ఆపరేషన్ విజయవంతంగా చేయించిన భూక్య జంపన్న గారు ఈరోజు ఆపరేషన్ చేయించుకున్న వారు ములుగు చేరుకున్నారు వారితో భూక్య జంపన్న వారి యోగక్షేమాలు తెలుసుకొని నెల రోజులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు అలాగే ఆపరేషన్ చేయించుకున్న ప్రజలు భూక్య జంపన్న కి నిండు మనసుతో ఆశీర్వదించారు. భూక్య జంపన్న గారి ఆధ్వర్యంలో ఇప్పటివరకు 23 విడతలుగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాలలో ఇప్పటివరకు 14680 మంది వివిధ గ్రామ ల మండలాల ప్రజలకు ఉచిత బీపీ, షుగర్,ఇతరేతర టెస్టులు చేయించడం జరిగింది అందులో డాక్టర్ల సలహా మేరకు అవసరం రీత్యా ఉచిత మందులు ఇవ్వడం జరిగింది .



ఇప్పటివరకు భూక్య జంపన్న ఆధ్వర్యంలో 2633 మంది పేద ప్రజలకు ఉచిత కంటి ఆపరేషన్ చేయించడం జరిగింది.

## గంగమ్మ వాగు వంతెనను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, నవంబర్ 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాశుక్రవారం రామారెడ్డి మండలం లోని గంగమ్మ బ్రిడ్జిని కలెక్టర్ సందర్శించారు. వంతెనకు అనుసంధానమయ్యే రహదారి భాగంలో ఏర్పడిన గుంతను పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. అధికారులు వంతెన భద్రత, రహదారి పునరుద్ధరణ చర్యలు తక్షణ మరమ్మతుల పై చర్చించి, సంబంధిత శాఖలను వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, రహదారి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా తక్షణం పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్శనలో ఆర్అండ్బీ విభాగం నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.మోహన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రవితేజ, అలాగే రామరెడ్డి మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ) పాల్గొన్నారు.

## “ దీక్షా దివాస్ వేదిక సిద్ధం “...!

-గండిమైసమ్మలో ఏర్పాట్లు తనిఖీ చేసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు





తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 28:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలో రేపు (శనివారం) జరగనున్న “దీక్షా దివాస్” కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లు సందర్శించి అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాల సాక్షిగా స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా బిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి మరీ పోరాడారని తెలంగాణ ప్రాంత ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. వేదిక, ప్రజల రాకపోకలు, భద్రతా చర్యలు, పార్కింగ్ తదితర అంశాలను నాయకులు పూర్తిగా పరిశీలించినట్లు వెల్లడించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఏర్పాట్లను మరింత వేగవంతం చేయాలన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజలో పాల్గొన్న శ్రీశైలం గౌడ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 28:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి శివాలయం గుడి దగ్గర ఆగం పాండు, షాపూర్ నగర్, సంజయ్ గాంధీ నగర్ లో కూన సంజయ్ గౌడ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ కి శ్రీ అయ్యప్ప స్వాములు భగవద్గీత పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నేమూరి రాములు గౌడ్, సత్యనారాయణ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్ , చెన్నారెడ్డి , షాకీర్ , గార్లతో పాటు అయ్యప్ప స్వాములు , భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మరో మారు సేవా కార్యక్రమాల్లో కందకట్ల సిద్దు రెడ్డి

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 28 తెలంగాణ పత్రిక.



చలికి గజగజ వణుకుతూ నగరంలోని ఫుట్ పాతులపైన జీవిస్తున్న ప్రజానీకానికి కంద కట్ల సిద్దు రెడ్డి మరోమారు చేయూతని అందించడానికి ముందుకు వచ్చారు. దాతృత ఫౌండేషన్ వారు సిద్ది రెడ్డిని సంప్రదించగా స్పందించి తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగా ఈసారి కూడా హైదరాబాద్ నగరం, నగర చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఉన్న పేదవారికి ఫుట్పాతులపై నివసించే పేదవారికి బ్లాంకెట్స్ ను పంపిణీ చేయ ఉద్దేశించారు గత తొమ్మిది సంవత్సరాల నుండి పేదవారికి దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈసారి కూడా దాతృత ఫౌండేషన్ తో పాటు ఇంకో 500 - 1000 వరకు బ్లాంకెట్స్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలని తమ చేతనైన సహాయంచేయాలనీ పేదవారికి దుప్పట్లు పంచే కార్యక్రమంలో పాల్గొని ఉన్నంతలో సహాయపడుతూ జీవించాలని సూచించారు.

## మహిళా భివృద్ధి శిశు సంక్షేమ శాఖ జగిత్యాల ఆధ్వర్యంలో బాల్యవివాహాలు భారత దేశం కోసం విద్యార్థులచే ప్రతిజ్ఞ

గొల్లపల్లి నవంబర్ 28తెలంగాణ పత్రిక



గొల్లపల్లి మండలంలోని రాపల్లి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ మరియు నందిపల్లి పంచాయతీ ఆవరణలో బాల్యవివాహాల నిరోధం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి పరిరక్షణ అధికారి పడాల సురేష్, జాన్సన్ బాల్యవివాహాల నిరోధక చట్టం%-%2006, పోక్సో చట్టం%-%2012, మత్తు పదార్థాలు %డ% మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాల నిరోధక చట్టం%-%2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి, 21 సంవత్సరాల లోపు అబ్బాయికి వివాహం జరిపితే అది చట్టరీత్యా నేరం అని తెలిపారు. బాల్యవివాహాల వల్ల పిల్లల శారీరక%-%మానసిక ఎదుగుదలకు తీవ్ర సమస్యలు ఏర్పడుతాయని చెప్పారు. అత్యవసర సహాయం కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 మరియు పోలీస్ 100 సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని, అనవసర ప్రలోభాలకు లోనుకాకుండా క్రమశిక్షణతో జీవించి తమ ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని ప్రేరేపించారు. కూడా, "బాల్యవివాహాలు లేని భారత దేశం" కోసం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి కార్యదర్శులు మహేష్ ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ క్రిష్ణయ్య వర్ధంతి ని డిసెంబర్ 1 న గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి

హుస్నాబాద్ నవంబర్ . తెలంగాణ పత్రిక.28



తెలంగాణ ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన లో అమరులైన అమరవీరులకు జోహార్లు తెలియచేస్తూ ఉద్యమంలో పోలీస్ క్రిష్టయ్య ముదిరాజ్ పోలీస్ వృత్తిలో (కానిస్టేబుల్) ఉద్యోగిగా ఉన్నప్పటికీ నా భావితరాలు బాగుండాలంటే, విద్యా, ఉద్యోగం,ఉపాధి రంగాలలో పేద ప్రజలు బాగుండాలంటే తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలని ఉద్యోగస్థులు కూడా ఉద్యమం లో మరింత ఉద్వేగం,ఉత్సాహంతో పాలుపంచుకోవాలని పిలుపునిస్తూ జై తెలంగాణ నినాదం తో సెల్ టవర్ పైకెక్కి తన సర్వీస్ రివాల్వర్ తో పాయింట్ బ్లాంకు లో కాల్చుకుని రాష్ట్రం కోసం తన ఉన్నత భవిష్యత్తును, భార్య పిల్లలను వదిలి ప్రాణ బలిదానం చేసుకోవడం జరిగినది. కావున ఆయన మరణానికి గుర్తింపు నిస్తూ ట్యాంక్ బండ్ పై క్రిష్టయ్య విగ్రహాన్ని నెలకొల్పాలని కోరుతున్నామని కెసిఆర్ క్రిష్టయ్య ముదిరాజ్ కుటుంబానికి అండగా నిలిచారాని, నేటి ప్రభుత్వం కూడా అండగా నిలవాలని అన్నారు ముదిరాజ్ జాతి లో పుట్టి పేదలకొరకు, జాతి కొరకు, దేశ సేవ కొరకు అమరులైన ప్రతీ ఒక్కరి ని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావం నుండి కూడా వారి చరిత్రలను,వెలికి తీస్తూ వారికి నివాళిలర్పించడమే కాదు వారి ఆశయాల సాధన కొరకు అను నిత్యం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు

## చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ వెల్ఫేర్ అవగాహన సదస్సులు

గొల్లపల్లి నవంబర్ 28 తెలంగాణ పత్రిక



గొల్లపల్లి మండల కేంద్రంలో చెందోలి భీమ్ రాజుపల్లి ఆత్మకూర్ లో పాఠశాలలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ వెల్ఫేర్ భాగంగా సిడిపిఓ వీరలక్ష్మి మహిళా సాధికారత కేంద్రం స్వప్న, గౌతమి, హేమశ్రీ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు తల్లులకు,కిశోర బాలికలకు బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాల గురించి బాల్య వివాహాలు చేసుకున్నట్లయితే ఎలాంటి శిక్షలు పడతాయని తెలియజేశారు అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్100, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181, జాతీయ అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్ 112, అత్యవసర వైద్య హెల్ప్ లైన్ నెంబర్108, ఆపదలో ఉన్న అమ్మాయి హెల్ప్ లైన్ నెంబర్ 8712670783,సైబర్ నేరాలు హెల్ప్ లైన్ నెంబర్ 1930 దివ్యాంగుల హెల్ప్ లైన్ నెంబర్ 155326, వృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్ 14567 లా గురించి అవగాహన కల్పించారు బాల్య వివాహాలు జరగకుండా ఉండేందుకు ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత సిబ్బంది స్వప్న,గౌతమి,హేమశ్రీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సూపర్వైజర్ జానకి తల్లులు కిశోర బాలికలు అంగన్వాడీ టీచర్స్ , ఏఎ న్ఎం కార్యదర్శి విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలను ఏర్పాటు చేశారు

## వరదల కారణంగా దెబ్బతిన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది

-ముఖ్యమంత్రి క్షేత్ర స్థాయి పర్యటన చేశారు.
-ఇచ్చిన హామీల ప్రకారం వరద బాధిత కుటుంబాలకు సహాయం అందిస్తున్నాం.

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 28





నవంబర్ నెలలో వచ్చిన అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయక చర్యలలో భాగంగా ఈ రోజు హనుమకొండ మరియు కాజీపేట మండలలో సంబదించిన వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కల్పించిన రేషన్ ని ఈ రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి బాధిత కుటుంబాలకు అందజేశారు. రెండు మండలాలకు గాను మొత్తం 57 వ డివిజన్ వాజ్ పేయ్ కాలనీలో మరియు 49 డివిజన్ లోటస్ కాలనీల్లో పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమ అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలతో నగరంలో చాలా చోట్ల ఆర్థిక నష్టం వాటిల్లిందని వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలను మరుసటి రోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు సంబధిత మంత్రులు, అధికారులు పర్యటన చేసి జరిగిన నష్టాన్ని అంచనావేసి వరద సహాయం కింద రూ 15000 ప్రకటించారని గుర్తు చేశారు. బాదిత కుటుంబాలకు చెందిన బ్యాంకు ఖాతాల నెంబర్లు తప్పుగా ఇవ్వడం కారణంగా ఆలస్యం అయిందని ఒక్కొక్కటిగా బ్యాంకు ఖాతాలో నగదు బదిలీ సోమవారం నాటికి పూర్తి అవుతుందని తెలిపారు. 2440 మందికి నష్ట పరిహారంగా రూ. 3.76 కోట్లు రూపాయలను 504 క్వింటాళ్ల రేషన్ బియ్యం అందించామని తెలిపారు.గతంలో వరదలు వస్తే పోటోలకు పోస్ ఇచ్చిన పరిస్థితులే తప్ప ఒక్క రూపాయి అందించిన దాఖలాలు లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కథలాపూర్ మండల కేంద్రంలో ప్రెస్ మీట్

కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 28



జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పాత్రికేయ మిత్రులతో సమావేశం ఏర్పాటు చేసిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుల ఊబిలోమునిగిపోయమనీ మాట్లాడిన సీఎం రేవంత్ మరి గ్రామాలను ఎలా అభివృద్ధి చేస్తాడో చెప్పాలి.రెండు సంవత్సరాల తరువాత స్థానిక సంస్థలకు మోక్షం ఖజానాలో పైసల్ లేవని చెప్పిన సీఎం రేవంత్..మరి గ్రామాలను అభివృద్ధి ఎట్లా చేస్తాడో చెప్పాలి. పైసల్ లేవని సెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ఎట్లా చేస్తది...
కేంద్రం నుండి వచ్చే నిధుల ద్వారానే గ్రామాల అభివృద్ధి.. బండి సంజయ్ ప్రతిధులను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధి ఖాయం .బీజేపీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి... ఫండ్స్ తెచ్చి పల్లెలు అభివృద్ధి చేసే బధ్యాత బండి సంజయ్ ది. .గ్రామాల అభివృద్ధి కేంద్రం ఇస్తున్న నిధులతోనే సాధ్యమనే విషయాన్ని ప్రజలు గమనించాలి. కథలాపూర్ మండలానికి ఇప్పటి వరకు రూ. 1.30 కోట్ల ( %చీ=జు+ూ% )నిధులు మంజూరు చేసిన ఘనత కేంద్ర మంత్రి బండి సంజయ్ ది. మండలంలో 5 బోర్లను ఎంపీ ల్యాండ్ ద్వారా ఏయించం.మండలంలోనీ వివిధ గ్రామాలకు సుమారు 30 లక్షలను కమిన్యూటీ హల్స్ కు మంజూరు చేసారు. .పదో తరగతి విద్యార్థులకు పరీక్ష పీజులను చెల్లించడానికి ముందుకొచ్చిన బండి సంజయ్. ఏకగ్రీవం అయ్యే పంచాయతీలకు రూ. 10 లక్షలను బండి సంజయ్ ఇవ్వడానికి ముందుకొచ్చారు. పండ్స్ లేని స్థానిక ఎమ్మెల్యే పల్లెలను అభివృద్ధి ఏం జెస్తాడు . బండి సంజయ్ ప్రతినిధులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్,మండల అధ్యక్షులు మల్యాల మారుతి,జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్రావు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ,కథలాపూర్ మహేష్,గాందారి శ్రీనివాస్,నరెడ్లరవి, అల్గొట్ ప్రమోద్,ఆరే శివ,మల్యాల శ్రీనివాస్,వీరేందర్,రాజేష్,సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ ఉద్యమ పోరాటం తరతరాలకి స్ఫూర్తి మాజీ ఎంపీ నామ

-ఉద్యమానికి కొత్త దిశ ఇచ్చిన మహోన్నత ఘట్టం దీక్ష దివస్ మాజీ ఎంపీ నామ
-తెలంగాణ ఆవిర్భావానికి స్ఫూర్తి మూలం కేసీఆర్ దీక్ష దివస్ మాజీ ఎంపీ నామ
-తెలంగాణ బిల్లు కు తొలి ఓటు వేసే అదృష్టం నాకు దక్కింది - మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక నవంబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన దీక్ష దివస్ ఉద్యమం ఈ తరం మాత్రమే కాదు, రాబోయే తరాలు కూడా స్మరించుకోవాల్సిన బాధ్యత ఉందని, ఉద్యమానికి కొత్త దిశ ఇచ్చిన మహోన్నత ఘట్టం దీక్ష దివస్ అని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర సాధన ధ్యేయంతో ఆమరణ నిరాహార దీక్షకు దిగిన కేసిఆర్, "తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో" అంటూ నినాదంతో 29 నవంబర్ కేసీఆర్ చేపట్టిన దీక్ష దివస్, రాష్ట్ర ప్రజల కలల్ని నిజం చేసిన ప్రజా పోరాట దినంగా నిలిచిపోయిందన్నారు. దశాబ్దాలుగా అందని తెలంగాణ స్వప్నానికి కేసీఆర్ చూపిన అహింసాయుత పోరాట మార్గం తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా అడుగులు వేసిందన్నారు. నిరాహార దీక్షతో కేసీఆర్ ప్రాణాలను పణంగా పెట్టి పోరాటాన్ని ముందుకు నడిపారనే విషయాన్ని ఆయన మరోసారి గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో రాత్రింబవళ్లు నాడు పోరాడిన తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు, అమరులు త్యాగాలు ఎన్నటికీ మరువలేమన్నారు. నేటి తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం, ప్రజల గౌరవ జీవనం అన్నీ ఉద్యమ ఫలితమేనని ఆయన అన్నారు. నేడు తెలంగాణను కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని, గతంలో ఎలా పోరాడామో నేడు కూడా అదే స్ఫూర్తి కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు. దీక్ష దినోత్సవం సందర్భంగా ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త ఉద్యమ చరిత్రను గుర్తుచేసుకుని, ప్రజల మధ్యకు వెళ్లి దీక్ష ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. కేసీఆర్ స్ఫూర్తి, కేటీఆర్ నాయకత్వం, ఉద్యమ నాయకుల శ్రమ ఇవన్నీ కలిసి తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్తాయని నామ విశ్వాసం వ్యక్తం చేశారు. 15వ లోక్‌సభలో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినపుడు తాను ఎంపీగా ఉండి తెలంగాణ బిడ్డగా ఆ బిల్లు పై తొలి ఓటు వేసానన్నారు. దీక్ష దివస్ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జరిగే కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా & అర్డర్



(తెలంగాణ పత్రిక నవంబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ సెంటర్ ను అదనపు డిసిపి (లా%�డ%అర్డర్) ప్రసాద్ రావు సందర్శించారు. రఘునాధపాలెం, కోయచిలక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## హాస్టల్స్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 28

వరంగల్ మహా నగర పరిధిలో ప్రైవేట్ పాఠశాలల్లో అనుమతి లేకుండా హాస్టల్స్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్కి వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు వినతిపత్రం అందజేశారు. వరంగల్ నగర పరిధిలో విద్యారంగ బలోపేతానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలని కమిషనర్ను నేతలు కోరారు.

# లిపంచాయతీ ఎన్నికలపై ప్రజలకు అవగాహన: ఏసీపీ రూరల్

(తెలంగాణ పత్రిక నవంబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా పోలీసులకు సహకరించాలని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ముదిగొండ గ్రామ ప్రజలతో మమేకమై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అండగా ఉంటుందని, ప్రజా రక్షణ, భద్రత పోలీసుల లక్ష్యమని అన్నారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే 135వర్ధంతి వేడుకలు

-మహాత్మ జ్యోతిబాపూలే కి భారతరత్న ప్రకటించాలి

-.బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 28:(తెలంగాణ పత్రిక):-

సంఘసంస్కర్త బడుగుల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతి సందర్భంగా ఓయు లోని పులే అంబేద్కర్ స్టడీ సెంటర్లో ఆయన విగ్రహానికి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ మహారాష్ట్రలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన జ్యోతిబాపూలే వర్ణ వ్యవస్థలో అణగారిన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను స్వయంగా చూసి వారి ఎదుగుదలకు విద్య సరైన ఆయుధమని భావించి పాఠశాలలు నెలకొల్పారని, స్త్రీ విద్యను ప్రోత్సహించారని, బాల్య వివాహాలను వ్యతిరేకించి, వితంతు పునర్వివాహానికి నాంది పలికారని అన్నారు. స్వయంగా పూలే అతని భార్య సావిత్రిబాయి పూలేకు పాఠాలు నేర్పించి పూణేలో అణగారిన వర్గాల బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలను నెలకొల్పారని అన్ని వర్గాల వారికి విద్య, ఉపాధి, రాజకీయాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారని, సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసి అణగారిన నిమ్న వర్గాల వారిని అక్కున చేసుకున్నారని పూలే దంపతులు వారి జీవితాన్ని నిమ్న వర్గాల వారికే అంకితం చేశారని అన్నారు. జ్యోతిబాపూలే కి భారతరత్న ప్రకటించాలని లింగం గౌడ్ కేంద్ర ప్రభుత్వం ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంచాల సతీష్, తెలంగాణ స్టేట్ పొలిటికల్ జేఏసీ చైర్మన్ వలిగొండ నరసింహ, తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్, టీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు రవికిరణ్, బండి నరేష్, ఎంఎస్ఎఫ్ కోఆర్డినేటర్ బుర్ర శాంతి కుమార్, బీసీ జేఏసీ కాంపాటి వెంకట్, హరీష్, దూడ వంశీ, రామంజి, బోనాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# కవిత ఆరోపణలు అర్ధ రహితం : మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 28, తెలంగాణ పత్రిక

బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో కాళేశ్వరం నీళ్లు రాలేదని ఎమ్మెల్సీ కవిత మాట్లాడిన వ్యాఖ్యలు అర్థ రహితం అని బీ ఆర్ ఎస్ మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.. కవిత ఆరోపణలను కొట్టిపారేశారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోనే కాళేశ్వరము నీళ్లను నిజామాబాద్ జిల్లాలోని ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ లోకి కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్ట్ లోకి తీసుకవచ్చి నింపామని చెప్పుకొచ్చారు. నిజామాబాద్ జిల్లాలోని ఎస్సారెస్పీ ప్రాజెక్టు లోకి పై నుండి నీరు రాకపోతే కాళేశ్వరం నీళ్లను క్రింది నుండి తీసుకువచ్చి ఎస్సారెస్పీ నింపే కార్యక్రమం పునరుజ్జీవం ప్రాజెక్టు దాదాపు 1900 కోట్లతో బీఆరెస్ ప్రభుత్వం హాయంలోనే పూర్తి చేసి ఎస్సారెస్పీ లోకి కింద నుండి రివర్స్ పంపింగ్ చేసి వరద కాలువ ద్వారా నీళ్లు తెచ్చామని వివరించారు.. ఆ దృశ్యం జిల్లా ప్రజలు చూశారని గుర్తు చేశారు.. తర్వాత వర్షాలు బాగా పడటం వల్ల మళ్ళీ ఆ అవసరం రాలేదనీ అన్నారు. కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి మంజీరా నుండి నీళ్లు రాకపోతే కాళేశ్వరం నీళ్లను కేసీఆర్ కట్టిన కొండపోచమ్మ సాగర్ నుండి హల్దీ వాగు ద్వారా నిజాం సాగర్ ప్రాజెక్టులోకి తీసుకొచ్చామని చెప్పారు.. స్వయంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దగ్గరుండి కొండ పోచమ్మ సాగర్ దగ్గర గేట్లు ఎత్తారని గుర్తు చేశారు. ఇక్కడ కూడా తర్వాత వర్షాలు బాగా పడటం వల్ల ఆ అవసరం రాలేదనీ వివరించారు. ప్యాకేజ్ 21 పనులు బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే 70 శాతం పూర్తయినాయన్నారు. ప్యాకేజ్ 21 లో బినోల దగ్గర హెడ్ వర్క్స్, సొరంగ మార్గం, సారంగాపూర్ పంప్ హౌస్, మెంట్రాజ్ పల్లి పంప్ హౌస్ పూర్తయి....21 ఏ లో మెయిన్ పైప్ లైన్ కూడా పూర్తయి కప్పల వాగు, పెద్దవాగుల్లో కాళేశ్వరం నీళ్లు పోయించామని అన్నారు. అది అక్కడి రైతులందరు కళ్ళారా చూశారని వ్యాఖ్యానించారు. మొన్నటి సీజన్ లో నీళ్లు కావాలని భీంగల్ రైతులు అడిగితే ఈ ప్రభుత్వం ఇవ్వలేదని ఆరోపించారు. 21 బీ లో సొరంగ మార్గం, మంచిప్ప పంప్ హౌస్, 70% మెయిన్ పైప్ లైన్ పనులు బీ ఆర్ ఎస్ హయాంలోనే పూర్తయినాయని స్పష్టం చేశారు. ప్యాకేజి 22 ప్రాజెక్ట్ బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోనే మంజూరు అయ్యి పనులు కూడా మొదలైనాయి కాని కొండేం చెరువు భూసేకరణ వివాదంలో పడటం మూలంగా కొంత కాలం పాటు పనులు నిలిచిపోయాయని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే కొద్ది ముందు ఈ వివాదం పరిష్కారం అయ్యిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ప్యాకేజ్ 21 ప్యాకెజ్ 22 పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని విమర్శించారు. మిగిలిన పనులు తొందరగా పూర్తి చేయాలని ఈ ప్రభుత్వాన్ని అసెంబ్లీ ద్వారా ఎన్నో సార్లు డిమాండ్ చేశానని అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్యాకేజ్ పనులు ఇంకా మొదలు పెట్టడం లేదని విమర్శించారు.. వాస్తవాలు ఇలా ఉంటే ఎమ్మెల్సీ కవిత మిగిలి ఉన్న కొద్దీ పనులు పూర్తి చేయకుండా అలసత్వం వహిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నిలదీయాల్సింది పోయి గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడం అర్థ రహితం అని ఎంతవరకు సబబో అని ప్రశ్నించారు. మాపై నిందలు వేయడం ఎవరి లాభం కోసం చేస్తున్నారో కవిత ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు..




# ఎస్‌జీఫ్ తెలంగాణ రాష్ట్ర చెస్ జట్టుకు మేనేజర్‌గా రాజామల్లయ్య నియామకం

కోడిమ్యాల నవంబర్ 28. తెలంగాణ పత్రిక.

69.వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ) జాతీయ క్రీడల్లో పాల్గొంటున్న తెలంగాణ రాష్ట్ర చెస్ జట్టుకు మేనేజర్‌గా బూట్ల రాజామల్లయ్యను నియమిస్తూ, రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి డా. ఏ. ఉషారాణి ఉత్తర్వులు జారీ చేశారు.త్రిపుర రాజధాని అగర్తాలలో ఈ నెల 27 నుంచి 30 వరకు జరుగుతున్న 69వ ఎస్జీఫ్ జాతీయ చెస్ క్రీడల్లో పాల్గొంటున్న తెలంగాణ బాలికల జట్టుకు మేనేజర్‌గా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాజామల్లయ్య ఎంపికయ్యారు.అగర్తాలో జాతీయ చెస్ పోటీలను త్రిపుర రాష్ట్ర యువజన సేవలు.క్రీడాశాఖ మంత్రి టింకు రాయ్ గురువారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభించారు. అదే రోజు రాత్రి 8 గంటలకు నిర్వహించిన మొదటి రౌండ్ మ్యాచ్‌లలో తెలంగాణ జట్లు అద్భుత విజయాలు సాధించాయని రాజామల్లయ్య తెలిపారు.బాలికల విభాగంలో ఉత్తరప్రదేశ్‌పై 4-0, బాలుర విభాగంలో ఒడిశాపై 3-1 తేడాతో తెలంగాణ జట్లు ఘనవిజయం సాధించాయి.తన నియామకానికి ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ఎస్జీఫ్ కార్యదర్శి డా. ఉషారాణికి రాజామల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ పోటీల్లో పాల్గొనడానికి సహకరించిన జగిత్యాల జిల్లా డీఈవో కె. రాము నాయక్, ఎస్జీఫ్ జిల్లా కార్యదర్శి టి. చక్రధర్‌రావుకూ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ బాలికల జట్టు తప్పకుండా జాతీయ చెస్ చాంపియన్‌గా నిలుస్తుందనే నమ్మకం వ్యక్తం చేసిన రాజామల్లయ్యను, ఈ సందర్భంగా కొడిమ్యాల మండల ఎంఈఓ ఏ. శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ. విజయేంద్ర, ఉపాధ్యాయ బృందం తదితరులు అభినందించారు.








GOVERNMENT OF TELANGANA STATE
Education Department

From,
A. Usha Rani
Secretary,
School Games Federation of Telangana State
O/o Director of School Education Telangana
Saifabad, Hyderabad

To
The Principal / Head Master
ZPHS (GIRLS) KODIMIAL,
JAGTIAL DISTRICT

Rc.No. 4 /SGFTS/2025-26, Dated 26-11-2025

Sir,

Sub: SGFTS- Appointment of Coach / Manager / Head of the Delegation for the event of 69th S.G.F.I. Chess U/17 Yrs. (Boys & Girls) National Championship to be held at Agartala, Tripura from 27-11-2025 to 30-11-2025 - Orders - Reg.

Ref: 1. Rc.No.4/SGFTS/2012-13,dated 27-06-2025 of DSE,T.S., Hyderabad
2. F.No. SGFI/AGM/2025-202.6 dated 13-05-2025 of BhagwatSingh, Member, Executive Committee, 1622/ SGFI

.....

With reference to the subject cited above I am to inform you that the 69th S.G.F.I. Chess U/17 Yrs (Boys & Girls) National Championship for the year 2025-2026 to be held at Agartala, Tripura from 27-11-2025 to 30-11-2025. The following P.E.'s / R.I.P.E.'s / Lecturer in Physical Education's / Physical Director's / School Assistant (Physical Education)'s / P.E.T.'s are appointed as Coach / Manager / Head of the Delegation for the above discipline for Nationals.

| Sl.No. | Name and Designation | Deputed as | Working Address |
| --- | --- | --- | --- |
| 1. | V. Mattaiah P.D. | U/17 Yrs. (B & G) Coach | ZPHS, Koyalagudem, Choutuppal, Yadadri Bhuvanagiri 9989161345 |
| 2. | B. Rajamallaiah P.D. | U/17 Yrs. (B & G) Manager | ZPHS (Girls), Kodimal, Jagityal |

Hence I request the Principal / H.M / Head of the institution to relieve in the afternoon of 22-11-2025 with instructions to report Shri Chakradhar Rao, Organizing Secretary, U/14, 17 Yrs. S.G.F., Jagityal District (Cell No. 9441622961) at 10:00 A.M. on 23-11-2025. For further information contact to A. Usha Rani, Secretary, School Games Federation of T.S., O/o Director of School Education, Telangana, Hyderabad Cell No. 9246987778.

Yours Faithfully,

Secretary
School Games Federation of T.S.
O/o D.S.E., T.S., Hyderabad

Copy Submitted to the Commissioner, Intermediate Education, Nampally, Hyd.
Copy to the Concerned R.J.D.S.E.
Copy to the D.E.O's / DIEO's concerned District.
Copy to the Organizing Secretary of Concerned District.
Copy to the individual.

realme 9 Pro+
Husnabad | 2025.11.22 18:46

# సర్పంచ్ ఎన్నికలకు సిద్ధం

## గుమ్మడిదలలో బీఆర్ఎస్ ముఖ్య సమావేశం

పటాన్‌చేరు నియోజకవర్గం నవంబర్ 28 తెలంగాణ పత్రిక



గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో రాబోయే సర్పంచ్ ఎన్నికలను పురస్కరించుకుని శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కీలక సమావేశం జరిగింది. సమావేశానికి పటాన్‌చేరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, గుమ్మడిదల ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి, జిన్నారం వెంకటేష్ గౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక, గ్రామ స్థాయి పార్టీ బలపరిచే చర్యలు, ఎన్నికల వ్యూహాలపై నాయకులు చర్చించారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తూ, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ విజయం దిశగా ఇప్పటి నుంచే చర్యలు చేపట్టాలని, కార్యాచరణలో ఏకగ్రీవత అవసరమని నాయకులు అన్నారు.

# నాగేశ్వరావు కు జాతీయ స్థాయిలో అవార్డు అభినందనీయం

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 28:(తెలంగాణ పత్రిక):-



ఫోటో పత్రిక ఎడిటర్, సీనియర్ ఫోటో జర్నలిస్ట్ పుట్ల నాగేశ్వరరావుకు జాతీయ స్థాయిలో అవార్డు రావడం అరుదైన గౌరవమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 204 ఏ వైస్ గవర్నర్ మేడం నాగేశ్వరావు, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు అన్నారు. జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా నేషనల్ జర్నలిస్ట్ వెల్ఫేర్ బోర్డ్ ఒడిశా భువనేశ్వర్ లో నాగేశ్వరావు జాతీయస్థాయి పురస్కారం అందుకున్నారు. ఈ నేపథ్యంలోస్థానిక వాసవి క్లబ్ కార్యాలయంలోశుక్రవారంపుట్ల నాగేశ్వరరావును శాలువా, మెమోంటోలతో వాసవిక్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నాగేశ్వరావు జర్నలిస్టు రంగంలో ఆయన చేసిన కృషికి తగిన గుర్తింపు అభించినట్లు అయిందన్నారు. ఈ అవార్డుతో నాగేశ్వరరావు కు మరింత భాధ్యత పెరిందని, భవిష్యత్తులో ఇదే ఉత్సాహంతో పనిచేసి మరెన్నో అవార్డులు పొందాలని కోరారు. ఏరంగంలో నైనా కష్టపడితే నీ గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. నాగేశ్వరావు పేపర్ బాయ్ స్థాయి నుండి ఫోటో జర్నలిస్ట్ స్థాయికి ఎదగడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ వ్యవస్థాపక అధ్

# శ్రీ చైతన్య పాఠశాల లో ఎన్నికల సందడి

-విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు విద్యార్థులు నేర్చుకోవాలి

వెల్గటూర్ నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)







వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల లో విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించారు, ఈ ఎన్నికలలో అబ్బాయిల నుండి 4 గురు పోటీ చేయగా పి.అక్షిత కుమార్, అమ్మాయిల నుండి 8 మంది పోటీ చేయగా ఎ . వర్షిత విజయం సాధించారు. ఇరువురికి రిటర్నింగ్ ఆఫీసర్ గా బాధ్యతలు నిర్వహించిన మమత విజయం సాధించిన విద్యార్థులకు హెడ్ బాయ్, హెడ్ గర్ల్ కి పుష్పగుచ్చం అందించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ మన పాఠశాలలో మాట్లాడుతూ ప్రతి పండుగ కు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పిల్లలకు ఎన్నికలపై అవగాహన కల్పించాలని ఎలక్షన్ ను గత రెండు సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ. జ్యోతి, రాజేష్, సమత, వనజ, ఆండాళ్, రజిత, కళ్యాణి, సంధ్య, మల్లీశ్వరి, రజిత, అంజలి, మంజు భార్గవి, నవ్య, అనూష, సాహితి, శిరీష, కార్తిక, స్వప్న, సువర్ణ, శిరీష, మానస ,అనిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ విస్తృత సమావేశాలను జయప్రదం చేయండి

ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 28:



30వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్)జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు కల్లూరు నందు జరుగుచున్నాయని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.మధ్యాహ్న భోజన విరామ సమయంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏన్కూర్ పాఠశాలలో జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు లక్ష్మా చేతులపై విస్తృత సమావేశాల గోడ పత్రికలను (పోస్టర్లను), కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విస్తృత సమావేశాలకు ముఖ్య అతిథులుగా సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూల వెంకట్,రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గా భవానీ తదితరులు హాజరవుతారని తెలియజేశారు. సమావేశంలో విద్యారంగం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని, కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బానోతు రామచంద్, మూడ్.పుల్లయ్య, ఉపాధ్యక్షులు వి.శ్రీదేవి, జె.పుల్లయ్య, యుటిఎఫ్ నాయకులు శంకర్రావు, ఎం. నాగేశ్వరరావు, వర్జీనియా, హతీరామ్, శ్రీధర్, రవి కిరణ్, చంద్ర ప్రకాష్, శ్యాం కుమార్, భీమ్ సింగ్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న నామినేషన్ల పర్వం






వాంకిడి, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ లో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రంలో రెండు రోజులుగా నామినేషన్ల స్వీకరణ కొనసాగుతోంది. ఈ రెండురోజుల్లో సర్పంచ్ పదవికి నలుగురు, 14 వార్డులకు గాను ముగ్గురు వార్డ్ సభ్య అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్టు రిటర్నింగ్ అధికారి ఆత్మరాం తెలిపారు. ఏఆర్ఓ వెంకటయ్యతో కలిసి పరిస్థితులను పరిశీలించిన ఆయన, నామినేషన్ పత్రాల్లో ఎలాంటి ఖాళీలు లేకుండా అన్ని వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని అభ్యర్థులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## విద్యార్థినిల భద్రతపై విద్యసంస్థలలో ప్రత్యేక అవగాహన

-జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 28




జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ బృందం ప్రతి రోజు జిల్లా పరిధిలో ఉన్న విద్య సంస్థలు సంప్రదిస్తూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ర్యాగింగ్ ఇవిటీజింగ్ పోక్సో షీ టీమ్స్ మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగానే మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను శుక్రవారం రోజున సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించి వేధింపులకు గురైన వెంటనే 87126 56425 షీ టీమ్ కి ఫిర్యాదు చేయాలని,ఇటువంటి సంఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, పిర్యాదు చేసినవారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో షీటీమ్ ఏ ఎస్ ఐ ప్రమీల వీరయ్య సిబ్బంది శ్రీలత ప్రియాంక శ్రీనివాస్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ముసాయిదా విత్తన బిల్లుపై కలెక్టర్ ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ





విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 28, తెలంగాణ పత్రిక

వ్యవసాయ శాఖ ద్వారా రూపొందించిన ముసాయిదా విత్తన బిల్లు 2025 పై అభిప్రాయ సేకరణ జరిపారు.. నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ లో వ్యవసాయ అధికారులతో పాటు రైతు ప్రతినిధులు, విత్తన డీలర్లు, కంపెనీలు, విత్తన ఉత్పత్తిదారులతో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ముసాయిదా విత్తన బిల్లులోని అంశాలపై చర్చించి వారి అభిప్రాయాలను సేకరించారు. ముసాయిదా బిల్లులో పొందుపర్చిన నాసిరకం విత్తనాల కారణంగా పంట ఉత్పత్తి, విక్రయ దశలో రైతులకు నష్టం కలిగితే నిర్ణీత కాల పరిమితితో రైతులకు చట్టబద్దంగా నష్ట పరిహారం అందించేలా నిబంధనలపై చర్చించారు. విత్తన ఉత్పత్తి కార్యకలాపాలకు సంబంధించి స్పష్టమైన, సమర్ధవంతమైన నియంత్రణ వ్యవస్థను బిల్లులో చేర్చడం, పత్తి, వరి, పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, కూరగాయలు తదితర విత్తనాల ఉత్పత్తి, విక్రయ ధరల నియంత్రణ కోసం నిబంధనలు, విత్తన విక్రయదారుల లైసెన్సింగ్ వ్యవస్థ, మార్గదర్శకాలు, సీడ్ టెస్టింగ్, విత్తనాల దిగుమతి, విత్తన ప్రాసెసింగ్ యూనిట్ల నియంత్రణలో ఉన్న లోపాల సవరణ తదితర అంశాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు. ముసాయిదా విత్తన బిల్లుపై సేకరించిన అభిప్రాయాలను ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు..

## పోలీసులకు బ్లాంకెట్స్ టి షర్ట్స్ అందించిన సీపీ

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 28, తెలంగాణ పత్రిక




నిజామాబాదులోని ఎ.ఆర్, సివిల్ పోలీస్ సిబ్బందికి పోలీసు కమిషనర్ ఉలెన్ బ్లాంకెట్స్ టీ షర్ట్స్ లు ప్రధానం చేశారు.. చలికాలంలో విధుల నిర్వహణలో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ చలికాలం వల్ల ప్రతి ఒక్కరు ఈ ఉలెన్ బ్లాంకెట్స్ లు సద్వినియోగం చేసుకోవాలని విధి నిర్వహణలో కూడా క్యారీ చేసి అవసర నిమిత్తం ఉపయోగించుకోవాలని తెలియజేశారు.. ఏ ఆర్ అదనపు డి. సి. పి రామ్ చందర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తిరుపతి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేసిన పర్చూరి నాగేంద్ర

తెలంగాణ దినపత్రిక :నవంబర్ 28. బోధన్ మండలం :



బోధన్ మండలం భవానిపేట్ గ్రామ సర్పంచ్ మహిళ అభ్యర్థిగా పర్చూరి నాగేంద్ర ఊరేగింపులతో సంగం గ్రామపంచాయతీ చేరుకొని ఎన్నికల అధికారికి తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.ఈ సందర్భంగా పర్చూరి నాగేంద్ర మాట్లాడారు. భవానిపేట్ గ్రామ ప్రజలు తమను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పారదర్శకంగా పరిపాలన లక్ష్యంగా పనిచేస్తామని అభ్యర్థి తెలిపారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను గ్రామ అభివృద్ధికి దోహదపడేలా కృషి చేస్తానని, ప్రజల ఆశలను వమ్ము చేయకుండా..గ్రామ పెద్దల సహకారంతో గ్రామ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానన్నారు

## ఎన్నికల విధులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి

-సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు

-ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకోవాలి

-ప్రసార మాధ్యమాల ప్రకటనలపై నిఘా పెట్టాలి







(తెలంగాణ పత్రిక నవంబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పంచాయతీ ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ ను పరిశీలించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖమ్మం, నవంబర్ -28 ఎన్నికల విధులను అధికారులు ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు అన్నారు.సాధారణ ఎన్నికల పరిశీలకులు, పంచాయతీ ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, ఎంసిఎంసి సెల్, మీడియా సెంటర్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల కమీషన్ ఎన్నికల ప్రవర్తన నియమావళిని, నిబంధనలను రూపొందించిందని వాటిని నిష్పక్షపాతంగా అమలు చేయడం మన కర్తవ్యమని అన్నారు. 1077 టోల్ ఫ్రీ నెంబర్, సామాజిక మాధ్యమాలలో, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే క్షేత్ర స్థాయిలో ఉన్న బృందాలకు తెలియజేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మండలంలో పనిచేసే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలైన్స్ బృందాల వివరాలను నోటీస్ బోర్డు ద్వారా తెలియజేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో ఎన్నికలకు సంబంధించి నిరంతరం పర్యవేక్షణ జరగాలని, సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వచ్చే ప్రతి ఫిర్యాదును రిజిస్టర్ లో నమోదు చేసుకుని వెంటనే క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలకు సమాచారం అందించాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో ఎన్నికల నిర్వహణ పట్ల అపోహాలు కలిగే దుష్ప్రచారాలు గమనించిన వెంటనే సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమాచారం చేరే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బృందం మూడు షిఫ్టులలో 24 గంటల పాటు పనిచేస్తుందని, దానికి అనుగుణంగా సిబ్బంది నియామకం, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డీపీఆర్ఓ ఎం.ఏ. గౌస్, ఎంసిఎంసి కమిటీ సభ్యులు మురళి, రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రులపై డీ.ఎం.హెచ్.ఓ ఆకస్మిక తనిఖీలు

(తెలంగాణ పత్రిక నవంబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





ఖమ్మం పట్టణంలోని బాలాజీనగర్‌లో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. డి. రామారావు 28.11.2025 న ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 'సాయి డెంటినోవా హాస్పిటల్', 'శ్రీ వెంకటేశ్వర క్లినిక్' లను పరిశీలించి, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆక్ట్ ప్రకారం ఆసుపత్రుల నిర్వహణ, నిబంధనల అమలు పరిస్థితులను సమీక్షించారు.డాక్టర్ల వివరాలు, వైద్య సేవల రేట్ల జాబితా, హాస్పిటల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ వంటి కీలక సమాచారం స్పష్టంగా, అందరికీ కనిపించే విధంగా గోడలపై ప్రదర్శించాల్సిందిగా ఆదేశించారు.దఅలాగే ఆసుపత్రులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంటాయనే విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలి.పేషెంట్లకు తాగునీరు, వాష్‌రూమ్, సిట్టింగ్, వెయిటింగ్ హాల్ వంటి అవసరమైన సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలి.హాస్పిటల్ రక్షణ పరికరాలు, అత్యవసర సేవలు, విద్యుత్ & లిఫ్ట్ సదుపాయాలు పూర్తిగా సక్రమంగా పనిచేయాలి.బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణను నిబంధనల ప్రకారం పర్ఫెక్ట్‌గా అమలు చేయాలి. తనిఖీ సమయంలో డీ.ఎం.హెచ్.ఓ ఆసుపత్రిలోని పరికరాలు, రిజిస్టర్లు మరియు ఇతర రికార్డులను ప్రత్యక్షంగా పరిశీలించారు. సాయి డెంటినోవా హాస్పిటల్ డాక్టర్ వి. నరేష్, శ్రీ వెంకటేశ్వర క్లినిక్ డాక్టర్ కె. శివరామకృష్ణలకు ఆసుపత్రుల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు పక్కా పాటించాల్సిన నిబంధనలపై సూచనలు అందజేశారు. ఈ తనిఖీలకు డీ.ఎం.హెచ్.ఓ గారితో పాటు హాస్పిటల్ జిల్లా రిజిస్ట్రేషన్ విభాగం సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ పాల్గొన్నారు.

## భూమిలో సారవంతం మెరుగుపరిచే దిశగా వ్యవసాయం

ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 28:



శుక్రవారం నాడు ఏన్కూర్ మండలం వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా పంట అవశేషాలు, వరి మరియు పత్తి కోతల అనంతరం మిగిలిపోయిన కొయ్యలను కాల్చడం వలన భూమిలో ఉండే సూక్ష్మజీవులు చనిపోయి కర్బన శాతం పెంచే ప్రక్రియ తగ్గిపోతుందని, భూమి లో సారవంతం తగ్గిపోతుందని, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని తెలపడం జరిగింది. వరి కోతల అనంతరం రెండు మూడు రోజులు పొలాన్ని నానబెట్టి సింగిల్ సూపర్ ఫాస్పేట్ చల్లి కలయ దున్నటం వల్ల పచ్చి రొట్టె ఎరువుగా ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా యాసంగి మొక్కజొన్న (సీడ్) వేసే రైతులకు అగ్రిమెంట తీసుకోవడం గురించి సూచనలు ఇవ్వడం జరిగింది. వ్యవసాయ విస్తరణ అధికారి బి.భవ్య రైతులు నరసింహారావు, కొమ్మెని రమేష్,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల పుట్టినరోజున పాఠశాలలో అన్నదానం

-గజసింగవరం ఎంపీపీ పాఠశాలలో కార్యక్రమం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 28

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, లో చదువుతున్న ఒకటవ తరగతి విద్యార్థిని లౌక్య శ్రీ జన్మదినం సందర్భంగా ఆమె తల్లిదండ్రులు దొమ్మాట లతిక %-% శేఖర్ దంపతులు పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం 25 కేజీల బియ్యం, తాజా కూరగాయలు, గుడ్లు, స్వీట్లతో కలిపి సుమారు నాలుగు వేల రూపాయల విలువైన ఆహార పదార్థాలను పాఠశాలకు సమర్పించారు గత నాలుగు నెలలుగా ఈ పాఠశాలలో పిల్లల పుట్టినరోజుల సందర్భంగా తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఒక మంచి సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాలోతు రవి మాట్లాడుతూ, "ఇటువంటి మంచి కార్యక్రమాలకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించి, మానవతా విలువలను పిల్లల్లో పెంపొందించుకోవాలని, పాఠశాలను అన్ని రంగాల్లో మరింత మెరుగుపరచుకోవాలని" తల్లిదండ్రులను కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాశం తిరుపతిరెడ్డి, ఎర్ర అంజయ్య, ఎర్ర సత్యనారాయణ, సురేష్, సుమలత, రమ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి - మాదినేని

తల్లాడ, (తెలంగాణ పత్రిక)నవంబర్28



తల్లాడ స్థానిక సిపిఎం కార్యాలయంలో పార్టీ మండల కమిటీ శాఖ కార్యదర్శిల సమావేశం కల్యాణపు కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం నిరంతరం అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( సీసీఐ ) ప్రవేశ పెట్టిన నిబంధనల వలన పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తక్కువ ధరకు దళారీలకు పత్తిని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉందని వెంటనే నిబంధన ఎత్తివేసి పాత పద్ధతిలో ఎకరానికి 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాలని నిబంధనలు సడలించి వెంటనే కొనుగోలు చేయాలని వాతావరణ పరిస్థితులకు అధిక వర్షాలకు నష్టాలు వాటిల్లినప్పుడు రైతులకు భరోసా కల్పించే పంటల భీమా పథకాన్ని ప్రభుత్వమే భీమా చెల్లించి నష్టపోయిన సమయంలో సాగులో ఉన్న రైతులకు వెంటనే అందేటట్లు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు నల్లమోతు మోహన్ రావు సత్తెనపల్లి నరేష్ చల్లా నాగేశ్వరరావు షేక్ మస్తాన్ మన్నేపల్లి రామారావు పులి వెంకట నరసయ్య షేక్ నన్నేసాహెబ్ పేరసాని వెంకటయ్య చావా సతీష్ పాటిబండ్ల సత్యనారాయణ కర్లకంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే నాయిని





-అభివృద్ధి పనులకు నిరంతర ప్రక్రియ
-అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులు సంక్షేమం,
-సమపాళ్లలో అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.
-48, 49 డివిజన్ లలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే నాయిని.
-దర్గా ప్రభుత్వం పాఠశాలలో అదనపు గదుల నిర్మాణ కోసం నిధులు మంజూరు.

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 28

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం నాడు ఎమ్మెల్యే నాయిని నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి 49 వ డివిజన్ ప్రగతి నగర్లో రూ.100 లక్షలతో మరియు 48 డివిజన్లో రూ.209 లక్షలతో అంతర్గత రోడ్లు అభివృద్ధి, సైడ్ డ్రైన్ నిర్మాణం, దర్గా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. స్థానిక ప్రజలను మమేకం చేస్తూ సాగిన ఎమ్మెల్యే నాయిని పర్యటన ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ అని గత పాలకుల హయాంలో జరగని అభివృద్ధి పనులు గడిచిన రెండేళ్లలోనే చేపడుతున్నామని తెలిపారు. ఎక్కడ కూడా రాజకీయ భేదాలకు తావు లేకుండా అన్ని డివిజన్లను సమపాళ్లలో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఒకే రోజు సుమారు 300 లక్షలతో పనులకు శంకుస్థాపనలు చేయడంలో మా ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి కనపడుతుందని ఆయన అన్నారు. అనంతరం దర్గా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గారు దర్గా పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం అధికంగా ఉండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నారని విద్యార్థులకు వెల్లండించారు. బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి మన ప్రాంతానికి రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో ఆయా డివిజన్ ల కార్పొరేటర్లు సత్రాజ్ బేగం, మనసా రామ్ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ అబూబకర్, సీనియర్ నాయకులు అమర్, మట్టెడ కుమార్, లెంకలా శ్రీనివాస్ డివిజన్ అధ్యక్షులు మల్లారెడ్డి, సింగారపు రవి ప్రసాద్ , అధికారులు EE రవి కుమార్,DE శ్రీకాంత్, రవీందర్ (RVM), AE లు అజీజ్, ప్రవలిక మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కామన్ పల్లి సర్పంచ్ రేసులో కత్తెరపాక రాజేష్

-గ్రామాభివృద్ధికి రాజేష్‌కే ఓటు వేయాలని ప్రజల విజ్ఞప్తి!

తెలంగాణ పత్రిక ప్రతినిధి తుడుం జితేందర్ నవంబర్ 28:

మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం, కామన్ పల్లి గ్రామం సర్పంచ్ పదవికి యువనేత కత్తెరపాక రాజేష్ నామినేషన్ దాఖలు చేశాడు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా రాజేష్ బరిలోకి దిగాడు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, అధికారుల దృష్టికి సమస్యలు తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చేస్తాడని స్థానికులు చెబుతున్నారు.

**ప్రజల మనిషి... ప్రజా సేవకే అంకితం**

ప్రజల వెంటే ఉంటూ, వారి కష్టాల్లో తోడుగా ఉండే రాజేష్‌కు ప్రతి ఒక్కరూ ఓటు వేసి మద్దతు ఇవ్వాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. రాజేష్‌ను గెలిపించుకుంటే తమ గ్రామంలోని సమస్యలన్నీ పరిష్కారమవుతాయని, అందుకే ఆయనకే పట్టం కట్టాలని కామన్ పల్లి ప్రజలు గట్టి నమ్మకంతో ఉన్నారు.

**కాంగ్రెస్‌లో కీలక హోదా**

కత్తెరపాక రాజేష్‌కు ఇదివరకే కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు దక్కాయి. ఆయన టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ స్టేట్ జాయింట్ కన్వీనర్‌గా వ్యవహరించారు. తాను ప్రజల్లో ఉంటూ నిత్యం చేసే కార్యక్రమాలే ఇలాంటి బాధ్యతలు తెస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

**చలికాలంలో 'కేపీఆర్ యువసేన' సేవా కార్యక్రమాలు**

రాజేష్ ఆధ్వర్యంలో నడిచే కేపీఆర్ యువసేన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించింది. చలి తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా, ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ



ప్రాంతాలలో వృద్ధులకు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసింది. అనాధాశ్రమాలను సందర్శించి, వారికి సాయం అందిస్తూ తన సామాజిక బాధ్యతను రాజేష్ చాటుకున్నాడు. రాజేష్ చేసిన సేవ, ప్రజా పోరాట చరిత్రను దృష్టిలో ఉంచుకుని ఆయనను సర్పంచ్‌గా గెలిపించుకోవాలని కామన్ పల్లి గ్రామ ప్రజలు నిర్ణయించుకున్నారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 28, తెలంగాణ పత్రిక

గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వికరణ కేంద్రాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘ నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలను అమలు చేయకూడదని అన్నారు. విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి




ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ తెరిచి, ఆ అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల అవసరాల నిమిత్తం కొత్త బ్యాంకు అకౌంట్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఆయా బ్యాంకులు వెంటనే అకౌంట్ ఓపెన్ చేసేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు..

# నాయకుల అభివృద్ధిహామీలు నీటి మీద రాతలేనా

కామారెడ్డి టౌన్, నవంబర్ 28 ( తెలంగాణ పత్రిక )

ఎన్నికలు సమీపించినప్పుడల్లా రాజకీయ నాయకుల నోట సెలయేరులా జాలువారే అద్భుతమైన వాగ్దానాలు... అధికార పీఠం ఎక్కిన తరువాత అవి నీటి మీద రాసిన రాతల్లా, గాలిలో కలిసిన మేఘాల్లా మారిపోతున్నాయి. తరాలు మారుతున్నా, నాయకులు మారుతున్నా, ప్రజల ఆశలు మాత్రం నెరవేరని కలలుగానే మిగిలిపోతున్నాయి. ఎన్నికల ప్రణాళికల పేరిట విడుదలయ్యే ప్రతీక పత్రాలు కేవలం ఓట్లను కొల్లగొట్టే అస్త్రాలుగా మారుతున్నాయి తప్ప, ప్రజల నిజమైన అభివృద్ధికి మార్గదర్శకాలు కావడం లేదనేది బహిరంగ సత్యం.

**పాత పాట, కొత్త నాయకులు**

గత కొన్ని దశాబ్దాలుగా ఎన్నికల ప్రచారాలలో ప్రధానంగా వినిపించే నినాదాలు ఒక్కటే: "పేదరికం నిర్మూలన", "ఉద్యోగ కల్పన", "మెరుగైన విద్య, వైద్యం", "నీటిపారుదల వసతులు". ఈ హామీలన్నీ దశాబ్దాల కిందటి నుంచి ఉన్నవే. కానీ, నేటికీ ఆ సమస్యలు పరిష్కారం కాకపోగా, మరింత తీవ్రమవుతున్నాయి. ప్రజలు విసిగిపోతున్నారు ఒక నాయకుడు వస్తాడు, అద్భుతమైన పథకాలను ప్రకటిస్తాడు. ఆవేశపూరిత ఉపన్యాసాలతో ఓటర్లను ఉద్రూతలూగిస్తాడు. ప్రజలు ఆశగా ఓట్లేస్తారు. అధికారం లభిస్తుంది. ఆ తరువాత, నిన్నటి వాగ్దానాలు నీటి మీద రాతలుగా మారిపోతాయి. ఇచ్చిన మాటను నెరవేర్చాలనే చిత్తశుద్ధి కొరవడుతుంది. పాలనా వ్యవహారాల పట్ల అంకితభావం కనుమరుగవుతుంది. చివరికి, ప్రజలు ఆ నాయకుడిపై ఆశలు వదులుకుంటారు, తదుపరి ఎన్నికల కోసం మరో కొత్త నాయకుడి అబద్ధాలను వినడానికి సిద్ధపడతారు. ఇది నిరంతరంగా కొనసాగుతున్న ఒక విష చక్రం. "ప్రజల ఆశలను వమ్ము చేయడం, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం నాయకులకు ఒక అలవాటుగా మారింది. ప్రజలు తమ పాలకుల పట్ల విశ్వాసాన్ని కోల్పోతున్నారు. ఈ పరిస్థితి ప్రజాస్వామ్యానికే పెను సవాలు." - భాస్కర్ రావ్ సామజిక విశ్లేషకులు మాట్లాడుతూ అభివృద్ధి ఎక్కడ? శూన్యమే మిగిలిందా? స్థూలంగా చూస్తే దేశం అభివృద్ధి చెందుతున్నట్లు గణాంకాలు చెబుతున్నా, అట్టడుగు వర్గాల జీవన ప్రమాణం మాత్రం ఆశించిన స్థాయిలో మెరుగుపడడం లేదు. నిరుద్యోగం ఏటా లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని హామీ ఇచ్చినా, యువతరం ఇంకా నిరాశతోనే ఉద్యోగాల కోసం ఎదురుచూస్తోంది. మౌలిక సదుపాయాలు రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక అవసరాలు కూడా అనేక గ్రామాలకు నేటికీ అందని ద్రాక్షలాగే ఉన్నాయి. వ్యవసాయం రైతులకు మద్దతు ధర, గిట్టుబాటు ధర దక్కడం లేదు రైతులు రోడ్డున పడుతున్నారు. వాగ్దానాలలో చూపిన 'స్వర్గం' ఎక్కడా కనిపించడం లేదు. కనిపిస్తున్నదంతా అభివృద్ధి లేని 'శూన్యం' మాత్రమే. ఈ 'శూన్యం' నాయకుల చిత్తశుద్ధి లోపాన్ని, ప్రజల పట్ల వారి నిబద్ధత లేమిని స్పష్టంగా తెలియజేస్తోంది అని తెలియజేసారు. ఈ పరిస్థితికి చరమగీతం పాడాలంటే, మార్పు ప్రజల నుంచే మొదలు కావాలి. ఈసారి ఓటర్లు, నాయకుల ఉపన్యాసాలకూ,



భారీ ప్రకటనలకూ కాకుండా, వారి గత చరిత్ర, నిజమైన పనితీరు మరియు అంకితభావాన్ని కొలమానంగా తీసుకోవాలి. ఓటరు మేలుకోవాలి: నీటి మీద రాతల్లాంటి హామీలు ఇచ్చేవారిని తిరస్కరించి, భూమి మీద నిలబడే పనులు చేసే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలి. అప్పుడే, ఎన్నికల హామీలు కేవలం మాటలకే పరిమితం కాకుండా, నిజమైన అభివృద్ధికి సోపానాలుగా మారుతాయి. హామీలు ఇచ్చి నెరవేర్చకపోవడం ద్వారా నాయకులు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆరోగ్యకరం కాదు. ఎన్నికలంటేనే ప్రజల ఆశలను, ఆశయాలను నిజం చేసే ఒక పవిత్రమైన ప్రక్రియగా మారాలి. కేవలం వాగ్దానాల మాయాజాలం నుంచి బయటపడి, నాయకులు చేతలలో నిజాయితీ చూపాల్సిన సమయం ఆసన్నమైంది. లేకపోతే, ప్రజల ఆగ్రహ జ్వాలల్లో ఈ 'నీటి మీద రాత' రాజకీయాలు కాలిపోవడం ఖాయం.

## నాగన్ పల్లి గ్రామానికి చెందిన మజ్జూరి వినోద్ కుమార్‌సర్పంచ్ గా నామినేషన్

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. నవంబర్ 28.



నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని నాగన్ ల్లి గ్రామానికి చెందిన మజ్జూరివినోద్ కుమార్ మజ్జూరి నాగన్ పల్లి గ్రామం నుండి కొంతమంది యువకులతో వచ్చి పెంటకుర్దూ గ్రామపంచాయతీ ఎన్నికల కేంద్రానికి వచ్చి ఎన్నికల అధికారికి నామినేషన్ ఫారం ఇచ్చి వెళ్లారు ఇది రెండవ రోజు మొదటి నామినేషన్ నాగన్ పల్లి గ్రామానికి చెందిన మచ్చుకూరి వినోద్ కుమార్ సర్పంచ్ గా నామినేషన్ వేశారుద

## టీ-పోల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 28, తెలంగాణ పత్రిక



స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల సౌలభ్యం కోసం అందుబాటులోకి తెచ్చిన టీ-పోల్ మొబైల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం సూచించారు. టీ-పోల్ యాప్ ద్వారా ఓటర్లు తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే వివరాలను పరిశీలించుకోవడంతో పాటు, ఓటరు స్లిప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చని అన్నారు. అలాగే టి-యాప్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని కూడా తెలియజేయవచ్చని అన్నారు. అభ్యంతరాలు, ఫిర్యాదులు ఎం.పీ.డీ.ఓలకు చేరుతాయని, వాటిని పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్లే స్టోర్ నుండి ఈ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు..

## ఘనంగా ఆరోగ్య అధికారి సుభాషిని పదవి విరమణ వేడుక

ఎద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 28. తెలంగాణ పత్రిక ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అయోధ్యాపురం నందు, సామాజిక ఆరోగ్య అధికారిగా విధులు నిర్వహించిన సుభాషిణి పదవి విరమణ సందర్భంగా, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భూక్య రవి రాథోడ్ మాట్లాడుతూ.. వారి శేష జీవితం ఆయురారోగ్యంతో వారి కుటుంబ సభ్యులతో సుఖంగా ఉండాలని కోరుతూ, వీరి జీవితంలో 37 సం లు సర్వీస్ పూర్తి చేసుకోన్న సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ యమున, హెచ్ ఈ రాజు, హెచ్ ఇ ఓ లోక్య నాయక్, హెచ్ ఎస్ లు గణేష్, హేమలత, అరుణ, హెల్త్ అసిస్టెన్స్ సర్దార్ బాబు, లాలూ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తనుగుల లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

హుజురాబాద్ నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)



రోడ్డు పక్కన మూట కట్టిపడేసి మృతదేహం లభ్యమైన ఘటన జమ్మికుంట మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల ప్రకారం.. జమ్మికుంట మండలం తనుగుల - శంభునిపల్లి గ్రామాల మధ్యలో పరిమళ కాలనీ దగ్గర రోడ్డు పక్కన పత్తి చెనులో రగ్గు బ్యాంక్లెట్ లో మూట కట్టి ఉండగా దుర్వాసన వస్తుందని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న జమ్మికుంట పోలీసులు మృతదేహం పై గాయాల ఆనవాళ్లు ఉన్నాయని హత్యచేసి పడేసినట్లు అనుమానిస్తున్నారు. మృతిని వయస్సు సుమారు 30 సంవత్సరాలు ఉంటాయని తెలిపారు.

## కోదాడలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి

-కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెపంగు రమేష్

కోదాడ : నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)




మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి ని శుక్రవారం కోదాడ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో హుజూర్నగర్ రోడ్డులోని అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.?ఈ సందర్భంగా గుండెపంగు రమేష్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన పూలే అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలన కోసం చివరి వరకు రాజీలేని పోరాటం చేశారని ఆయన సేవలను కొనియాడారు. మహిళల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, విద్యే నవ నాగరికతకు పునాది అని ఆయన చేసిన బోధన నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఆ మహాత్ముడి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధం పాండు, కాంపాటి. శ్రీను, పంది తిరుపతయ్య, గంధ రంగయ్య, కత్తి సైదులు, బాజన్, కాంపాటి పుల్లయ్య, పిడమర్తి గాంధీ, పాలడుగు సంజీవ్, గంధం జాని, కుడుముల రాంబాబు, ఖాజా గౌడ్, కారుమంచి శ్రీనివాసరావు,దాదావాలి, ఫిరోజ్,రఫీ, పిడతల శ్రీను, రజని, కుడుముల రాజు,గండెపంగు రవి, వీరబాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం

-స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలి

ముస్తాబాద్ నవంబర్ 28(తెలంగాణ పత్రిక)



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని జీకే పంక్షన్ హల్ లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో అందరం కలిసికట్టుగా పనిచేసి అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురవేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు దిశ నిర్దేశం చేశారు.ఇట్టి కార్యక్రమం లో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు,మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు,మాజీ సెస్ డైరెక్టర్లు ఏనుగు విజయ రామారావు,కొమ్ము బాలయ్య,మాజీ ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్,మాజీ జడ్పీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా,మాజీ ఏఎంసీ చైర్మన్లు యాది మల్లేష్,శీలం జనాభాయ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షురాలు డబ్బేడా రేణుక,మహిళా నాయకురాలు కుర్ర సావిత్రి,ముస్తాబాద్ పట్టణ మహిళా నాయకురాల్లు భాగ్య లక్ష్మి,మెంగని స్వర్ణ లత,మాజీ ఎంపీపీ శంకర్,మాజీ సర్పంచ్ ఎల్లం,మాజీ సర్పంచ్ లు,మాజీ ప్రజాప్రతినిధులు, మండల యువత అధ్యక్షులు, బీఆర్ఎస్వి అధ్యక్షులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకుడు

-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

-డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 28(తెలంగాణ పత్రిక)




జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అల్లిపురం సురేష్ ఈరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింలు మాజి సర్పంచ్ కృష్ణ మాజి ఎంపీటీసీ బాబు గ్రామ పార్టీ అధ్యక్షులు నర్సింలు మాజి వార్డ్ మెంబర్ లు ఆడివయ్య ప్రవీణ్ డైరెక్టర్ సాయిలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తల్లారి రవి కుమార్ ఆనందం సురేష్ గోపాల్ మల్లేశం అశోక్ యాదవులు తదితరులు ఉన్నారు

## జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా విగ్రహం వద్ద పరిశుభ్రత లోపంపై బహుజన సంఘాల ఆవేదన

సంగారెడ్డి నవంబర్ 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..



సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం భోజన సంఘాల నాయకులు ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి ప్రభు గౌడ్ మాట్లాడుతూ, పూలే వర్ధంతి రోజున విగ్రహం వద్ద శుభ్రత మాలలు వేయడం కూడా కరువైందని ప్రభుత్వం ఆయన జన్మదినం వర్ధంతులను ఘనంగా నిర్వహించాలని కోరారు. నాయకులందరూ సీట్ల పంపిణీలు పైసల పంపిణీలు బిజీ ఉండడంతో గడిచిన మహాత్మారావు జ్యోతిరావు పూలే వర్ధంతిని కూడా మర్చిపోతున్నారని ఆయన తెలియజేశారు. పలువురు బహుజన సంఘాల నాయకులు ఆయనకు నివాళులర్పించారు అలాగే ఈ సంఘం సభ్యులందరూ ఒకటిగా ఉండి మనమే ఒక రూపురేఖలు మార్చుదామని వారు తెలియజేశారు. నాయకులంటే పట్టించుకునే వారు లేరు కాబట్టి సంఘాల తరపున చేసుకోవలసి వస్తుందని ఆయన తెలియజేశారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన్న బహుజన సమాజ్ పార్టీ





తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా నవంబర్ 28

పెబ్బేరు పట్టణ కేంద్రం: అంటరానితనం, అస్పృశ్యలకు వ్యతిరేకంగా పోరాడి, అణచివేయబడ్డ వర్గాలకు చదువు చెప్పించిన మహాత్ముడు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పెబ్బేరు మండలం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెబ్బేరు మున్సిపాలిటీ నందు జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ స్టేట్ ఈసీ మెంబర్ గణపురం కృష్ణ, వనపర్తి జిల్లా అధ్యక్షులు గూడెం ఎల్లస్వామి, పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎర్రం భరత్ పట్టణ అధ్యక్షులు తిమ్మన్నఅశోక్ సామ్రాట్, వనపర్తి జిల్లా బీవీఎఫ్ కన్వీనర్ బదుగం కార్తీక్, గూడెం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టం ఒక వైపు, ప్రమాదాలు మరోవైపు

-సూగూరు-పెబ్బేరు రోడ్డుమార్గంలో ఇరువైపుల ధాన్యం కుప్పలు

-శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా నవంబర్ 28:





పెబ్బేరు మండలం సూగూరు నుండి పెబ్బేరు వరకు వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం ధాన్యం మోపులతో నిండిపోవడం వల్ల రైతుల కష్టం అక్షరాల రూపంలో కనిపిస్తోంది. ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంటను సేఫ్‌గా కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్న వేళ మరోవైపు ఈ మోపుల కారణంగా రహదారిపై తీవ్రమైన ప్రమాదాల ముప్పు రోజురోజుకూ పెరుగుతోంది. కామన్ రోడ్డు అనే భావన మరిచిపోయేలా, ట్రాక్టర్ల వరుసలు, ధాన్యం రాశులు, ఆగిపోయిన వాహనాలు-ఇలా రహదారి చతికిలబడుతోంది. పంటను తక్షణంగా కొనుగోలు చేయకపోవడం, తగిన నిల్వ సదుపాయాల లేమి కొనుగోలు కేంద్రాల్లో జాప్యం ఇవన్నీ రైతులను రహదారులపైకి నెట్టేశాయి. ఈ పరిస్థితుల్లో ప్రయాణికులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. చిన్న పొరపాటు కూడా పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉండటం ప్రజల్లో మరింత భయాందోళనలు పెంచుతోంది. శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు రైతుల కష్టం తగ్గించి, రహదారి ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం కింది చర్యలు తీసుకోవడం అత్యవసరం కొనుగోలు కేంద్రాల సంఖ్య పెంచడం వరుసలు తగ్గి, రైతులు రహదారిపై ధాన్యం ఉంచే పరిస్థితి ముగుస్తుంది. తాత్కాలిక గిడ్డంగులు ఏర్పాటు ధాన్యం ఎండబెట్టేందుకు, నిల్వకు ప్రత్యేక షెడ్లు, టార్పాలిన్ సదుపాయాలు కల్పించాలి. పంట కొనుగోలు వేగవంతం రైస్ మిల్స్‌కు కోటాల కేటాయింపు పెంచి, ట్రాన్స్‌పోర్ట్‌ను వేగవంతం చేయాలి. రోడ్డు భద్రత చర్యలు ప్రమాద సూచిక బోర్డులు, రాత్రి సమయంలో రిఫ్లెక్టివ్ బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలి. స్థిర ధాన్యం యార్డులు ప్రతి మండలంలో శాశ్వత ధాన్యం పార్కులు నెలకొల్పి, రహదారులను ఖాళీ చేయాలి. రైతులకు ప్రత్యేక అవగాహన రోడ్డు భద్రతా మార్గదర్శకాలు, ప్రభుత్వం ఇచ్చే నిల్వ సదుపాయాల వివరాలు తెలియజేయాలి. రైతుల కష్టం కనిపించే చోటే ప్రభుత్వం ఉండాలి, పంట పండించడం మాత్రమే కాదు దాన్ని సురక్షితంగా విక్రయించేవరకు రైతులకు భరోసా ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత. ఈ సమస్య ప్రతి సీజన్‌లో తిరగబెడుతున్నందున, తాత్కాలిక చర్యలతో కాదు శాశ్వత పద్ధతులతోనే సమస్యకు ముగింపు రావాలి. సూగూరు పెబ్బేరు రోడ్డు రైతుల రోడ్డుగా మాత్రమే కాకుండా ప్రజల ప్రాణాలను తీసే ప్రమాద మార్గంగా మారకముందే, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

## కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను కార్పొరేట్ ఉత్పత్తి సాధనంగా మార్చాయి









-పిఓడబ్ల్యూ జాతీయ నాయకురాలు సంధ్య

విఫ్ఫెన్జ్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 28, తెలంగాణ పత్రిక

దేశంలో విద్యను కార్పొరేటు ఉత్పత్తి సాధనంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్చాయని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ జాతీయ నాయకురాలు సంధ్య విమర్శించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా 23వ మహాసభలు ఆర్మూరు పట్టణంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆర్మూర్ పట్టణంలోని హనుమాన్ ఆలయం నుండి సివిఆర్ జూనియర్ కళాశాల వరకు వేలాది మంది విద్యార్థుల ప్రదర్శన అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించారు.. సందర్భంగా పిఓడబ్ల్యూ జాతీయ నాయకురాలు సంధ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం స్వేచ్ఛ, చదువుకునే హక్కు ప్రతి ఒక్కరికి కల్పించిందని, నేడు ప్రభుత్వాలు విద్యాహక్కు చట్టాన్ని నిర్వీర్యం చేశాయని ఆరోపించారు. బడ్జెట్ లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయింపులు చేస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు నష్టం చేయడానికే విద్యకు బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయిస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి విద్యార్థులను గిగ్ వర్కర్ లుగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి ఉద్యమాలపై నిర్బంధం పెంచుతున్నారని, ప్రశ్నించే విద్యార్థులపై కేసు నమోదు చేసి జైల్లో వేస్తున్నారని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి హిడ్మా లాంటి పోరాట యోధులను హత మారుస్తున్నారని, ప్రగతిశీల విద్యార్థులు విద్యార్థుల హక్కుల కోసం మహిళలు, ఆదివాసులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా , స్వేచ్ఛకై ఆత్మగౌరవంకై. అసమానతలు లేని సమాజం కోసం పోరాడాలని విద్యారులకు పిలుపునిచ్చారు. పి డి ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నాగరాజు మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం విద్యను కాషాయకరించడానికి నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చారని, రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు విద్యాశాఖ మంత్రి నియమించలేదని, ఒకవైపు ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తున్న అంటూనే మరొకవైపు స్కూళ్లను కాలేజీలను మూసివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టల్స్ గురుకులాల్లో అనేక సమస్య నెలకొన్నాయని ఆ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి అమరవీరులు కామ్రేడ్ జార్జి రెడ్డి, జంపాల ప్రసాద్ పోరాటస్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభకి జిల్లా అధ్యక్షులు ఆర్ గౌతమ్ కుమార్ అధ్యక్షత వహించారు, ఈ సభలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు పస్క నరసయ్య, IFTU జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ దాసు, పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్ వక్తలుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వేలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు..

## వరి కొనుగోలులో ఎఫ్ఏక్యూ నిబంధనలు తప్పనిసరి: అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశాలు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 28:







వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎఫ్.ఏ.క్యూ ( ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ) నిబంధనల ప్రకారం మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ శుక్రవారం పానుగల్ మండల పరిధిలోని ఐకెపి వరి కొనుగోలు కేంద్రం, వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్ కు పర్యటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎఫ్.ఏ.క్యూ నిబంధనల ప్రకారం మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. అన్ని రిజిస్టర్లను సరిగా నిర్వహించాలని, కొనుగోలులో ముందుగా వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే, ట్యాగ్ చేయబడిన మిల్లుకు తరలించాలని ఆదేశించారు. ఆ తర్వాత, కొత్తపేట గోడౌన్‌కు వెళ్లి, సీఎంఆర్ (సిఎంఆర్) కింద మిల్లుల నుంచి డెలివరీ అయిన బియ్యం నిల్వలను పరిశీలించారు. నాణ్యత, నిల్వ విధానాలపై అధికారులకు సూచనలు చేశారు. అంతకుముందు, పానుగల్లు మార్కెట్ కమిటీ (ఎఎంసి) గోడౌన్‌ను సందర్శించి, కొత్తగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేయడానికి అందుబాటులో ఉన్న ఖాళీ స్థలం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్, పానుగల్ తహసీల్దార్, జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డి ఎం.జగన్ మోహన్, పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

-జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి

మంచాల నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):-





రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంచాల మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంచిరెడ్డి కిషన్ రెడ్డి నాయకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ నాయకుడు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అనంతరం నాయకులు క్యామ మల్లేష్,మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) పాల్గొని నాయకులతో ముఖ్య సూచనలు పంచుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించే దిశగా చేపట్టవలసిన కార్యక్రమాలపై నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, మండల అధ్యక్షులు చీరాల రమేష్,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకే ప్రజల మద్దతు మానాల మోహన్ రెడ్డి

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 28, తెలంగాణ పత్రిక



సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అందిస్తున్న ప్రజా పాలన ద్వారా జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలో సర్పంచులు వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలిచే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు మొదలైనప్పటి నుండి స్థానిక శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డి తమకు గ్రామాల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు లేక పోవడంతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఏం చేయాలో తెలియని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం పై అబద్ధపు మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలు ఇస్తున్న సందర్భంలో ఇప్పటికే అయోమయంలో ఉన్న ప్రశాంత్ రెడ్డి అవి కేవలం ఎన్నికల కోసమే ఇస్తున్నారని అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని, ధ్వజమెత్తారు. గతంలో మంత్రిగా చేసిన ప్రశాంత్ రెడ్డికి ఏమి చేయాలో తెలియని స్థితిలో ఉన్నాడని మానాల మోహన్ రెడ్డి అన్నారు. గతంలో 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఏ రోజు కూడా డ్వాక్రా మహిళలకు ఇచ్చిన రుణాలకు వడ్డీ మాఫీ చేయలేదని, మాఫీ చేయాలనే ఆలోచన కూడా వారికి రాలేదని విమర్శించారు. కానీ ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తుంటే కేవలం ఎన్నికల కోసమే ఇస్తున్నారని తప్పుడుమాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. గత మూడు నెలల క్రితం కూడా వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని అప్పుడు ఎన్నికలు లేవని, తాము ఎప్పుడు ఇస్తున్నాము కాదు మీరు 9 సంవత్సరాలలో ఎందుకు రుణాలు మాఫీ చేయలేదు ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన ఇందిరమ్మ చీరలను ఆడపడుచులు గ్రామాల్లో కట్టుకొని మురిసిపోతున్నారని కానీ గతంలో టిఆర్ఎస్ సమయంలో ఇచ్చిన బతుకమ్మ చీరలు నాణ్యత లోపంతో ఇవ్వడం ద్వారా రోడ్ల పైన కాలబెట్టిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. చీరలు రైతులు తమ పోలాలకు పిట్టల కాపలాకు వాడిన సందర్భాలు ఉన్నాయని, ఏ రోజు కూడా టిఆర్ఎస్ సమయంలో ఇచ్చిన బతుకమ్మ చీరలను మహిళలు బతుకమ్మ రోజు కట్టుకోలేదని, అంత నాణ్యత లోపంతో బీఆర్ఎస్ చీరలు పంపిణీ చేయడం జరిగిందని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజాపాలనను ఓర్వలేకనే ప్రశాంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడని అన్నారు. ప్రశాంత్ రెడ్డి దిక్కుతోచని స్థితిలో ఉన్నాడనీ అబద్ధాలు మాట్లాడటం మానుకోకపోతే కచ్చితంగా స్థానిక సంస్థల్లో ప్రజలు ప్రశాంత్ రెడ్డికి బుద్ధి చెప్పడం జరుగుతుందని వార్నింగ్ ఇచ్చారు. బాల్కొండలో ప్రశాంత్ రెడ్డి హైదరాబాద్ లో కేటీఆర్ అధికారం పోవడంతో మతిస్థిమితం కోల్పోయి అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. జిల్లా ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధిని అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరింత బలం చేకూర్చే విధంగా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులను అధిక మెజారిటీతో గెలిపించాలని మానాల మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భీంగల్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు jj నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంట రమేష్,గోపాల్ నాయక్, అన్వేష్, వక మహేష్, దొంకంటి రాజేష్, నాగభూషణం, శ్యామ్ రాజ్, సాయి బాబా, నవీన్, పల్లికొండ అశోక్, గంగాధర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 28




శుక్రవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ ఆద్వర్యంలో ఆర్వోలకు,ఏఆర్వోలకు ఫేజ్ -2 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని వీడియో పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన అంశమని, దీని పైన చాలా కేసులు దాఖలు అయ్యే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని,ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. అధికారిక ప్రకారం మాత్రమే రిజర్వేషన్ అంశాలను పరిశీలించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పిళ్ళ పరిష్కారం,గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా సర్పంచ్ అభ్యర్థికి 8, వార్డు సభ్యులకు 6 కంటే ఎక్కువ నామినేషన్ దాఖలు ఐతే తమకు తెలియజేయాలని అన్నారు. అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో పూర్తిగా నమోదు చేయాలని, లేనిచో అట్టి నామినేషన్ ను తిరస్కరించాలని సూచించారు. ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలను శిక్షణ లో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు.ట్రైనింగ్ హాల్ నుంచి పూర్తి అవగాహనతో బయటకు వెళ్లాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమవాళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుట కు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు ఒకరోజు ముందుగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియ జేయాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ఒరిజినల్ పత్రాలను సంబంధిత గ్రామ పంచాయతీల లోని ఆర్వో ల వద్ద పొందవచ్చని తెలిపారు. జిరాక్స్ కాపీ లు వాడవద్దని,వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రొపోజర్ గా ఉండాలి.సర్పంచ్ గా పోటీచేసే అభ్యర్థి డిపాజిట్ క్రింద కేటగిరి వారిగా చెల్లించాలని, ఏమైనా అప్పీల్ ఉంటే ఆర్డీవో ను సంప్రదించాలని సూచించారు.

# మూడు నెలలుగా మంజీరా లీకేజీ - రోడ్ల పై వాగులా పారుతున్న మంజీరా నీరు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ – నవంబర్ 27:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్లో మూడు నెలలుగా కొనసాగుతున్న మంజీరా లైన్ లీకేజీ స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. నడిబొడ్డున నిరంతరం వాగుల్లా పారుతున్న త్రాగు నీరు ఇప్పుడు కాలనీ వాసుల నిత్య సమస్యగా మారి పోయింది. ప్రతిరోజు వందలాది మంది పాదచారులు, వాహనదారులు ఈ బురద రహదారి మీదుగా ప్రయాణించాల్సి రావడంతో తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. దిగువ ప్రాంతాలైన పరిసర కాలనీల్లో నీరు చేరి చెరువుల్లా మారిపోగా, అక్కడి ప్రజలు దోమల బెడదతో విపరీతంగా ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు పై తినుబండారాలు విక్రయించే వ్యాపారవేత్తలు కూడా ఈ లీకేజీ కారణంగా నష్టాలను ఎదుర్కొవాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేకసార్లు అధికారులకు విజ్ఞప్తులు చేసినా స్పందించడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఇలా కొనసాగితే రోగాలు వ్యాప్తి చెందడం తప్పదని సమస్యను ఎప్పుడు పరిష్కరిస్తారో తెలియదంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

# డిసెంబర్ 3న సీఎం రేవంత్ రెడ్డి పర్యటించే హెలీప్యాడ్ సభాస్థలి పరిశీలన





- సర్పంచ్ అభ్యర్థులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడొద్దు.
- స్వచ్ఛందంగా ఎన్నికలలో పాల్గొనండి.
- విజయ్ కుమార్ సిద్దిపేట పోలీస్ కమిషనర్

హుస్నాబాద్. తెలంగాణ పత్రిక. 28

డిసెంబర్ 3న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ పర్యటనలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని స్థూపం ఏనె వద్ద సభాస్థలిని, హెలిప్యాడ్ పరిసర ప్రాంతాలను సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తుందని అన్నారు. ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా వాహనాల ను ఎక్కడికి అక్కడ నిలిపి ప్రజలను సభాస్థలికి చేర్చే విధంగా కృషి చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దని ఆయన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా స్థానిక సంస్థలను దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో సర్పంచ్ పదవులను వేలంపాట వేస్తున్నారని సమాచారం అందుతున్నాయని, అలా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యం లో అందరూ స్వచ్ఛందంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొని పోటీ చేసే అర్హత ఉందని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, అందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, ఏసిపి సదానందం, సీఐ కె.శ్రీనివాస్, ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి, వివిధ శాఖల అధికారులు ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

కరీంనగర్ టౌన్,నవంబర్28(తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి మండలం ముత్తారం గ్రామంలో లయన్స్ క్లబ్ అఫ్ రంగనాయక డిస్ట్రిక్ట్ 320 జి ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన మంథని శ్రీనివాస్ కుటుంబానికి ఆసరాగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఇట్టి రూపాయలను వారి పాప పేరుమీద ఫిక్సడ్ డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు హనుమండ్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నల్ల మధుకర్ రెడ్డి ,సెక్రటరీ ఆనంతుల లక్ష్మణ్,ట్రెస్సరీ తాళ్ల మురళి కృష్ణ, లింగాల తిరుపతి రెడ్డి బండి సంపత్, కొమ్ము అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మెరిసిన పెబ్బేర్ మాస్టర్ మైండ్స్ విద్యార్థులు-రాష్ట్ర స్థాయికి ఎంపి



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా నవంబర్ 28 పెబ్బేరు పట్టణం:

రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్'కు ఎంపికైన పెబ్బేర్ మాస్టర్ మైండ్స్ విజేతలు ప్రతి ఏటా జన విజ్ఞాన వేదిక తెలంగాణ వారు నిర్వహించేటటువంటి చెకుముకి సైన్స్ సంబరాలు 2025 జిల్లా స్థాయిలో పెబ్బేర్ మాస్టర్ మైండ్స్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ పోటీలలో విద్యార్థులు షర్మిల, ఉదయ్ కుమార్ రెడ్డి, కీర్తనలు పాల్గొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన ఈ విద్యార్థులను వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని, జన విజ్ఞాన వేదిక సభ్యులు మెమెంటో తో సన్మానించి అభినందించడం జరిగింది. ఈ విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ఈర్లదిన్నె రంగారెడ్డి,ఉపాధ్యాయ బృందంవారి తల్లిదండ్రులు అభినందించారు.

## అగ్ని ప్రమాదాల నివారణ పై ఆర్టీసీ ఉద్యోగులకు అవగాహన



నర్సంపేట నవంబర్ 28 తెలంగాణ పత్రిక

ఫైర్ సేఫ్టీ గురించి డెమో ఆర్టీసీ నర్సంపేట డిపో యందు అగ్ని మాపాక కేంద్రం నుండి డిపోలో గాని లేదా ఆయిల్ బంక్ వద్ద ఎలక్ట్రీకల్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డిపో ఉద్యోగులకు డెమో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ, నర్సంపేట ఫైర్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అయూబ్, డిపో సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి

- కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పూలే ఆశయాల సాధన కోసం కృషి చేస్తుంది.



హుజురాబాద్ నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)

భారతదేశపు తొలితరం సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన సేవలను స్మరించుకుంటూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పూలే ఆశయాల సాధన కోసం కృషి చేస్తుందని, ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూలే చూపిన మార్గంలోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తోందని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, సుంకరి రమేష్, పొన్నగంటి మల్లయ్య, పూదరి రేణుక శివ, ఎండి సలీం, బొంగోని వీరన్న, అరికాల వీరేశలింగం, శ్రీపతి నరేష్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చిన్నగోపతి సర్పంచ్ పదవికి సిపిఐ అభ్యర్థిగా తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు నామినేషన్



నవంబర్ 28 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం చిన్నగోపతి గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్య సమస్యలు లేకుండా గ్రామపంచాయతీ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతానని స్వయం సహాయ సంఘాలకు, పాఠశాలలకు, అంగన్వాడీల అభివృద్ధి ద్వారా గ్రామ విద్యారంగాన్ని బలోపేతం చేస్తానని, రైతులకు సాగునీటి సదుపాయాలు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తానని, గ్రామంలో హరితహారంతో పచ్చని చెట్లు నిర్మించేందుకు దోహదపడతానని, గ్రామంలో వైద్య ఆరోగ్య సేవా కార్యక్రమాల పై దృష్టి పెడతానని గ్రామ ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించి గ్రామ అభివృద్ధి పథంలో ప్రజల సంక్షేమం కోసం తాను ఈ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున పోటీ చేస్తున్నట్టు కలిసి వచ్చే పార్టీల మద్దతు కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు, దొండపాటి రమేష్, గ్రామ సిపిఐ పార్టీ సానుభూతిపరులు తదితరులు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కోదాడ నూతన డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు.

- కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు



కోదాడ : నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)

కోదాడ నూతన డిఎస్పిగా బాధ్యతలు చేపట్టిన ఆర్.శ్రీనివాస్ రెడ్డి ని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు మర్యాదపూర్వకంగా డిఎస్పి కార్యాలయం నందు కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. శాంతి భద్రతల పరిరక్షణకు ఎక్కువ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ నలజా శ్రీనివాసరావు, వేమూరి విద్యాసాగర్, లైటింగ్ ప్రసాద్, సత్యనారాయణ గౌడ్, విజయమ్మ మరియు తదితరులు పాల్గొని డిఎస్పి శ్రీనివాస్ రెడ్డిని శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు యువత నడుం బిగించాలి



కామారెడ్డి, నవంబర్ 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉదయ్ చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదకద్రావ్యాల నిర్మూలన అవగాహన సదస్సు కార్యక్రమం కామారెడ్డి జిల్లా జంగంపల్లి గ్రామం లోశుక్రవారం నిర్వహించారు. ఉదయ్ చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ స్వామి గారు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశ భవిష్యత్ కు పునాదిగా నిలవాల్సిన యువత ఆల్కహాల్ ,మాదక ద్రావ్యాల మత్తులో జీవితాన్ని చిత్తూ చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. గంజాయి, డ్రగ్స్, మధ్యపానం వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు.మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా రూపుమాపేందుకు ఉద్యమంలా ప్రతీ ఒక్కరూ కదిలి రావాలన్నారు. కామారెడ్డి జిల్లాని డ్రగ్ రహిత జిల్లాగా మార్చే సంకల్పంలో యువత కీలకంగా వ్యవహారించాలని సూచించారు. ఒత్తిడికి లోనై సినిమాలు, ఇతర ప్రచార మాధ్యమాల ప్రభావంతో డ్రగ్స్‌కు అలవాటు పడటం విచారకరమన్నారు. ఒత్తిడిని జయించేందుకు యోగా, ధ్యానం, క్రీడల పై దృష్టి సారించాలన్నారు. కళాశాలల యాజమాన్యాలు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు. మత్తుపదార్థాల బారిన పడిన వారికీ భరోసాగా కామారెడ్డి పట్టణంలో డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు, వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్యం, కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు మాదకద్రవ్య ముక్త సమాజం కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ డీ అడిక్షన్ సెంటర్ ఔట్ రీచ్ చరణ్ గారు గ్రామస్థులు బాలాజీ,శ్రీనివాస్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కమిషనర్ హేమంత్‌కి వినతి పత్రం అందించిన రవికుమార్ యాదవ్

- 124 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రణాళిక.
- ట్రాఫిక్ తో ఇబ్బంది పడుతున్న ప్రజలు.
- ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయండి.
- శేర్లింగంపల్లి ఎమ్మెల్యే కాంటెస్ట్ రవికుమార్ యాదవ్.





శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 28.

లింగంపల్లి రైల్వే బ్రిడ్జి పై చేపట్టబోయే ఫ్లైఓవర్ పనులను గుల్మోహర్ పార్క్ టర్నింగ్ వద్ద నుండి లింగంపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ వరకు పొడిగించి త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలి అంజయ్య నగర్ స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేసి, కనీస వసతులు కల్పించాలి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్‌ని కలిసి వినతి పత్రం అందజేయగా సానుకూలంగా స్పందిస్తూ త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ లింగంపల్లి రైల్వే బ్రిడ్జి పై చేపట్టబోయే ఫ్లైఓవర్ పనులను గుల్మోహర్ పార్క్ టర్నింగ్ వద్ద నుండి లింగంపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ వరకు పొడిగించి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మరియు అంజయ్య నగర్ స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేసి, శుభ్రం చేసి, కనీస వసతులు కల్పించాలని కోరుతూ వెస్ట్ జోన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ ని కలిసి వినతి పత్రం అందజేసిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగంపల్లి డివిజన్ పరిధిలో రైల్వే బ్రిడ్జి కింద చిన్న వర్షానికి నీళ్ళు అధికంగా చేరి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఉండేవని, ఈ సమస్య పరిష్కారానికి రైల్వే బ్రిడ్జి పై సాంటా మరియ స్కూల్ వద్ద నుండి లింగంపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ వరకు 124 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసారనీ, కానీ పెరుగుతున్న జనాభా మరియు ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రజా ప్రయోజనార్థం కొరకు గుల్మోహర్ పార్క్ టర్నింగ్ వద్ద నుండి లింగంపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ వరకు రోడ్ విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వీలైనంత త్వరగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి అలాగే భవిష్యత్తులో మరింతగా పెరగబోయే జనాభా,మరియు నిర్మాణాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు, గతంలో 2002 లో హిందూ, ముస్లిం, క్రిస్టియన్లకు కలిపి స్మశాన వాటికకు 5 ఎకరముల భూమిని కేటాయించారని, సరైన సౌకర్యాలు లేకపోవడంతో స్మశాన వాటికకు వెళ్ళడానికి సరైన మార్గంలేక, అలాగే వర్షాకాలంలో నీరు పోయే దారి రాంకీ వారు ఆక్రమించడంతో చేసేది లేక బురద నీటిలోనే ఖననం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు, గతంలో కాలనీ వాసులు కోర్టును సంప్రదించగా హద్దులు ఏర్పాటు చేసి కాలనీ వారికి అప్పగించాలని తీర్పు ఇచ్చిన అధికారులు నుండి సరైన స్పందన లేదని ఇకనైనా స్పందించి, ఆక్రమణలను తొలగించి, హద్దులు ఏర్పాటు చేసి, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి, ప్రత్యేక చొరవ తీసుకొని విద్యుత్తు దహన ప్రక్రియలకు అవసరమయ్యే ఏర్పాట్లు మరియు కనీస వసతులు కల్పించి తక్షణమే స్మశానవాటికను అభివృద్ధి చేసిప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని కోరామని, జోనల్ కమిషనర్ హేమంత్ గారు సానుకూలంగా స్పందిస్తూ త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి డివిజన్ కంటేస్టేడ్ కార్పొరేటర్ ఎల్లేష్, మాజీ డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, సీనియర్ నాయకులు రవి నాయక్, మన్యం కొండ సాగర్, ఆత్మారామ్, బీజేవైం అధ్యక్షులు మహేష్, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నామినేషన్ కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

భిక్కనూరు నవంబర్ 28 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు తొలి విడత నామినేషన్ల సందర్భంగా నామినేషన్ కేంద్రాన్ని ఆకస్మికంగా జిల్లా ఎస్పీ యంరాజేష్ చంద్ర ఆకస్మికంగా సందర్శించారు, ఎన్నికల కు శాంతిభద్రతల కోసం కట్టుదిట్టమైన పోలీస్ పర్యవేక్షణ, ఎఫ్ ఎస్ ఎస్ ఎస్ టి బృందాల ద్వారా సమగ్ర తనిఖీలు చేపడుతున్నట్లు, అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది తో మాట్లాడి నామినేషన్ ప్రక్రియ నిష్పక్షపాతంగా ప్రశాంతంగా పారదర్శకంగా కొనసాగాలని సూచించారు, ఎలాంటి అంతరాయం లేకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని ఆదేశించారు,ఎన్నికల భద్రత చర్యలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 25 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, 5 స్టాటిక్ సర్వే లైన్స్ టీం, 2 అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు, 3 అంతర్ జిల్లా చెక్పోస్టులు ఏర్పాటు చేయబడ్డాయి అని తెలిపారు, ఓటర్లను ప్రభావితం చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు, ఈ ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని రకాల చర్యలు తీసుకోబడుతున్నాయని జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర తెలిపారు.

## బోగస్ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్





- రెండేళ్లుగా చేసిన అభివృద్ధి శూన్యం
- అసమర్థ పాలన వల్లే యూరియా కొరత
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కెసిఆరే సీఎం
- స్థానిక సంస్థల్లో ఘన విజయం సాధించాలి
- రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల, నవంబర్ 28 తెలంగాణ పత్రిక):

బోగస్ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గం లోని దేవరుప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సన్నాహక సమావేశం జరగగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జీలు, నాయకులతో గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఎన్నికల్లో బరిలో నిలబడే అభ్యర్థుల జాబితా పై చర్చించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్లు గడిచిన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. గత తమ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి మాత్రమే పల్లెల్లో కనిపిస్తుంది అన్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలన వల్ల యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికలు తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు వచ్చినా కూడా కేసీఆర్ సీఎం అవుతారని ఆయన జోస్యం చెప్పారు. బతుకమ్మ చీరల పంపిణిలో అంతా మోసం జరిగిందన్నారు. కష్ట కాలంలో పార్టీలో పనిచేసి గెలుపుకు కృషి చేసిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయలేక పోయిందన్నారు. సర్వేలన్నీ మన వైపే ఉన్నాయని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చివరకు బీసిలను కూడా మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఒక దుర్మార్గుడి చేతిలో పడి నాశనం అవుతున్నదన్నారు. కెసిఆర్ హయంలో రాజుగా బ్రతికిన రైతులు కాంగ్రెస్ పాలనలో పస్థులుండాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. మండలంలో ప్రతి ఒక్క కార్యకర్తని కలుపుకొని పోయి పనిచేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి మెజార్టీ సీట్లు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. గడపగడపకు మన కార్యకర్త తిరిగి బోగస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను వాళ్లకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాలన్నారు. తొందర్లోనే కమిటీలు వేసి ప్రతి కార్యకర్తకి శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ఒక మోసపూరితమైన పథకమని ఆయన అన్నారు. బతుకమ్మ చీరలు బంధు పెట్టి ఇందిరమ్మ చీరలు అని మన ఆడబిడ్డలను మోసం చేసే కుట్ర జరిగిందని, ఆనాడు కెసిఆర్ అందరికి బతుకమ్మ చీరలు ఇస్తే నేడు ఈ మోసపూరిత కాంగ్రెస్ మహిళా సంఘంలో ఉన్న వారికే వారి పేరిటలోన్ తీసుకుని వారికి మాత్రమే ఇస్తున్నారన్నారు. ఆ అప్పు భారం కూడా మన ఆడబిడ్డల పైనే పడుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారు! తెలంగాణలో ఒక పెద్ద బ్లాక్మెయిలర్ చేతిలో ప్రభుత్వం నడవటం చాలా బాధాకరమైన విషయం.! రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ అడ్డగోలు హామీలు ఇస్తుంది దీనిపట్ల మనం అందరం జాగ్రత్తగా ఉండాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారు! కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పల్లాసుందర్ రామ్ రెడ్డి, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, ఇప్ప పృథ్వీ రెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ అధ్యక్షులు బసవ మల్లేశం, నాయకులు కూతాటి నరసింహులు, కొత్త జలంధర్ రెడ్డి, ఇంటి మల్లారెడ్డి, ఏల సుందర్, వంగ అర్జున్, మైదం జోగేశ్వర్, జెరిపోతుల సాయిలు, సుడిగేల హనుమంతు, తాటి పెల్లి మహేష్, చింత యాదగిరి, కారు పోతుల బిక్షపతి, కారు పోతుల యాదగిరి, కృష్ణమూర్తి, జోగు సోమ నరసయ్య, కొల్లూరు సోమయ్య, గండి పెల్లి యాకయ్య, అన్నా రపు యాదగిరి, మేకపోతుల నరసింహ, రచ్చ ఎల్లప్ప, కోటి రామ్, జనార్ధన్, రామ్ సింగ్, మడికొండ ఎల్లయ్య, దుబ్బాక రత్నాకర్ రెడ్డి, కత్తుల సుధాకర్, రాజన్న, మూడ రవి, దేవరుప్పుల మండలంలోని తాజా, మాజీ ముఖ్య నాయకులు, గ్రామ ఇంచార్జీలు, మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యూత్ సోషల్ మీడియా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- పార్టీ అభ్యర్థులను గెలిపించండి
- డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట పర్యటనను విజయవంతం చేయాలి.
- దుగ్గొండి మండలం సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట/దుగ్గొండి నవంబర్ 28 తెలంగాణ పత్రిక



కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. దుగ్గొండి మండలం గిర్నిబావి గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు పార్టీ బలపరిచిన అభ్యర్థిని ఒక్కతాటి పై నిలబడి గెలిపించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా డిసెంబర్ 5న నర్సంపేటకు సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయనున్నారని, సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.నర్సంపేట నుండి వరంగల్ వరకు 4 లైన్ల రహదారికి మెడికల్ కాలేజీ బిల్డింగ్, ఇంటిగ్రేటెడ్ స్కూల్ బిల్డింగ్ నిర్మాణం శంకుస్థాపన, దుగ్గొండి మండలం తొగ్గరాయి ఆర్ అండ్ బి రోడ్డు నుండి పొనకల్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం కోసం కూడా శంకుస్థాపన చేయనున్నారని వీటితో పాటు పాఖాల చెరువు ఆయకట్టు మరమ్మత్తులు కాలువల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని అన్నారు. గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయం కొరకు మండలాల వారీగా ఇంచార్జీలను కూడా నియమించామని,అందరూ సమిష్టిగా ఉండి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్స్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ మెంబర్ రామానంద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు,డాక్టర్ పులి అనిల్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు చుక్క రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా జ్యోతిబాపూలే వర్ధంతి

కామారెడ్డి ,నవంబర్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతిని పురస్కరించుకొని, ఈరోజు కామారెడ్డి జిల్లా కేంద్రం లోని మున్సిపల్ కార్యాలయం వద్ద గల మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి బహుజన లెఫ్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిగాధ సిద్ధిరాములు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"19వ శతాబ్దంలో జ్యోతిబాపూలే సమకాలీన కుల, లింగ, వివక్షతలకు వ్యతిరేకంగా చేసిన పోరాటం మొత్తం భారత సామాజిక చరిత్రలో ఒక ప్రధాన అధ్యయంగా నిలిచింది. 1827లో మహారాష్ట్ర గోవిందా రావు, చిన్నబాయి దంపతులకు జన్మించిన పూలే విద్యార్థిగా ఉన్నప్పుడు అమెరికా " స్వతంత్ర ఉద్యమం" "శివాజీ చరిత్ర" తమ స్పెయిన్ రచన మానవుని హక్కులు జాన్స్ రాసిన "స్వతంత్రం "వంటివి ప్రభావితం చేశాయి అన్నారు. ఉన్నత కులాలకు సంబంధించిన సామాజిక సమస్యలపైన సతీసహగమనం వంటి ఆచారాలను ఆయన వ్యతిరేకించారు. భర్త మరణించిన స్త్రీలు, అనాధ బాలల పునరావాసానికి అంకిత భావంతో పనిచేశారు . స్త్రీ విద్య కోసం పాఠశాలను ఏర్పాటు చేశారు . తన భార్య సావిత్రిబాయికి తనే చదువు చెప్పి ఆమెను తయారుచేసి ,ఈ పాఠశాలల నిర్వహణ బాధ్యతను అప్పగించారు. పూలే తన సంస్థల నిర్మాణ అవసరం కోసం కొంతకాలం క్వారీ కాంట్రాక్టర్ గా పని చేశారు. ఆ సమయంలో క్వారీ కార్మికుల కష్టాలను ప్రత్యక్షంగా చూశారు. సమస్యల పరిష్కారానికి ఎన్నోసార్లు ఆర్జీలు, విన్నపాలను బ్రిటిష్ గవర్నమెంట్ కు సమర్పించారు. అమాయకులైన కార్మికులను చైతన్యవంతులుగా మార్చడానికి వారికి అర్థమయ్యే భాషలో క్వారీల నిర్వహణలో జరుగుతున్న అవకతవకలను రాశారు. "సత్యశోధకు సమాజ్" అనే సంస్థను 1873లో స్థాపించి దాని ద్వారా శూద్రులకు విద్యను అందించడానికి ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేశారు. ఆయన సమాజ సేవకు మెచ్చిన ప్రజలు "మహాత్మా" అని బిరుదునిచ్చారు. ఆ విశ్రాంత పోరాట ఆశయాలను బహుజన లెఫ్ట్ పార్టీ రాబోయే రోజుల్లో బహుజన రాజ్యాధికార స్థాపనకు కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బి ఎల్ పిపార్టీ ప్రధాన కార్యదర్శి వడ్ల సాయికృష్ణ, బహుజన మహిళా సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గంగామణి, బీసీ విద్యార్థి సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, తెలంగాణ జన సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్, గిరిజన విద్యార్థి సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నర్సంపేటలో ఘనంగా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి

- ముఖ్య అతిథిగా జిల్లా ఓబీసీ చైర్మన్ ఓర్సు తిరుపతి
- బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్
- పాల్గొన్న వివిధ బీసీ సంఘాల, ప్రజా సంఘాల నాయకులు

నర్సంపేట నవంబర్ 28 తెలంగాణ పత్రిక



సంఘసంస్కర్త, బహుజనుల పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతిని వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని జ్యోతిరావు పూలే ప్రాంగణం వద్ద బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఓబీసీ చైర్మన్ ఓర్సు తిరుపతితో పాటు బిసి సంఘాల నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, దళిత ప్రజా సంఘాల జేఏసీ నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఓర్సు తిరుపతి మాట్లాడుతూ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే దేశానికే మొదటి గురువు అని కొనియాడారు. బీసీలు ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం మనదేనని దానికోసం మనం ఒకటి అయ్యే సమయం వచ్చిందని కావున జరగబోయే ఎన్నికల్లో బీసీ స్థానాలతో పాటు జల స్థానంలో కూడా బీసీలు పోటీ చేయాలని సూచించారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాల ఏర్పాటులో భాగంగా నేను నా వంతుగా మహాత్మ జ్యోతిరావు పూలే నిలువెత్తు విగ్రహాన్ని ఇస్తానని ప్రకటించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బహుజనుల కోసం నిస్వార్థంతో మహాత్మ జ్యోతిరావు పూలే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని అన్నారు. అదేవిధంగా 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఇవ్వడానికి కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల బీసీలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో చాలా నష్టపోతున్నారని అన్నారు. ఇప్పుడు జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో బీసీ రిజర్వుడు స్థానాలతో పాటు జనరల్ స్థానాలలో కూడా బీసీలు పోటీచేయాలని పోటీ చేసే బీసీలను గెలిపించుకునే బాధ్యత బిసి కులాల పైన ఉందని అన్నారు. రాబోయే కాలంలో బీసీలదే రాజ్యాధికారం అని కావున ఇప్పటికైనా బీసీ కులాలుగా వృత్తులు వేరైనా బీసీలమంతా ఒక్కటేనని గుర్తించుకోవాలని అన్నారు. రాష్టంలో జరుగుతున్న బీసీ రిజర్వేషన్ల పోరాటంలో బీసీ ఎస్సీ ఎస్టీ లు కలిసి పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ చైర్మన్ ఓర్సు తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు నామాల సత్య నారాయణ, బీసీ జేఏసీ వైస్ చైర్మన్లు కొల్లూరి లక్ష్మీనారాయణ, ఓర్సు సాంబయ్య, కందికొండ కుమార్, మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకులు జనగాం కుమార స్వామి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కల్లేపల్లి ప్రణదీప్ మాదిగ, దళిత ప్రజా సంఘాల కన్వీనర్ గద్ద వెంకటేశ్వర్లు, బీసీ పవర్ రాష్ట్ర నాయకులు ఆబోతు రాజు యాదవ్, బీసీ ఆర్టీసీ కన్వీనర్ రవి గౌడ్, బీసీ సంఘం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్ పెరక, భేతి భాస్కర్, మండల ఉపాధ్యక్షుడు మారపాక రమేష్ ముదిరాజ్, ధూపటి మనోహర్ గౌడ్, బీసీ యూత్ నాయకులు దేవోజు హేమంత్, కొయ్యడి సంపత్, సంగినేని లఖన్ ముదిరాజ్, మద్దెల కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన గౌరవ ఎమ్మెల్యే



నర్సంపేట నవంబర్ 28 తెలంగాణ పత్రిక

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో మాదన్నపేట ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన భవనం రూ.10 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించగా ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి .ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు పెండెం రామానంద్,పిఎస్ సిఎస్ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్స్ తిరుపతి, నియోజకవర్గ నాయకులు ముదిరాజ్ కుల సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే వర్ధంతి బీజేపీ నేతల నివాళులు



ఇల్లంతకుంట, నవంబర్ 28, తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే గారి 135వ వర్ధంతిని భూమల్ల అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.మహానీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూలే గారి సామాజిక సేవలు, సమానత్వం కోసం చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, మాజీ మండల అధ్యక్షులు నాగ సముద్రాల సంతోష్, జిల్లా నాయకులు మామిడి హరీష్, మండల నాయకులు కాట్నపెల్లి రవీందర్ రెడ్డి, పినికాశి అనిల్, బూత్ అధ్యక్షులు పిల్లి గోపాల్, కార్యకర్తలు పిల్లి బాలయ్య, అంతగిరి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తా - సీతారాం రెడ్డి

- కానిపర్తి గ్రామ సర్పంచ్ గా మొదటి నామినేషన్




కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(నవంబర్ 28 )

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని కకానిపర్తి గ్రామం లో కానిపర్తి గ్రామ సర్పంచ్ గా స్నేహ సేవ ఫౌండేషన్ చైర్మన్ నరేడ్ల సీతారాం రెడ్డి శుక్రవారం మొట్టమొదటి నామినేషన్ వేశారు. కానిపర్తి గ్రామంలో స్నేహ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ అనేక సేవలందిస్తున్న యువ నాయకులు నరేడ్ల సీతారామరెడ్డి పేరు తెచ్చుకున్నారు. ప్రజల అభ్యున్నతికి గ్రామ అభివృద్ధికి యువ నాయకులుగా స్వచ్ఛంద సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ప్రజల ఆశీర్వాదం పొందుతూ విజయం సాధించాలని ప్రజలు కోరుకుంటున్నారు. గ్రామ సర్పంచ్ గా విజయం సాధించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపదలో ఆదుకుంటూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని నాకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించి నా విజయానికి కృషి చేయాలని ప్రజలకు విన్నవించుకున్నారు.

## టీపీసీసీ చీఫ్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 28:

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసీసీ)అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, నూతనంగా ఎన్నికైన మెదక్ డీసీసీ అధ్యక్షులు అంజనేయులు గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆంజనేయ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు చలో కమిషనరేట్ జయప్రదం చేయాలి సిఐటియు



సంగారెడ్డి నవంబర్ 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

సంగారెడ్డిలో ఎన్హెచ్ఎం ఉద్యోగుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ ఈనెల 29వ తేదీన వైద్యశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి సిద్ధమయ్యారు.మూడు నెలలుగా వేతనాలు అందక ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి తెలిపారు. ఈ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన ఉద్యోగులకు పిలుపునిచ్చారు. అధిక సంఖ్యలో హాజరై తమ డిమాండ్లను వినిపించాలని ఉద్యమస్తులకు అందరికీ తెలిపారు. ఉద్యోగుల్లో కొందరు అవినీతిపరులుగా ఉంటున్నటు వంటి వేతనాలు ఇవ్వడానికి కార్మికులకు వైద్యశాఖ కమిషనర్ కార్యాలయం ఎందుకు భయపడుతుందని ఆయన సవాలు చేశారు. ఎప్పుడు అయినా ఉద్యోగులకు యూనియన్ తరపున కొట్లాడితే తప్ప సరైన జీతాలు ఇవ్వడం లేదని ఆయన మాట్లాడారు. ఇప్పుడైనా ముట్టడించే సమయంలో ఉద్యోగులు పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే కఠినంగా ధర్నాలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన తాసిల్దార్



జన్నారం మండల ప్రతినిధి నవంబర్28(తెలంగాణపత్రిక )

జన్నారం మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన నామినేషన్ దాఖలు కేంద్రాలను స్థానిక తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి పరిశీలించారు. శుక్రవారం మండలంలోని కవ్వాల్, తదితర గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రాలను పరిశీలించి ఆర్వోల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్, వార్డు స్థానాలకు ఆశావాహులు నామినేషన్లను దాఖలు చేస్తున్నారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, తదితరులు ఉన్నారు.ం

## రెండవ రోజు కొనసాగిన నామినేషన్ల ప్రక్రియ
## సర్పంచ్ 3, వార్డు స్థానాలకు 7 నామినేషన్లు



జన్నారం మండల ప్రతినిధి నవంబర్28(తెలంగాణపత్రిక)

జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నామినేషన్ దాఖలు ప్రక్రియ 2వ, రోజు కొనసాగింది.శుక్రవారం కవ్వాల్ గ్రామపంచాయతీ తో పాటు బంగారు తండా, హాస్టల్ తండా, కొత్తపేట్ సర్పంచ్, వార్డు స్థానాల ఆశావహులు తరలివచ్చారు. వారు తమ నామినేషన్ పత్రాలను ఆర్వో, ఏఆర్వోలకు సమర్పించారు. సర్పంచ్ 3,వార్డు స్థానాలకు 7 నామినేషన్లు వచ్చాయని ఆర్వో కుమారస్వామి తెలిపారు.

## అభివృద్ధి కోసమే వార్డు సభ్యుడిగా పోటీ




జన్నారం మండల ప్రతినిధి నవంబర్28(తెలంగాణ పత్రిక)

అభివృద్ధి కోసమే వార్డు సభ్యుడిగా పోటీ చేస్తున్నానని జన్నారం మండలంలోని పొన్కల్ గ్రామ 2,వ వార్డు అభ్యర్థి ఎం.డి. యూసుఫ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా శుక్రవారం ఆయన పొన్కల్ గ్రామపంచాయతీలో నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధితో పాటు, వార్డు అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. ప్రజల ఆశీస్సులతో తాను వార్డు సభ్యునిగా గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అయ్యప్ప స్వామి పడిపూజ లో కార్పొరేటర్ రావుల శేషగిరి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 28:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం, బాచుపల్లి పరిధిలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజలలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి. అనంతరం బాచుపల్లి మాజీ కార్పొరేటర్ ఆగం పాండు స్వామి, గురుస్వామి పిట్ల మల్లేష్ కుమారుని పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల శేషగిరి మాట్లాడుతూ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి కృపతో నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని కోరుకున్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతి బాపూలే 132వ వర్ధంతి వేడుకలు

-నివాళులర్పించిన ముదిరాజ్ మండల సంఘం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 28

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శాత్ర బోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే 132వ వర్ధంతి వేడుకలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే నిర్వహించిన ఆలోచన విధానం అంటరానితనం అక్షరాస్యత సామాన్య పౌరుడికి సమానత్వం కల్పించేందుకు రిజర్వేషన్లు ఉండాలని



ఆలోచన విధానాన్ని అందరు కూడా తూచా తప్పకుండా పాటించాలని ఆచరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల సంఘం అధ్యక్షులు శాత్రబోయిన లక్ష్మణ్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు శివంది దేవేందర్ మండల గౌరవ అధ్యక్షులు వీరబోయిన రమేష్ మండల ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు బిజెపి మండల అధ్యక్షుడు కోడే రమేష్ కోశాధికారి తోక దేవదాస్ మండల మత్స్యశాఖ అధ్యక్షులు నాగారం దేవేందర్ చాత్ర బోయిన బాలయ్య దండ బోయిన లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్) 25 ఏళ్ల ప్రస్థానం

-అభినందనీయమని తెలంగాణ ఎల్పీజెపి లేబర్ సెల్ అధ్యక్షుడు సురేందర్

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 28 తెలంగాణ పత్రిక

నిరుపేదల కోసం ఉపాధి%-%విద్యా అవకాశాలు అందించడంలో, బీహార్ ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని రామ్ విలాస్ పాశ్వాన్ ఏర్పాటు చేసిన లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్) 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎల్పీజెపి లేబర్ సెల్ అధ్యక్షుడు సురేందర్ అభినందనలు తెలియజేశారు. పార్టీ స్థాపకుడి ఆశయాలను కొనసాగిస్తూ చిరాగ్ పాశ్వాన్ బీహార్లో పార్టీని అంచెలంచెలుగా బలోపేతం చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం బీహార్లో పార్టీకి 5 మంది ఎంపీలు, 19 ఎమ్మెల్యేలు, 2 మంత్రి పదవులు లభించడం పార్టీ బలాన్ని సూచిస్తున్నదని పేర్కొన్నారు. రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్) విశేష విజయాలతో ప్రభంజనం సృష్టించనుందని సురేందర్ నమ్మకం వ్యక్తం చేశారు.

# సర్పంచ్ వార్డు మెంబర్ అభ్యర్థులకు తూప్రాన్ ఆర్డీవో సూచనలు

-తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక ఎన్నికల నామినేషన్ కౌంటర్ల పరిశీలన

-స్థానిక ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలని సూచన

-తూప్రాన్ ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి

-తూప్రాన్ సిఐ రంగాకృష్ణ

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,28 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక ఎంపీడీవో శాలిక టేలు సమక్షంలో ఏర్పాటు చేసిన స్థానిక పంచాయతీ ఎన్నికల నామినేషన్ కౌంటర్లను తూప్రాన్ రెవెన్యూ డివిజన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి తూప్రాన్ సీఐ రంగాకృష్ణ ఎస్సై శివానందం ఎంపీడీవో శాలిక తేలు తూప్రాన్ ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.... స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా తూప్రాన్





డివిజన్లో రెండో విడతలో మనోహరాబాద్ తూప్రాన్ చేగుంట నార్సింగి మండలాలలో అన్ని గ్రామాలలో ఎన్నికల నిర్వహించనున్నట్లు ఎట్టి ఎన్నికలకు ఆయా మండలాలలో ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సర్పంచ్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థులకు ఎన్నికల ప్రక్రియ గురించి నియామావళి నిబంధనల గురించి తెలిపారు.నామినేషన్ వేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళి ప్రకారం ధృవపత్రాలు సిద్ధం చేసుకోవాలని ఆదివారం నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని శనివారం నుండి ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ ధృవపత్రాలు అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా ఆర్డీవో తెలిపారు. శాంతియుత వాతావరణం లో నామినేషన్లు స్వీకరించడానికి అభ్యర్థులు నిబంధనలు పాటిస్తూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడా విజేతలకు బహుమతుల పంపిణీలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ : నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)

క్రీడల్లో ఓటమి చెందిన క్రీడాకారులు ఓటమికి కుంగి పోకుండా తిరిగి సాధన చేసి విజేతలు గా నిలవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సిసిఆర్ విద్యానిలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న 19వ సిఎస్ఏ జాతీయ స్థాయి క్రీడా పోటీల విజేత లకు బహుమతులు అందజేసి మాట్లాడారు. జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించి సీసీ ఆర్ విద్యా నిలయం కోదాడ కు జాతీయ స్థాయి లో వన్నె తెచ్చిందని కొనియాడారు. సిసిఆర్ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తి నీ కలిగి ఉండడమే ప్రదానం అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి వందలాది మంది విద్యార్థులు స్పోర్ట్స్ మీట్




లో పాల్గొనడం అభినందనీయం అన్నారు. కాగా తమిళం మాట్లాడి తమిళ నాడు రాష్ట్రం క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. క్రీడా కారులకు తన వంతు సహకారం అందిస్తున్నారు. విద్యా సంస్థలు విలువల తో కూడిన విద్యను అందించడం తో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రీడలతో విలువలు, క్రమ శిక్షణ అలవడు తాయన్నారు. కాగా పాఠశాల యాజ మాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కాగా గత నాలుగు రోజులుగా హెూరీ గా జరిగిన జాతీయ స్థాయి క్రీడలకు తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర లనుండి 29పాఠశాల ల నుండి 1450మంది కబడ్డి,వాలీబాల్, హ్యాండ్ బాల్, త్రో బాల్, బాస్కెట్ బాల్, స్పోర్ట్స్ ఈవెంట్స్ లో ప్రాతినిధ్యం వహించారు. ప్రోవిన్షియల్ సుపీరియర్ ఉడుముల శౌరీలు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ సుపీరియర్ జనరల్ సిస్టర్ ఆల్ఫోన్సా, సిస్టర్ నక్షత్రం, సిస్టర్ శాంతా మేరీ, సిస్టర్ ఇరుదయం జూలియట్, సిస్టర్ విజయ ఫాదర్ ఫజోసాఫ్ రెడ్డి పాఠశాల హెచ్ఎం సిస్టర్ అన్ జ్యోతి, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఎంఈఓ సలీం షరీఫ్,బాల్ రెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, లామ్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ నియంత్రణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

– డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ

హుజురాబాద్ నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నవంబర్ 21 నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ పక్షోత్సవాలను నిర్వహిస్తుంది,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలో డిసెంబర్ 4వ తేదీ వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ కుటుంబ నియంత్రణ శిబిరాలను నిర్వహిస్తుంది దీంట్లో భాగంగా జమ్మికుంటలో నిర్వహిస్తున్న కుటుంబ నియంత్రణ శిబిరాన్ని డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్ సందర్శించారు,ఈ సందర్భంగా ఆపరేషన్ చేసుకోవడానికి వచ్చిన వ్యక్తులకు కోత కుట్టు లేని నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ ఆపరేషన్ పై అవగాహన కల్పించడంతోపాటు ఆపరేషన్ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి



క్లుప్తంగా వివరించారు,శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించడంలో పురుషులు ముందుండాలని సూచించారు అర్హులైన పురుషులు నవంబర్ 29 వ తేదీ డిసెంబర్ 1వ తేదీ రోజులలో జమ్మికుంట ప్రభుత్వ సివిల్ హాస్పిటల్,డిసెంబర్ 2 మరియు 4 తేదీలలో హుజరాబాద్ ఏరియా హాస్పిటల్ లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకోగలరని ఇటువంటి కుటుంబ నియంత్రణ శిబిరాలను అర్హులైన పురుషులు సద్వినియోగం చేసుకోగలరని కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి సూపరిండెంట్ సివిల్ హాస్పిటల్, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్,సూపర్వైజర్ సదానందం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విజయంగా ముగిసిన అండర్ 14 ఎఫ్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు

**తెలంగాణ పత్రిక నవంబర్ 28 ధర్మారం**

గత మూడు రోజుల నుండి స్థానిక సోషల్ వెల్ఫేర్ బాలుర పాఠశాలలో నంది మేడారం లో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ఘనంగా ముగిశాయి బహుమతి ప్రధాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి శారద మేడం జిల్లా యువజన క్రీడా అధికారి ఏ సురేష్ ఏఎమ్ఓ షేక్ గారు పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపి బహుమతులు ఇవ్వడం జరిగింది జాతీయస్థాయిలో రాణించి రాష్ట్ర పేరు మంచిగ తీసుకురావాలని ఆశీర్వదించారు ఈ క్రీడా పోటీలలో ఇక్కడ ఘనంగా నిర్వహించిన మండల విద్యాధికారి ప్రభాకర్ గారిని SGF సెక్రటరీ లక్ష్మణ్ గారిని టోర్నమెంట్ ఆర్గనైజేషన్ కొమురయ్యను ముఖ్య అతిథులు అభినందించారు ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో బాలుర విభాగంలో ఖమ్మం



జట్టు మొదటి స్థానం సాధించగా రెండవ స్థానం వరంగల్ జిల్లా మూడవ స్థానం రంగారెడ్డి జిల్లా గెలుపొందారు అదేవిధంగా బాలికల విభాగంలో మొదటి స్థానం నిజామాబాద్ రెండవ స్థానం మహబూబ్నగర్ మూడవ స్థానం కరీంనగర్లు సాధించాయి విజేతలుగా నిలిచారు ఈ కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి తమ్ముడు రాజయ్య ప్రిన్సిపాల్ కే విద్యాసాగర్ 20ని రాజకుమార్ తెలంగాణ మోడల్ స్కూల్ ధర్మారం బహుమతులు అందించారు ఈ బహుమతులకు లైన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం వారు స్పాన్సర్ బై గా వ్యవహరించారు ఈ సందర్భంగా వారి చేతుల మీద బహుమతులు అందించారు ఇప్ప మల్లేశం అధ్యక్షులు తన్నీరు రాజేందర్ లయన్ రవీందర్ శెట్టి లయన్ కరీంనగర్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ గిన్నె లక్ష్మణ్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు వేల్పుల సురేందర్ దాసరి రమేష్ మరియు ధర్మారం మండల బాధ్యులు టీ సౌజన్య పిడి టీ.కుమార్ మమత స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కోర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ: నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)**

కోదాడ నూతన కోర్టు పనులు వేగవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అధికారులను,కాంట్రాక్టర్ ను ఆదేశించారు. శుక్రవారం కోదాడ కోర్టు నూతన భవన పెండింగ్ బిల్లులు 5 కోట్లు విడుదల అయిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ఆర్ అండ్ బి అధికారులు, భవన నిర్మాణ కాంట్రాక్టర్ ను పిలిచి బిల్డింగ్ ప్రోగ్రెస్ రిపోర్టు ఇవ్వాలని, ఏ రోజుకు ఆ రోజు పనులు, వారం వారం పనులు ఎంతవరకు జరుగుతున్నాయో రిపోర్టు ఇవ్వాలని, బిల్డింగ్ నిర్మాణ మ్యాప్ ను ప్రదర్శించాలని ఆదేశించారు. పెండింగ్ లో బిల్లు 5 కోట్ల రూపాయలు విడుదల అయినందున పనులు వేగం చేయాలన్నారు. 4 కోర్టుల బిల్డింగ్ లో అన్ని సౌకర్యాలు ఉండేలా చూస్తామని, కోర్టు నిర్మాణం పూర్తి అయ్యేవరకు ప్రతి బిల్లు ఆపకుండా చూస్తానని,పనులు కూడా ఏకకాలంలో అనేక పనులు చేయడానికి ఎక్కువమంది లేబర్ ను పెట్టి పనులు చేయించాలన్నారు. కోదాడ కోర్టులో న్యాయవాదుల



సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు న్యాయస్థానం కావాలని, మోతె మండలాన్ని కోదాడ కోర్టు పరిధిలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం ఇచ్చారు.నూతన కోర్టు 5 కోట్ల బిల్లులు విడుదల చేయించినందుకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ని న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. స్వతహాగా ఆర్కిటెక్చర్ అయిన ఎమ్మెల్యే గారు మొదటి అంతస్థులో కొన్ని మార్పులు సూచించారు, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ కోదాడ కోర్టులో 150 మంది న్యాయవాదులు



ప్రాక్టీసు చేస్తున్నారని,వందలాది మంది కక్షిదారులు రోజు కోర్టు కేసులు నిమిత్తం వస్తుంటారని అలాంటి కోర్టు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించేలా ఎమ్మెల్యే గారు చొరవ చూపాలని ,కోర్టులో సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య,సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావు, నాగుబండి కృష్ణమూర్తి, ఈదుల కృష్ణయ్య, సిలివేరు వెంకటేశ్వర్లు,కె.ఎల్.ఎన్. ప్రసాద్, సహాయ కార్యదర్శి నయీమ్,కోశాధికారి కోడూరు వెంకటేశ్వర్లు,బండారు రమేష్ బాబు, వి.ధనలక్ష్మి, హుస్సేన్, నవీన్,చలం,కె.మురళి,గట్ల నర్సింహారావు, సంపేట సుధాకర్,రహీం,బెల్లంకొండ గోవర్ధన్,సీతారామరాజు,దావీదు, మిర్యాల మంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్‌లో డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్‌కు ఘన స్వాగతం, సన్మాన కార్యక్రమం

**జుక్కల్ ఆర్ సి నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)**

జుక్కల్ నియోజకవర్గానికి తొలిసారి పర్యటన చేసిన కామారెడ్డి జిల్లా కొత్త డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుకు స్థానిక నాయకులు, కార్యకర్తలు పిట్లంలో స్వాగతం పలికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ తాను కామారెడ్డి జిల్లా నాయకులు, కార్యకర్తలందరితో కలసి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని, తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యత అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులకు, అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. డీసీసీ అధ్యక్ష పదవి తనపై మరింత బాధ్యతను ఉంచిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నిబద్ధతతో పని చేయాలని



పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ మల్లికార్జున్ ఒక సాధారణ కార్యకర్తగా ప్రారంభించి, గ్రామ నాయకుడిగా, మండల అధ్యక్షుడిగా, ఇప్పుడు జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా ఎదగడం కాంగ్రెస్ పార్టీలో సమన్యాయం, అవకాశాలు ఉన్నాయని స్పష్టతనిచ్చే ఉదాహరణ అని అన్నారు. నాయకుల కంటే



కార్యకర్తలే పార్టీ బలం అని, రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయాలు సాధించి వాటిని పార్టీ అధిష్టానానికి కానుకగా అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జన్నారం లో ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి

**జన్నారం మండల ప్రతినిధి నవంబర్28(తెలంగాణ పత్రిక)**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా బీసీ కులాల ఐక్య ఉద్యమ పోరాట సంఘం నాయకులు శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బహుజన వర్గాలకు అవగాహన, చైతన్యం కల్పించిన మహనీయుడు పూలే అని నాయకులు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసి కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్



కన్వీనర్ కాసెట్టి లక్ష్మణ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, కో కన్వీనర్ మూల భాస్కర్ గౌడ్, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం, బిఆర్ఎస్ జన్నారం మండలం ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, మండల పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న, బిఆర్ఎస్ మైనార్టీ నాయకుడు ఫజల్ ఖాన్, బొడ్డు రామన్న,దాసరి రాజన్న, బైరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు కిలోల గంజాయిలో ఐదేళ్ల జ్కెలు శిక్ష

**-రూ. 25,000 జరిమానా**

**సంగారెడ్డి నవంబర్ 28(తెలంగాణ పత్రిక) ప్రతినిధి**

ఒరిస్సా నుంచి ఐదు కిలోల గంజాయిని అక్రమ రవాణ చేసిన సరజిత బిశ్వాస్ (36) అనే ఒరిస్సా మల్కాన్‌గిరి జిల్లాకు చెందిన నిందితుడికి సంగారెడ్డి ఫస్టు క్లాస్ అడిషనల్ సేషన్ కోర్టు న్యాయమూర్తి జయంతి ఐదు సంవత్సరాల జ్కెలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా శుక్రవారం విధించారు. 2019లో ఒరిస్సా నుంచి గంజాయిని సంగారెడ్డిలో అమ్మకానికి తీసుక వచ్చిన బిశ్వాస్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై హెచ్ఏ మోహన్ కుమార్



పట్టుకున్నారు. ఈ కేసును సంగారెడ్డి సీఐగా ఉన్న మధుబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో నిందితుడికి ఐదేళ్ల జ్కెలు శిక్ష విధించారు. ఇదే రోజు మరో కేసులో నలుగురికి పదేళ్ల పాటు శిక్షలు విధించారు. సంగారెడ్డిలో రెండు కేసుల్లో ఐదుగురికి శిక్షలు పడడానికి కృషి చేసిన ఎక్సైజ్ సిబ్బందిని మెదక్ డిప్యూటి కమిషనర్ జె.హరి కిషన్, ఈఎస్ శ్రీనివాసరావులు అభినందించారు.

# బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు బంద్::ఎస్ఐ గణేష్



**ముస్తాబాద్ నవంబర్ 28(తెలంగాణ పత్రిక )**

ముస్తాబాద్ మండలంలో బెల్ట్ షాపు యజమానులపై బైండ్ చేయబడిందని స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు.బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలకు అనుమతి లేదని,అలా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని,ముస్తాబాద్ లో ఒక బెల్ట్ షాప్ పై కేసు నమోదు అయ్యిందని తెలిపారు.

# సిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న దేవరుప్పుల ఎస్సై



**దేవరుప్పుల, నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):**

ఇటీవల జరిగిన లోక్ అదాలత్ లో వర్ధన్నపేట సబ్ డివిజన్ పరిధిలో దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్ అత్యధిక కేసులను రాజీమార్గంలో పరిష్కరించినందుకుగాను వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సృజన్ కుమార్ ను సి పి అభినందించారు.

# సాయి ప్రశాంతి స్కూల్లో ఘనంగా స్టూడెంట్ కాన్ఫరెన్స్



**దేవరుప్పుల), నవంబర్ 28 తెలంగాణ పత్రిక):**

దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ హై స్కూలు లో శుక్రవారం ఎస్ఎల్సి (స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్) అండ్ పీటీఎం(పేరెంట్స్ టీచర్స్ మీటింగ్)లో భాగంగా ఈ విద్యా సంవత్సరం లో ప్రైమరీ – అప్పర్ ప్రైమరీ విద్యార్థులకు విద్యాబోధనలో నూతన టెక్నాలజీ (లీడ్ కర్రీ క్యులం)LEAD Curriculum ఆక్టివిటీ బేస్డ్ విద్య గురించి ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు తెలియ చేశారు. l.k.g తరగతి నుండి ఐదవ తరగతి విద్యార్థులు చేసిన విజ్ఞాన ప్రదర్శన తల్లిదండ్రులు తిలకించి,విద్యార్థులను,ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ తోటకురి.పాండు కృష్ణ, ప్రిన్సిపల్ తోటకురి.స్వప్న , లీడ్ అకాడమిక్ అడ్వైసర్ కిషోర్ వారణాసి, బిక్షపతి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

**-కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్**



**కోదాడ : నవంబర్ 28 (తెలంగాణ పత్రిక)**

పి ఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నేటితో ముగిసిన పిఎం శ్రీ పాఠశాల స్థాయి క్రీడా పోటీలు. కోదాడ మండల విద్యాధికారి క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి. ఆటల ద్వారా శారీరక మానసిక వికాసం జరుగుతుంది. క్రీడా పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో శారీరకధృడత్వంతో పాటు ఓటమిని గెలుపును స్వీకరించడం, విద్యార్థుల మధ్య సాహిత్యం పెరుగుతుందని తెలిపినారు. పీఎం శ్రీ పాఠశాల స్థాయిలో కబడ్డీ ,కోకో, వాలీబాల్, రన్నింగ్ ,షాట్ పుట్ పోటీలలో బాలురు బాలికల విభాగంలోఎంపిక చేయబడిన జట్టు విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పి డి సునీల్ కుమార్, పి ఈ టి రమాదేవి, పీ ఈ టి కళ్యాణ్, సాయి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం


## నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించిన డాక్టర్ సత్యనారాయణ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 28

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి మండల పిఎంపి ఆర్ఎంపి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ శుక్రవారం రోజున ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు మండల ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అబ్దుల్ రహీం ఉపాధ్యక్షులుగా లింగారెడ్డి గారి అర్జున్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా అరిగే రమేష్ సహాయ కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్ కోశాధికారిగా సిరిపురం అంజయ్య లతోపాటు కార్యవర్గ సభ్యులు షబ్బీర్ లను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మల్లు గారి శ్రీనివాస్ గౌడ్ నర్సింలు రమేష్ శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు

## విజయవంతంగా అరుదైన శస్త్ర చికిత్స. మహిళ గుండెలో ఉబ్బిపోయిన ప్రధాన రక్తనాళం

- పనిచేయకుండా పోయిన అయోర్టిక్ వాల్వ్,
- గుండెలోకి తిరిగి వచ్చేస్తున్న రక్తసరఫరా,
- దీంతో తీవ్రమైన ఒత్తిడి, గుండె గదుల వ్యాకోచం,
- ఆరుగంటల శస్త్రచికిత్సతో సరిచేసిన కొండాపూర్ కిమ్స్ వైద్యులు,



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 28,

శరీరం మొత్తానికి గుండె అత్యంత కీలకమైన అవయవం. కానీ 49 ఏళ్ల మహిళకు గుండెలో తీవ్రమైన సమస్య తలెత్తింది. ఆమెకు గుండె ప్రధాన రక్తనాళం తీవ్రంగా ఉబ్బిపోయింది. ఈ రక్తనాళమే గుండె నుంచి శరీరంలోని ఇతర భాగాలకు రక్తాన్ని సరఫరా చేస్తుంది. దానికితోడు అయోర్టిక్ వాల్వ్ కూడా పనిచేయట్లేదు. ఫలితంగా శరీరంలో ఇతర భాగాలకు వెళ్లాల్సిన రక్తం దానికి బదులు వెనక్కి గుండెలోకి వచ్చేస్తోంది. దీనివల్ల గుండె గదులపై తీవ్రంగా ఒత్తిడి పెరిగిపోయి, గుండె వ్యాకోచించింది. ఆ మహిళకు ఆరు గంటల పాటు సుదీర్ఘమైన, హైరిస్క్ గుండె శస్త్రచికిత్స చేసి, కిమ్స్ కొండాపూర్ వైద్యులు ఆమెను ప్రాణాపాయం నుంచి కాపాడారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన చీఫ్ కన్సల్టెంట్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ నిసర్గ తెలిపారు. ఈ సమస్యల కారణంగా ఆమెకు విపరీతమైన ఆయాసం వస్తూ, కొద్ది దూరం కూడా నడవలేకపోతున్నారు. తన రోజువారీ పనులు కూడా చేసుకోలేకపోతున్నారు. భర్త లేని ఆమెకు ఇటీవలే చదువు పూర్తయ్యి, ఇంకా ఉద్యోగం రాని కుమారుడు ఉన్నాడు. దాంతో తన నిత్యజీవిత అవసరాలకు కూడా సోదరులపై ఆధారపడాల్సి వస్తోంది. అనారోగ్యం తీవ్రంగా ఉండడంతో ఆమె సోదరులు ఎంతో నమ్మకంతో కిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. డాక్టర్ ఆలూరి రవికుమార్ నేతృత్వంలోని నిపుణులైన కార్డియాలజీ బృందం ఆమెకు శస్త్రచికిత్సకు ముందు అవసరమైన గుండెవైద్య పరీక్షలు చేశారు. ఈ కేసు సంక్లిష్టత గురించి ముందే కుటుంబసభ్యులకు కౌన్సెలింగ్ చేశారు. పూర్తిగా ఉబ్బిపోయిన బృహద్ధమని, పాడైపోయిన అయోర్టిక్ వాల్వ్‌లను తొలగించి, వాటికి బదులు కృత్రిమ అయోర్టా మరియు వాల్వు అమర్చడానికి డాక్టర్ నిసర్గ నేతృత్వంలో శస్త్రచికిత్స మొదలైంది. దీన్ని వైద్య పరిభాషలో మోడిఫైడ్ బెంటాల్ ప్రొసీజర్ అంటారు. ఆరు గంటల పాటు సుదీర్ఘంగా ఈ శస్త్రచికిత్స కొనసాగింది. అనుకున్న దానికంటే వేగంగా పేషెంట్ కోల్కోడం విశేషం. 'ఇలాంటి సమస్యలను త్వరగా గుర్తించి, వీలైనంత వెంటనే వైద్యుల వద్దకు వెళ్ళడం చాలాముఖ్యం. వాపు వచ్చిన బృహద్ధమని ఎప్పుడైనా పగలొచ్చు, అలా జరిగితే వెంటనే రోగి మరణిస్తారు. సరైన సమయానికి మార్చడంతో రోగి ఇప్పుడు ఇక సాధారణ జీవితం గడపొచ్చు. కొత్తగా వస్తున్న కృత్రిమ అవయవాలు, హీమోస్టాటిక్ పద్ధతులు ఇలాంటి సంక్లిష్ట గుండె శస్త్రచికిత్సల నుంచి రోగులు కోలుకునే విధానాన్ని సమూలంగా మార్చాయి. వీటివల్లే రోగులు చాలా త్వరగా కోలుకుని, సాధారణ జీవితంలోకి వెళ్తున్నారు" అని డాక్టర్ నిసర్గ చెప్పారు. శస్త్రచికిత్స చేసిన బృందంలో చీఫ్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ నిసర్గ, కార్డియాక్ సర్జన్ డాక్టర్ వినీత్, కార్డియాక్ ఎనస్థీషియాలజిస్టులు డాక్టర్ దివ్య, డాక్టర్ గోరింత, డాక్టర్ భవాని, సీనియర్ సర్జికల్ అసిస్టెంట్ మనో, సీనియర్ క్లినికల్ పెర్ఫ్యూజనిస్టులు దయాకర్ స్వామి, జగన్ మోహన్, అభిషేక్ ఉన్నారు.

## పటాన్చెరులో ఘనంగా ప్రారంభమైన అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి కోకో క్రీడోత్సవాలు

లాంచనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్
క్రీడలు, క్రీడాకారులకు సంపూర్ణ సహకారం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 28 తెలంగాణ పత్రిక





విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా సహకారం అందిస్తే భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ప్రాతినిధ్యం వహించే అవకాశాలు లభిస్తాయని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన 44వ తెలంగాణ అండర్ 14 ఖో ఖో బాల%-%బాలికల అంతర్ జిల్లాల చాంపియన్షిప్%-%2025 పోటీలను టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, కోకో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జంగా రాఘవ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థి విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గ కేంద్రాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విద్యార్థులకు క్రీడల పై ఆసక్తి పెంపొందించేలా నిరంతరం ఉచిత శిక్షణ, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీలకు సైతం అతిథ్యం అందించబోతున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు జరగనున్న క్రీడోత్సవాలకు సంపూర్ణ సహకారం అందిస్తూ అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. TGIIC చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనే విధంగా క్రీడాకారుల శిక్షణ అందిస్తోందని తెలిపారు. ఈ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కోకో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి కిషన్, కార్యదర్శి శ్రీకాంత్, మైత్రి క్రికెట్ల అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బిస్లరి లో చట్ట వ్యతిరేకంగా తొలగించిన కార్మికులను వెంటనే పునర్నియమించాలి

-బిస్లరి కార్మికుల పోరాటానికి శాండ్విక్, పార్లే యూనియన్ల సంపూర్ణ మద్దతు
-న్యాయం జరిగే వరకు ఐక్య పోరాటం కొనసాగించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి. పాండురంగారెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 28 తెలంగాణ పత్రిక






పటాన్‌చేరు ఐడీఏ పాశమైలారం పారిశ్రామిక వాడలో బిస్లరీ పరిశ్రమలో చట్ట విరుద్ధంగా తొలగించిన కార్మికులను వెంటనే తిరిగి డ్యూటీలకు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి. పాండురంగారెడ్డి, బిస్లరీ యూనియన్ అధ్యక్షులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహించిన కార్మికుల ఆందోళనకు శాండ్విక్, పార్లే ఎంప్లాయీస్ యూనియన్లు సంఘీభావ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ, "యూనియన్ ఏర్పాటు చేసుకోవడం కార్మికుల హక్కు. యూనియన్ పెట్టుకున్నందుకు యాజమాన్యం కక్ష సాధింపు చర్యలకు దిగడం చట్ట విరుద్ధం" అని అన్నారు. తొలగించిన కార్మికులకు 28 రోజులు పూర్తి అయినా యాజమాన్యం స్పందించకపోవడం దారుణమని ఆయన పేర్కొన్నారు. న్యాయం జరిగే వరకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మాణిక్ మాట్లాడుతూ, తొలగించిన కార్మికులను బే షరతుగా తక్షణమే తిరిగి పని మీదకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారులు దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉద్యోగులను తొలగించడం అన్యాయమని పార్లే యూనియన్ ట్రెజరర్ రాజశేఖర్ పేర్కొన్నారు. బిస్లరీ కార్మికుల న్యాయపోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. బిస్లరీ యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే పెద్ద ఎత్తున పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని యూనియన్లు హెచ్చరించాయి. ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ ఆఫీస్ బేరర్ సదాశివరెడ్డి, పార్లే యూనియన్ జనరల్ సెక్రటరీ సంతోష్ గౌడ్, నాయకులు వాసుదేవరావు, రాజు, శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, జాయింట్ సెక్రటరీలు కృష్ణకుమార్, అజయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సతీష్ గౌడ్, కమిటీ సభ్యులు రాము, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి: కలెక్టర్ డాక్టర్ సత్యశారద

-సైన్స్ ఫెయిర్ ను సందర్శించిన కలెక్టర్ సత్య శారద
-రెండవ రోజు వరంగల్ జిల్లా సైన్స్ ఫెయిర్ కు పోటెత్తిన విద్యార్థులు ు
- శాస్త్రీయ ఆవిష్కరణలకు వేదిక అయిన ప్రదర్శన
-6000 మంది విద్యార్థులు, వెయ్యి మంది ఇతర సందర్శకుల రాక

వరంగల్ జిల్లా నవంబర్ 28 తెలంగాణ పత్రిక






విద్యార్థి దశ నుండే సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు.వరంగల్ ఉర్సు గుట్ట తాళ్ళపద్మావతి ఇంటర్నేషనల్ పాఠశాలలో జరుగుతున్న ఇన్స్పైర్ అవార్డ్స్ మనక్ మరియు ఆర్ బి వి పి సైన్స్ ఎగ్జిబిషన్ కి రెండవ రోజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిధిగా హాజరై ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించి విద్యార్థుల ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ అభినందనలు తెలిపారు.ఉదయం నుంచే విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శాస్త్రాభిమానులు బారులు తీరారు. వివిధ పాఠశాలల నుండి వచ్చిన బాలబాలికలు తమ ప్రతిభను శాస్త్రీయ ఆలోచనలతో సమన్వయం చేస్తూ, సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపే విధంగా రూపొందించిన మోడళ్లు ప్రదర్శించారు.విద్యార్థులు సైన్స్ ఫెయిర్ స్ఫూర్తితో మున్ముందు మరిన్ని ఉత్తమమైన ప్రాజెక్టులు రూపొందించాలని, పాఠశాల స్థాయి నుండి సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ను ఉపాధ్యాయులు ఉపయోగించుకోవాలని, విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించేలా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని 85 ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల, కస్తూర్బా, టెక్నికల్ పాఠశాలల నుంచి 6000 మందివిద్యార్థులు పాల్గొన్నారు. వెయ్యికి పైగా ఇతరులు వీక్షించారు.శాస్త్రం పట్ల విద్యార్థుల ఆసక్తి, ప్రయోగ పరిజ్ఞానం, సృజనాత్మకత చూసి సందర్శకులు ముచ్చటపడ్డారు. అటవీశాఖ మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. జీవవిజ్ఞానం, పర్యావరణ సంరక్షణ, నీటి నిర్వహణ, పునర్వినియోగ శక్తులు, వ్యవసాయ యాంత్రీకరణ, సుస్థిర అభివృద్ధి, రోబోటిక్స్, టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలు వంటి విభాగాల్లో విద్యార్థులు సరికొత్త నమూనాలు ప్రదర్శించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ "గ్రామీణ, పట్టణ, ఆదివాసి పరిసరాల నుంచి వచ్చిన విద్యార్థులు శాస్త్రీయమైన ఆలోచనలతో ముందుకు రావడం ఇది భారత భవిష్యత్తుకు గొప్ప సంకేతమన్నారు. శాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందించడం, ప్రయోగాత్మక జ్ఞానం పాఠశాల స్థాయి నుంచే పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం" అన్నారు. జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విభిన్న ఆలోచనలతో విద్యార్థులు వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించడం సంతోషదాయకమన్నారు. డిసెంబర్ రెండవ వారంలో రాష్ట్రస్థాయిలో జరిగే ప్రదర్శనలో జిల్లా స్థాయిలో ఉత్తమంగా ఎంపికైన ప్రాజెక్టులను పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల వినూత్న ప్రాజెక్టులు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. రైతులకు ఉపయోగపడే స్మార్ట్ సీడ్ ప్లాంటర్, అప్రమత్తత కలిగించే రోడ్ యాక్సిడెంట్ అలర్ట్ సిస్టమ్, నీటి కొరత నివారణకు గ్రౌండ్ వాటర్ రీచార్జ్ మోడల్, పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్, పారిశుద్ధ్యానికి సెన్సార్ ఆధారిత డస్ట్ బిన్, అనారోగ్యాలను పర్యవేక్షించే హెల్త్ మానిటరింగ్ బ్యాండ్, శారీరక శ్రమ తగ్గించే శ్రామికుల కోసం బరువుల మోయు యంత్రం లాంటి ప్రాజెక్టులు సందర్శకుల ప్రశంసలు అందుకున్నాయి.పాఠశాల విద్యార్థుల్లో సమాజ సేవ భావన పెంపొందించేందుకు, సమస్యలను శాస్త్రీయ పద్దతిలో విశ్లేషించి పరిష్కార మార్గాలను ఆచరణలోకి తేవడానికి ఈ వేదిక ఎంతగానో దోహదపడుతోందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో టీమ్ వర్క్, పరిశోధనా దృక్పథం, ప్రదర్శన నైపుణ్యం, సాంకేతిక సామర్థ్యాల పెంపుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని అన్నారు.ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ మనకు తెలిసిన పాఠశాల జ్ఞానం పుస్తకాల వరకే కాకుండా ప్రయోగాల రూపంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్చే అవకాశం ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ మనకు ఇచ్చింది. ఈ వేదిక మా లోతైన ఆలోచనలకు ప్రోత్సాహం ఇచ్చింది" అని చెప్పారు.ప్రదర్శనను సందర్శించిన తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభ పట్ల ఆనందం వ్యక్తం చేసారు "ఈ తరం పిల్లల్లో శాస్త్రీయ చైతన్యం పెరగడం ఎంతో ఆనందం. భవిష్యత్తులో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, పరిశోధకులు తయారుకావడానికి ఇది గొప్ప పునాది" అని అన్నారు.కాలుష్యాన్ని తగ్గించడం ఎలా అనే అంశంపై ఈరోజు సెమినార్ కార్యక్రమము నిర్వహించబడిందని, రేపు ముగింపు కార్యక్రమం ఉందని, వివిధ పాఠశాలలు విద్యార్థులను సైన్స్ ఫెయిర్ కు పెద్ద ఎత్తున తీసుకుని రావాలని డిఇఓ రంగయ్య నాయుడు ,జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ కోరారు.

# నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలి

**-నామినేషన్ పత్రంలో ఖాళీలు ఉంచకూడదు.**
**-జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్.**

ఏటూరునాగారం(ములుగు) నవంబర్28 తెలంగాణ పత్రికములుగు జిల్లా స్టాఫర్:

గ్రామ పంచాయతీ ఎన్నికలలో నామినేషన్ వేసే అభ్యర్థులు పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు వహించాలని , నామినేషన్ పత్రం లో ఖాళీలు ఉంచకూడదని ఈ క్రింది సూచనలు పాటించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో నామినేషన్ దాఖలు పై పలు సూచనలు.

1.నామినేషన్‌తో పాటు ఇద్దరు సాక్షులతో సెల్ఫ్ డిక్లరేషన్ దాఖలు చేయాలి. ఎవరైనా అభ్యర్థి నామినేషన్‌తో పాటు సెల్ఫ్ డిక్లరేషన్‌ను దాఖలు చేయడంలో విఫలమైతే, అతను/ఆమె దానిని నామినేషన్ వేసే చివరి తేదీ సాయంత్రం 5.00 గంటలలోపు దాఖలు చేయాలి. డిక్లరేషన్ కోసం అఫిడవిట్ కానీ, నోటరీ కానీ అవసరం లేదు.

2. అన్ని నిలువు వరుసలను పూరించాలి. ఏ కాలమ్‌ను ఖాళీగా ఉంచకూడదు. ఏదైనా వస్తువుకు సంబంధించి అందించడానికి సమాచారం లేకుంటే, సందర్భానుసారంగా “నిల్” లేదా “వర్తించదు” అని పేర్కొనాలి.

3. స్వీయ-డిక్లరేషన్ టైప్ చేయాలి లేదా స్పష్టంగా మరియు చక్కగా వ్రాయాలి. అభ్యర్థులు నామినేషన్ పత్రాన్ని పూర్తిగా నింపవలసి ఉంటుంది ఎక్కడ ఖాళీలు ఉంచకూడదు.

4. పోస్టల్, బ్యాంక్ ఖాతా లేదా ఇతర బ్యాంక్ లలో ఖాతాలు అయినా నామినేషన్ వేసే అభ్యర్థి నూతన బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీసుకోవాలి.

5. ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల అభ్యర్థులకు కుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా జత చేయాలి.

6. సర్పంచ్, వార్డ్ మెంబర్ సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసి ఉంటుంది. పై సూచనలను నామినేషన్ వేసే అభ్యర్థులు తప్పక పాటించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వానికి ఎం సి పి ఐ (యు) డిమాండ్

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 28.



మియాపూర్ ప్రభుత్వ పాఠశాలను పూర్తిగా నిర్మాణం చేసి అక్కడ చదువుతున్న పేద విద్యార్థులకు అందుబాటులో తేవాలని, యం సి పి ఐ (యు) మియాపూర్ డివిజన్ కమిటీ కార్యదర్శి సహాయ కార్యదర్శులు ఇస్లావత్ దశరథ్ నాయక్ పల్లె మురళి, మియాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకి 2023 సం”లో నూతనంగా 1 కోటి 51 లక్షల రూపాయలతో శిలాఫలకం వేసి దాదాపు మూడు సంవత్సరాల అవుతున్నఇంకా పాఠశాల భవన నిర్మాణం అసంపూర్ణంగా కట్టి వదిలేయడం వల్ల దాదాపు 900 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో గదులు సరిగ్గా లేకపోవడం వలన ఒక్కొక్క తరగతులలో 70 మంది విద్యార్థులను కూర్చోబెట్టి విద్యార్థులకు చదివించడం జరుగుతుంది. తద్వారా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు కావున వెనువెంటనే స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నిన్న సర్వసభ్య సమావేశంలో ప్రతి కార్పొరేషన్ కి 3 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తామని గ్రేటర్ హైదరాబాద్ మేయర్ చెప్పడం జరిగింది. అందులో కార్పొరేటర్ ప్రియారిటీగా ప్రజా సంక్షేమం అవసరం కొరకు వినియోగించుకోవచ్చు అందులో నుంచి 30 లక్షల రూపాయలు అసంపూర్ణంగా నిర్మాణమై ఉన్న పాఠశాల భవనం పని పూర్తి చేయుటకు కేటాయించాలని యం సి పి ఐ (యు)మియాపూర్ డివిజన్ నాయకత్వం డిమాండ్ చేయడం జరిగింది. - అదేవిధంగా పాఠశాలలో గత పది సంవత్సరాలుగా ఉన్న మీ సేవ సెంటర్ ని తొలగించాలి - మంజూరైన ఒక కోటి 51 లక్షల రూపాయలు ఎక్కడ వినియోగించారు పాఠశాల భవనానికి వినియోగిస్తే భవనం అసంపూర్ణంగా ఎందుకుంది అనేది ప్రజలకు సమాధానం డిమాండ్ చేశారు. మియాపూర్ ప్రభుత్వ పాఠశాలను పూర్తిగా నిర్మాణం చేసి ఎక్కడ చదువుతున్న బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులకు, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోయం సి పి ఐ (యు) మియాపూర్ కార్యదర్శి వర్గ సభ్యులుకార్యదర్శి వర్గ సభ్యులు యం డి సుల్తానా బేగం, జి శివాని, ఎండి రజ్జియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర పర్యటనలతో విషయ పరిజ్ఞానం పెరుగుతుంది

జన్నారం మండల ప్రతినిధి నవంబర్28(తెలంగాణ పత్రిక)



క్షేత్ర పర్యటనలతో విద్యార్థులలో విషయ పరిజ్ఞానం పెరుగుతుందని జన్నారం మండలంలోని కిష్టాపూర్ జడ్పీ పాఠశాల హెచ్.ఎం జి.రాజన్న,ఒకేషనల్ టీచర్ డి.శేఖర్ అన్నారు. ఆ పాఠశాలలో ఉన్న ఒకేషనల్ లో ప్రభుత్వం కొత్తగా ట్రేడర్స్ కోర్సును ప్రవేశపెట్టింది. దీంతో ఆ కోర్సులో చదువుతున్న విద్యార్థులు శుక్రవారం జన్నారం లోని పలు దుకాణాలను సందర్శించి వ్యాపారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, షాపు యజమాని,విద్యార్థులు పాల్గొన్నారు.

# సౌత్ క్యాంపస్ డిపార్ట్మెంట్ ఆఫ్ హిస్టరీ లో గెస్ట్ లెక్చర్

కామారెడ్డి, నవంబర్ 28, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)



ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.దిమే రాజారెడ్డి “చరిత్ర నాణేలు “పైన లెక్చర్ నిర్వహించడం జరిగింది. వక్త అయినటువంటి రాజారెడ్డి మాట్లాడుతు నాణేలు చరిత్ర నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించాయి అని, శాతవాహన నాణేల గురించి వివరిస్తూ శాతవాహనులు తెలంగాణ ప్రాంతానికి చెందినవారు అని నిరూపించడం లో నాణాల పాత్ర ఉందని శాతవాహన నాణాలు చాలా వరకు తెలంగాణ కి చెందిన కోటిలింగాల,పెద్ద బంకూరు, కొండాపూర్ ఫనిగిరిలో లభించినవి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో ముఖ్యఅతిది తో పాటు ప్రిన్సిపాల్ ప్రో. సుధాకర్ గౌడ్, హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ హిస్టరీ డా.బి. అంజయ్య, డా. పోతన్న, వై. వెంకటరెడ్డి, డా.మహిపాల్ ,యితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో రౌడీషీటర్లు సత్ప్రవర్తన తో మెలగాలి..

**-వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి**

వీణవంక ప్రతినిధి, నవంబర్ 28 ( తెలంగాణ పత్రిక).



స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా వీణవంక మండలంలోని సుమారు 30 రౌడీషీటర్స్, బెల్ట్ షాప్ యజమాలను బైండోవర్ చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ.. ? రౌడీ షీటర్లు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని, సత్ప్రవర్తనతో మెలగాలని, పోలింగ్ రోజున ఓటర్లు నిస్సంకోచంగా వచ్చి తమ ఓటు హక్కును ఎవరైనా ఓటర్లను బెదిరించినా, ప్రలోభాలకు గురి చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.ఎన్నికల సందర్భంగా ఎవరైనా మద్యం అమ్మిన కేసు నమోదు చేస్తామని తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని

**-రైల్ రోకోచేసిన ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసిన పోలీసులు**

కామారెడ్డి, నవంబర్ 28, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రైలు రోకో నిర్వహించారు. రైలు పట్టాలపై బైఠాయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూబీసీ బిల్లు కోసం బీజేపీ ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లును పార్లమెంటులో పెట్టి ఆమోదింప చేయలేని బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తమ పదవులకు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించి ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో 17% మాత్రమే రిజర్వేషన్ అమలు చేయడం పట్ల మండిపడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయాన్ని తెలుసుకున్న స్థానిక పోలీసులు, రైల్వే పోలీసులు వచ్చి కవితను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆమెను కారులో తీసుకు వెళ్తుండగా రోడ్డు పొడవునా జాగృతి కార్యకర్తలు వాహనానికి అడ్డు తగిలారు. వారిని అడ్డు తొలగించేందుకు పోలీసులు తీవ్రంగా కష్టపడ్డారు.

# డ్రై డే కార్యక్రమం



భిక్కనూరు, నవంబర్ 28 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలోని అన్ని గ్రామాలు ప్రతి శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మరియు ఇన్చార్జి జిల్లా వైద్య శాఖ అధికారి విద్య ఆదేశాల మేరకు డ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, అన్ని పాత్రలను, నీటి తొట్టిలను శుభ్రం చేసుకుని ఎండిన తర్వాత నీటిని నింపుకోవాల్సిందిగా సూచించారు, నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు పుట్టి కొత్త కొత్త వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున దోమలు పుట్టకుండా, తగిన జాగ్రత్తలు తీసుకోని, మలేరియా డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడకుండా మనకు మనమే రక్షణ కల్పించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ పర్యవేక్షణలో జరిగింది, ఆశ వర్కర్లు,ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది రాజమణి సువర్ణ పాల్గొన్నారు.

## వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 28

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ : మండలకేంద్రంలో శుక్రవారం బీసీ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భముగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు నానచర్ల రమేష్, మాల మహానాడు జిల్లాఅధ్యక్షుడు కుంచమల నాగేష్, రాపోలు పవన్ కుమార్, యాదగిరి, బత్తిని బాలరాజ్, సుదర్శన్, పిట్టల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాకాలు

కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 28



జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దుంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మల్యాల రమేష్ గౌడ్ శుక్రవారం రోజున ఊరు నడిబొడ్డున ఉన్నటువంటి పోచమ్మ గుడి నుండి 50 మందితో ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు రమేష్ గౌడ్ మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే ఊరు అభివృద్ధికి పాటుపడతానని ప్రగతి పథంలో గ్రామాన్ని ముందు ఉంచుతానని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని రమేష్ గౌడ్ పేర్కొనడం జరిగింది.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**-ముస్తాబాద్ ఎస్ఐ సీహెచ్ గణేష్**

ముస్తాబాద్ నవంబర్ 28(తెలంగాణ పత్రిక)



ముస్తాబాద్ మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో గల చెక్ పోస్ట్ ను సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి మరియు ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ తనిఖీ చేశారు.రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా నగదు మరియు మద్యం రవాణాలను నిరోధించడానికి తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## శ్రీ పెద్ద పోచమ్మ ఆలయంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

తెలంగాణ దినపత్రిక నవంబర్ 28.



బోధన్ పట్టణంలోని 16వ వార్డులో హెడ్ పోస్ట్ ఆఫీస్ దగ్గరలోని పునర్నిర్మించినసి శ్రీ పెద్ద పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదానం స్వీకరించారు. తెల్లవారు జాము నుంచి భక్తులు అమ్మవారికి ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజాలు కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహా లక్ష్మీ ట్రస్ట్ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి ప్రధాన కార్యదర్శి బీర్కూర్ శంకర్ కోశాధికారి శ్రీనివాస్, గుండేడీ శంకర్, బాలకృష్ణ, సంగ్రామ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు